సాక్షి 24|7

సిద్దిపేట

గురువారం 4-1-2018



బ్యాన్!

ఆశావహులపై 'పంచాయతీ' నీళ్లు

- గత ఎన్నికల ఖర్చు చూపనివారిపై వేటు
- జిల్లాలో 991 మందికి షోకాజ్ నోటీసులు
- వీరిలో 176 మంది గెలుపొందినవారే
- వచ్చే ఎన్నికలకు అనర్హులుగా ప్రకటించే అవకాశం

సాక్షి, సిద్దిపేట: స్థానిక ప్రజాప్రతినిధులకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ మరో షాక్ ఇచ్చింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో సమూల మార్పులతో పాటు విద్యార్హత, వార్డు సభ్యుల ద్వారా ఎన్నిక.. అంటూనే గత ఎన్నికల్లో పోటీ చేసి.. ఖర్చుల వివరాలు తెలియజేయని అభ్యర్థులను పోటీకి అనర్హులుగా ప్రకటించేందుకు సిద్ధమవుతోంది. ఈక్రమంలో ఇప్పటికే జిల్లాలో 991 మందికి షోకాజ్ నోటీసులు జారీ చేయడం జిల్లాలో చర్చనీయాంశమైంది. ఈ నోటీసులు అందుకున్నవారిలో 176 మంది ప్రజాప్రతినిధులుగా కొనసాగిన వారు ఉండటం గమనార్హం.

షోకాజ్ నోటీసులతో సతమతం

గత స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్‌లు, వార్డు సభ్యులుగా పోటీ చేసి సందర్భంగా అయిన ఖర్చు, ఇతర వివరాలను ఎన్నికల కమిషన్‌కు సమర్పించని కారణంగా.. వచ్చే ఎన్నికల్లో

- మిగతా 2లో▸

మిరుదొడ్డి(దుబ్బాక): తెల్లవారినా మంచు ముసుగేస్తోంది. ఉదయం 9 గంటలు దాటినా దట్టమైన పొగ మంచే. గ్రామాలు, పొలాలు, చెరువులు, కుంటలు, వాగులు, వంకలు పొగమంచు పరుచుకుంటున్నాయి. మరోవైపు రోజురోజుకు తగ్గుతున్న ఉష్ణోగ్రతలతో ప్రజలు వణుకుతున్నారు. భానుడు సైతం చందమామను తలపించేలా దర్శనమివ్వడంతో ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. - ఫొటోలు: కె.సతీష్, స్టాఫ్ ఫొటోగ్రాఫర్, సిద్దిపేట

మంచు ముసుగే..



సిద్దిపేట పట్టణాన్ని కమ్మేసిన పొగమంచు

మరిన్ని ఫొటోలు 6లో ▸

మసకబారుతున్న చూపు 16లో▸

నిర్వాసితులందరికీ న్యాయం చేస్తాం 2 లో▸

మల్లన్నే దిక్కు



వివరాలు 8-9లో ▸

ఈమె పేరు గొల్లపల్లి శాంతమ్మ. కొమురవెల్లి మల్లన్న ఆలయం వద్ద బంతిపూల దండలు విక్రయిస్తుంది. తనకున్న బావి వద్ద బంతి పంట పండిస్తూ.. పూలు అమ్ముకుంటుంది. జాతర సమయాల్లో హైదరాబాద్ నుంచి పూలు కొనుగోలు చేసి ఇక్కడకు తీసుకొస్తుంటుంది. తనతో పాటు తన కులానికి చెందిన అనేక మంది మహిళలు దండలు తయారుచేస్తూ ఉపాధి పొందుతున్నారని.. వ్యాపారంలో రోజు కూలి తప్ప.. పెద్దగా మిగిలేది లేదని శాంతమ్మ చెబుతుంది. అయినా, తాము తయారుచేసే దండలు నిత్యం మల్లన్న స్వామి సన్నిధికి, గంగిరేగు చెట్ట వద్దకు చేరుతుండటం తమ అదృష్టంగా భావిస్తుంటామని చెప్పుకొచ్చింది. మల్లన్న ఆలయం వద్ద చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుంటూ శాంతమ్మలా అనేక మంది ఉపాధి పొందుతున్నారు. కొందరు దూరప్రాంతాల నుంచి వస్తుండగా.. మరికొందరు స్థానికంగా ఉంటూ వ్యాపారాలు చేసుకుంటున్నారు.

ఇందిరా క్రాంతి ప్రగతి పథం

- రబీలో 70 వేల క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు
- రైతులకు రూ.11.19 కోట్ల చెల్లింపు

11 లో

కవి తిరుపతిరెడ్డికి 'పూలే' అవార్డు



వరంగల్‌లో అవార్డు అందుకుంటున్న తిరుపతిరెడ్డి

హుస్నాబాద్‌రూరల్: హుస్నాబాద్‌కు చెందిన కవి, రచయిత వేముల తిరుపతిరెడ్డికి సావిత్రిబాయి పూలే రాష్ట్రస్థాయి అవార్డు వచ్చింది. సావిత్రి బాయి పూలే ప్రజా సంక్షేమ సంఘం(వరంగల్) ఆధ్వర్యంలో నాల్గవ వార్షికోత్సవం సందర్భంగా వివిధ రంగాలలో రాణించిన వారికి ఈ అవార్డులతో సత్కరించారు. బుధవారం వరంగల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 187 మందికి రాష్ట్రస్థాయి అవార్డులు అందజేయడంతో పాటు శాలువ, మెమొంటో, ప్రశంసాపత్రంతో సన్మానించారు. వేముల తిరుపతిరెడ్డి రచయిత విభాగంలో అవార్డు అందుకున్నారు. ఆయనను కవులు రాజ్‌కుమార్, రామారావు, జర్నలిస్టు తేలు శ్రీకాంత్, రాజు తదితరులు అభినందించారు.

ముందస్తు 'సంక్రాంతి'



హుస్నాబాద్: హుస్నాబాద్‌లోని శ్రీసిద్దార్థ ఉన్నత పాఠశాలలో బుధవారం ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీపీ భూక్య మంగ చిన్నారులకు భోగిపళ్లు పోశారు. అనంతరం విద్యార్థినులు సంక్రాంతి ముగ్గులు వేశారు. ఈ సందర్భంగా చిన్నారులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రాధా సురేందర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ నర్సింహారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎస్టీయూ డైరీ ఆవిష్కరణ



డైరీ ఆవిష్కరిస్తున్న డీఈఓ విజయలక్ష్మి

సిద్దిపేటఎడ్యుకేషన్: స్టేట్ టీచర్స్ యూనియన్ నూతన సంవత్సర డైరీని బుధవారం జిల్లా విద్యాధికారి విజయలక్ష్మి తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. డైరీ రాయడం మంచి అలవాటన్నారు. ఉపాధ్యాయులు టీచింగ్ డైరీలను సక్రమంగా నిర్వహిస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని సూచించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జైన సత్యం, మట్టపల్లి రంగారావు, నాయకులు మహేందర్, మనోహర్, శ్రీనివాస్, లింగారెడ్డి, నాగభూషణం రవీందర్‌రెడ్డి, భూపాల్, యూసఫ్, బాలేశం, రాజేశం, భిక్షపతి, శ్రీధర్, రాంచంద్రారెడ్డి, నాగేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

స్వగ్రామం చేరిన మల్లయ్య మృతదేహం



చిలాపూర్‌లో మృతదేహం వద్ద రోదిస్తున్న బంధువులు

బెజ్జంకి: దుబాయ్‌లో గుండెపోటుతో మృతిచెందిన సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలం చిలాపూర్‌కు చెందిన మల్లయ్య(50) మృతదేహం బుధవారం స్వగ్రామానికి చేరింది. 2015లో గ్రామానికి వచ్చి రెండో కుమార్తె వివాహం జరిపించాడు. కుటుంబ, ఇతర అవసరాల కోసం చేసిన రూ.10 లక్షల అప్పులు తీర్చేందుకు దుబాయ్ వెళ్లగా అక్కడ గుండెపోటుతో మృతిచెందాడు. మల్లయ్యకు కుమారులు లేకపోవడంతో పెద్ద కుమార్తె పద్మ అంత్యక్రియలు పూర్తిచేసింది. మృతుడి కుటుంబాన్ని స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు పరామర్శించారు.

బ్యాన్!

▶మొదటిపేజీ తరువాయి

మిమ్మల్ని ఎందుకు అనర్హులుగా ప్రకటించవద్దంటూ జిల్లాలోని 991 మందికి రాష్ట్ర ఎన్నికల కమిషన్ షోకాజ్ నోటీసులు జారీ చేసింది. ఇందులో 815 మంది ఓటమిపాలైన వారు ఉండగా.. 176 మంది గెలిచి ఇప్పటి వరకు పదవిలో కొనసాగుతున్నవారు ఉండటం గమనార్హం. గత పంచాయతీ ఎన్నికలు ఉమ్మడి రాష్ట్రంలో జరిగాయి. ఇప్పుడు రాష్ట్రం విడిపోయింది. కొత్త జిల్లాల ఏర్పాటుతో జిల్లాల స్వరూపాలు మారిపోయాయి. మండలాలు, పంచాయతీలు వేర్వేరు జిల్లాల్లోకి వచ్చాయి. ఇందులో భాగంగా ఉమ్మడి మెదక్ జిల్లా నుంచి వేరైన సిద్దిపేట జిల్లాలో వరంగల్, కరీంనగర్ జిల్లాల నుంచి పలు గ్రామాలు కలిశాయి. దీంతో జిల్లా 22 మండలాలు, 399 గ్రామ పంచాయతీలు, 769 ఆవాస ప్రాంతాలు ఉన్నాయి.

అనారోగ్యం అంటూ జవాబు

గత ఎన్నికల్లో 399 పంచాయతీలకు, 4 వేల పైచిలుకు వార్డు సభ్యులకు ఎన్నికలు జరిగాయి. ఎన్నికల సందర్భంగా అభ్యర్థులు వాల్‌పోస్టర్లు, వాహనాలు, బ్యానర్లు, ఇతర ప్రచారం కోసం వెచ్చించిన ఖర్చుల వివరాలు ఎన్నిక తంతు ముగియగానే సంబంధిత ఎన్నికల అధికారికి లేదా ఆ తర్వాత స్థానిక తహసీల్దార్ ద్వారా ఎన్నికల కమిషన్‌కు అందచేయాలి. కానీ, జిల్లాలోని బెజ్జంకి, హుస్నాబాద్, కోహెడ్ ప్రాంతాలకు చెందిన అత్యధిక మంది, మిగిలిన ప్రాంతాల్లో కొందరు కలిపి 991 మంది వివరాలు అందచేయలేదు. దీంతో అనర్హత వేటుకు గురయ్యే ప్రమాదం ఏర్పడింది. అయితే, అనారోగ్యం కారణంగా షోకాజ్ నోటీసులకు సమాధానం ఇవ్వలేకపోయామని కొందరు జవాబు ఇచ్చారు. కాగా, నాలున్నర సంవత్సరాల వరకు అనారోగ్యంతో ఉన్నారా? అని ఎన్నికల కమిషన్ ఆగ్రహం వ్యక్తం చేసింది.

ఆశావహుల్లో కలవరం

ఒకవైపు ప్రజాప్రతినిధులుగా ఎన్నిక కావాలంటే కనీస విద్యార్హత ఉండేలా చట్టం తీసుకొచ్చే అవకాశం ఉందనే ప్రచారం.. మరోవైపు ఖర్చులు తెలియజేయకపోవడంతో షోకాజ్ నోటీసులు అందుకోవడంతో పలువురు ప్రజాప్రతినిధుల్లో కలవరం మొదలైంది. ఈ ఏడాది ఆగస్టు ఒకటవ తేదీతో సర్పంచ్‌ల పదవీకాలం ముగుస్తుంది. అయితే, గడువుకు ముందుగానే ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉందనే సంకేతాలు వస్తున్నాయి. ఇటువంటి పరిస్థితిలో గత ఐదు సంవత్సరాలుగా రాజకీయంగా ఎదిగినవారు.. అప్పుడు వార్డు సభ్యుల స్థాయి నుంచి రిజర్వేషన్ కలిసి వస్తే సర్పంచ్, ఇతర ప్రజాప్రతనిధులుగా పోటీ చేసేందుకు సన్నద్ధం అవుతున్నారు. ఇటువంటి పరిస్థితిలో ఎన్నికల కమిషన్ అనర్హత కొరడా.. తీయడంతో తమ రాజకీయ భవితవ్యం ఎమవుతుందోనని వారంతా ఆందోళన చెందుతున్నారు.

జిల్లాలోని మండలాలు	: 22
గ్రామ పంచాయతీలు	: 399
ఆవాస ప్రాంతాలు	: 769
వార్డులు (సుమారు)	: 4,216
షోకాజ్ నోటీసులు అందుకున్నవారు	: 991
వారిలో ప్రజాప్రతినిధులుగా కొనసాగుతున్నవారు	: 176

నిర్వాసితులందరికీ న్యాయం చేస్తాం

- జిల్లాలో రికార్డు స్థాయిలో భూసేకరణ
- కలెక్టర్ వెంకట్రామిరెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ వెంకట్రామిరెడ్డి, పక్కన జేసీ పద్మాకర్

సిద్దిపేటటౌన్: 'జిల్లాలో ప్రాజెక్టులు, కాల్వల భూసేకరణ కోసం భూములు అందిస్తున్న మీ త్యాగాలు వెలకట్టలేనివి. కాల్వల భూసేకరణకు సైతం సహకరించాలి.' అంటూ రైతులతో కలెక్టర్ వెంట్రామిరెడ్డి అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో జేసీ పద్మాకర్‌తో కలిసి బెజ్జంకి మండలంలోని గుండారం, కల్లేపల్లి, వడ్లూరి బేగంపేట గ్రామస్తులతో కాల్వల భూసేకరణ విషయంపై కలెక్టర్ చర్చించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా అంతగిరి రిజర్వాయర్ నిర్మాణానికి ప్యాకేజీ 10 కెనాల్, డీ–7 డిస్ట్రిబ్యూటరీలో భాగంగా బెజ్జంకి మండలంలోని గుండారం గ్రామం మీదుగా 46 ఎకరాల మేర భూసేకరణ చేయాల్సి ఉందన్నారు. ఈమేరకు గుండారం గ్రామానికి చెందిన 40 మంది, కల్లేపల్లి, వడ్లూరి బేగంపేట గ్రామ భూనిర్వాసితుల నుంచి కలెక్టర్ అంగీకారం తీసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు సాగునీటి రిజర్వాయర్లకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నారని చెప్పారు. విధివిధానాలకు అనుగుణంగా భూసేకరణ చేస్తున్నామని, పరిమితి లోబడి రైతులందరికి న్యాయం చేస్తున్నామని తెలిపారు. దీర్ఘకాలిక ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని జిల్లాలోని జలాశయాలు ఉన్న చోట ప్రజలు, రైతులు భూసేకరణకు సహకరిస్తున్నారని కలెక్టర్ ధన్యవాదాలు తెలిపారు. జిల్లాలో 270 గ్రామాల్లో జలాశయాల కోసం భూసేకరణ చేపడుతున్నామని వివరించారు. ఇప్పటి వరకు జిల్లాలో 40 వేల ఎకరాల భూమి సేకరించామని, ఇంకా 10,530 ఎకరాలు సేకరించాల్సి ఉందని తెలిపారు.

ఒప్పిస్తేనే సంతోషం

రైతులను ఒప్పించిన తర్వాత భూసేకరణ చేయాల్సిన బాధ్యత తనపై ఉందని కలెక్టర్ రైతులతో చెప్పారు. తాను రైతు బిడ్డని కావడం వల్ల వారి బాధలు తనకు తెలుసునన్నారు. భూసేకరణకు రైతులు సహకరిస్తే గ్రామాభివృద్ధికి ఇతోధికంగా తోడ్పాటునిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. వారం రోజుల్లో పరిహారం చెక్కుల పంపిణీకి చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో బెజ్జంకి తహసీల్దార్ శ్రీనివాస్, గుండారం, కల్లేపల్లి, వడ్లూరి బేగంపేట గ్రామస్తులు పాల్గొన్నారు.

గజ్వేల్‌లో మల్లన్నసాగర్ నిర్వాసితులకు ఇళ్లు

గజ్వేల్: గజ్వేల్ నగర పంచాయతీ పరిధిలోని ముట్రాజ్‌పల్లిలో మల్లన్నసాగర్ జలాశయ ముంపు గ్రామాల నిర్వాసితులకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం సిద్ధమవుతోంది. బుధవారం ఈ విషయాన్ని కలెక్టర్ వెంకట్రామిరెడ్డి వెల్లడించారు. ఈమేరకు ముట్రాజ్‌పల్లిలోని ప్రభుత్వ భూములను, లే–అవుట్ మ్యాప్ పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. నగర పంచాయతీ పరిధిలోని రాజీవ్ రహదారిని ఆనుకొని ఉన్న లింగరాజ్‌పేట క్రాస్‌రోడ్డు నుంచి తూప్రాన్ రోడ్డు వరకు స్ట్రిప్ డెవలప్‌మెంట్ చేయడానికి యోచిస్తున్నామన్నారు. సకల సౌకర్యాలతో నిర్వాసితులు నచ్చే విధంగా ఇళ్ల నిర్మాణం జరుగనుందన్నారు. ముట్రాజ్‌పల్లిలో నిర్వాసితుల డబుల్‌బెడ్‌రూమ్ నిర్మాణాలు, ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న మోడల్‌కాలనీ, సంగాపూర్, ఎడ్యుకేషన్ హబ్, ఇంటిగ్రేటెడ్ ఆఫీస్ కాంప్లెక్స్‌తో గజ్వేల్ మరింత శోభను సంతరించుకోబోతుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో జేసీ పద్మాకర్, గజ్వేల్ ఆర్డీఓ విజయేందర్‌రెడ్డి, ఇరిగేషన్ ఎస్‌ఈ వేణు, గజ్వేల్ తహసీల్దార్ నిర్మల, ఆర్కిటెక్ట్ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

బీసీలంతా ఏకం కావాలి: ఆర్. కృష్ణయ్య



ఆర్ కృష్ణయ్యను సన్మానిస్తున్న నాయకులు

సిద్దిపేటకమాన్: బీసీలంతా ఏకమై రాజ్యాధికారం కోసం పోరాడాలని ఆ సంఘం జాతీయ అధ్యక్షుడు, టీడీపీ ఎమ్మెల్యే ఆర్.కృష్ణయ్య పిలుపునిచ్చారు. బుధవారం సిద్దిపేటలో విలేకరులతో మాట్లాడారు. చట్ట సభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ లోక్‌సభలో బిల్లు పెట్టాలని డిమాండ్ చేశారు. విదేశీయులకు ఉన్న కనీస గౌరవం కూడా బీసీలకు దక్కడం లేదని ఆవేదన చెందారు. ఇప్పటికైన బీసీలంతా ఏకతాటి పైకొచ్చి ఉద్యమం చేపట్టాలన్నారు. రాజ్యాధికారంలోనూ వాటా ఇవ్వకుండా ప్రభుత్వం గొర్రెలు, బర్రెలు ఇస్తూ తమను చీకట్లోకి నెడుతోందని విమర్శించారు. అంతకు ముందు కృష్ణయ్యను బీసీ నేతలు సన్మానించారు.

మత్స్యకారుల మహాగర్జన పోస్టర్ ఆవిష్కరణ

సిద్దిపేటకమాన్: ఈ నెల 5న 'చలో శంషాబాద్' మత్స్యకారుల మహాగర్జనకు సంబంధించిన పోస్టర్‌ను బుధవారం సిద్దిపేట మత్స్యకారుల కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు తేలు ఇస్తారి మాట్లాడుతూ.. లక్షలాది మత్స్యకారుల కుటుంబాలు అణచివేతకు గురవుతున్నాయన్నారు. వచ్చే బడ్జెట్‌లో మత్స్యకారులకు రూ.3 వేల కోట్లు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే జలవనరులపై పూర్తి హక్కులు మత్స్యకారులకే ఉండటంతో పాటు ఇతర డిమాండ్లపై మహాగర్జన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో లింగం, కృష్ణ, యాదగిరి, నర్సింలు, బిక్షపతి, నర్సింలు పాల్గొన్నారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న మత్స్యకారులు

వాల్టాకు తూట్లు


రెడ్డిపల్లి గ్రామ శివారులో రోడ్డు పక్కనే తరలించేందుకు సిద్ధంగా ఉంచిన కలప దుంగలు

- యథేచ్ఛగా కలప అక్రమ వ్యాపారం
- పట్టించుకోని రెవెన్యూ, అటవీ అధికారులు
- తరిగిపోతున్న ప్రకృతి సంపద

పర్యావరణాన్ని పరిరక్షించాలనే ఉద్దేశంతో ఓ వైపు ప్రభుత్వం హరితహారం కార్యక్రమంలో మొక్కలు నాటుతుంటే... మరో వైపు కలప అక్రమ వ్యాపారులు యథేచ్ఛగా చెట్లను నరికివేస్తూ లక్షలు ఆర్జిస్తున్నారు. వాల్టా చట్టం అక్రమార్కులకు చుట్టంగా మారుతోంది. ఎలాంటి అనుమతులు లేకుండానే భారీ వృక్షాలను నరుకుతున్నారు. గ్రామాల్లో భారీ వృక్షాలు కనుమరుగవుతున్నా రెవెన్యూ, అటవీ శాఖ అధికారులు కన్నెత్తి కూడా చూడటం లేదు. కలపను అక్రమంగా తరలిస్తున్నారని ఫారెస్ట్ అధికారులకు ఫోన్‌లో సమాచారం ఇస్తే వారి జేబులు నింపేసుకుంటున్నారనే తప్ప వ్యాపారులపై చర్యలు తీసుకోవడం లేదు. లారీల్లో కలప రవాణా చేసేందుకు సిద్ధంగా ఉందని చెబితే అక్కడికి చేరుకున్న ఫారెస్టు అధికారులు మామూళ్లు తీసుకుని వెళ్లిపోతున్న సంఘటనలు కోకొల్లలు.

అల్లాదుర్గం(మెదక్): అల్లాదుర్గం మండలంలో కలప అక్రమ వ్యాపారం జోరుగా సాగుతోంది. మండల పరిధిలోని రెడ్డిపల్లి, వెంకట్‌రావ్‌పేట, గడిపెద్దాపూర్, ముస్లాపూర్, చిల్వెర గ్రామాల్లో అక్రమార్కులు చెట్లను నరికి పట్టపగలే లారీల్లో తరలిస్తున్నారు. హైదరాబాద్, పెద్దశంకరంపేట, రెడ్డిపల్లి గ్రామాలకు చెందిన వ్యాపారులు స్థానిక ఫారెస్ట్ అధికారులను మేనేజ్ చేసుకుంటూ యథేచ్ఛగా తమ పని కానిచ్చేస్తున్నారు. జిల్లా ఫారెస్టు అధికారులు మాత్రం కలప అక్రమ వ్యాపారాన్ని చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని, వాల్టా చట్టం ప్రయోగించి వాహనాలను సీజ్ చేస్తామని చెబుతున్నా... ఎక్కడా అమలు కావడం లేదు. చెట్లను నరికిన కలప దుంగలను రోడ్డు పక్కనే తరలించేందుకు సిద్ధంగా ఉంచినా అధికారులు మాత్రం వాటి జోలికి పోకపోవడం పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. రైతుల పంట పొలాల్లోని చెట్లను నరుక్కోవాలంటే రెవెన్యూ, అటవీ శాఖ అధికారుల అనుమతులు తీసుకోవాలి. చెట్లను కొట్టాలంటే కొంత రుసుం ప్రభుత్వానికి చెల్లించాల్సి ఉంటుంది. అక్రమార్కులు ఎలాంటి అనుమతులు లేకుండా చెట్లను నరుకుతూ కట్టెకోత మిషన్లకు, హైదరాబాద్ ప్రాంతాలకు తరలిస్తున్నారు. నిత్యం 10 లారీల వరకు కలప రవాణా కొనసాగుతోంది.

అక్రమంగా నిల్వ

అల్లాదుర్గం మండలంలోని కట్టెకోత మిషన్ల యజమానులు కలప వ్యాపారం చేపడుతున్నారు. అనుమతులు లేకున్నా చెట్లను నరుకుతూ భారీ ఎత్తున కొత్త మిషన్లలో నిల్వ ఉంచుతున్నా... వీరిపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఫారెస్టు అధికారులు ఒక్కో లారీకి రూ.రెండు వేలు వసూలు చేస్తూ అక్రమ వ్యాపారాన్ని ప్రోత్సహిస్తున్నారనే ఆరోపణలున్నాయి. అక్కమార్కులు తమ పలుకుబడిని ఉపయోగించి వ్యాపారం యథేచ్ఛగా కొనసాగిస్తున్నారు. శనివారం, ఆదివారం, సెలవు రోజుల్లో రాత్రిపూట కలపను లారీల్లో భారీ ఎత్తున తరలిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

అనుమతులు ఇవ్వలేదు

కలప రవాణాకు ఎలాంటి అనుమతులు ఇవ్వలేదు. కలప అక్రమ రవాణా చేసే వాహనాలను సీజ్ చేస్తాం. వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకుంటాం. కట్టెకోత మిషన్ల ద్వారా రైతులకు సంబంధించిన పనిముట్లు, వంట చెరకుగా వినియోగించుకోవచ్చు. అనుమతిలేకుండా కలపను రవాణా చేస్తే చర్యలు తప్పవు. కలప అక్రమ వ్యాపారాన్ని అరికడతాం.

– వెంకట్‌రామయ్యను, పెద్దశంకరంపేట ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్

రోడ్డు ప్రమాదం.. ఐదుగురికి గాయాలు

- కారు ఢీకొని వృద్ధురాలికి..
- రెండు బస్సులు ఢీకొని ముగ్గురికి..
- కారు అదుపుతప్పి ఏఎస్ఐకి గాయాలు


పటాన్‌చెరుటౌన్: కాలు విరిగిన వృద్ధురాలి వివరాలు తెలుసుంటున్న మహేష్

పటాన్‌చెరు టౌన్: వివిధ రోడ్డు ప్రమాదాల్లో ఐదుగురికి గాయాలైన సంఘటనలు సంగారెడ్డి, సిద్దిపేట జిల్లాల్లో బుధవారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం... పటాన్‌చెరు పట్టణంలోని లక్కదొడ్డి కాలనీకి చెందిన కమ్మరి భారతమ్మ(68) ఎస్‌బీఐ బ్యాంకుకు పెన్షన్ కోసం వెళ్లింది. డబ్బు తీసుకున్న అనంతరం రోడ్డు దాటుతోంది. పటాన్‌చెరు వైపు నుంచి హైదరాబాద్ వెళ్లే కారు రోడ్డు దాటుతున్న కమ్మరి భారతమ్మను ఢీకొంది. దీంతో ఆమె ఎడమ కాలు విరిగి తీవ్రగాయమైంది. టీఆర్ఎస్ విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకుడు మహేష్ పాటిల్ పోలీసులకు సమాచారం అందించారు. ఓ ప్రవేట్ అంబులెన్స్ మాట్లాడించి... రూ.10 వేల సహాయం అందజేసి చికిత్స కోసం హైదరాబాద్‌లోని గాంధీకి తరలించారు. స్థానికులతు భారతమ్మ కుటుంబ సభ్యులు మహేష్ పాటిల్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ప్రవీణ్‌కుమారెడ్డి తెలిపారు.

నారాయణఖేడ్: రోడ్డు ప్రమాదలో ఏఎస్ఐ స్వల్ప గాయాలతో బయట పడిన సంఘటన నారాయణఖేడ్ మండలం అంత్వార్ వద్ద బుధవారం చోటు చేసుకుంది. రేగోడ్ పోలీస్‌స్టేషన్‌లో ఏఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న నారాయణఖేడ్‌కు చెంది నారాయణ తన సొంత కారులో రేగోడ్‌కు వెళ్తున్నారు. అంత్వార్ శివారులో రోడ్డు పైకి ఓ వ్యక్తి అకస్మాత్తుగా రావడంతో అతన్ని తప్పించే క్రమంలో కారు అదుపుతప్పి రోడ్డు పక్కన గల చెట్టును ఢీకొట్టింది. దీంతో కారు ఓ వైపు ధ్వంసమైంది. ప్రమాదంలో ఏఎస్ఐ నారాయణ స్వల్ప గాయాలతో తప్పించుకున్నారు. అతన్ని నారాయణఖేడ్ డీఎస్పీ యాదగిరిరాజు పరామర్శించారు.

చిన్నకోడూరు(సిద్దిపేట): రెండు ఆర్టీసీ బస్సులు ఢీకొని ముగ్గురికి స్వల్ప గాయాలైన సంఘటన మండల పరిధిలోని మందపల్లి రాజీవ్ రహదారిపై బుధవారం చోటు చేసుకుంది. కోరుట్ల డిపోకు చెందిన ఆర్టీసీ ఎక్స్‌ప్రెస్ హైదరాబాద్‌కు వస్తోంది. కరీంనగర్ డిపోకు చెందిన డీలక్స్ లగ్జరి హైదరాబాద్‌కు వెళ్తుంది. ఈ క్రమంలో మందపల్లి శివారులో ఓవర్ టెక్ చేసే క్రమంలో రెండు బస్సులు ఢీకొన్నాయి. దీంతో ముగ్గురు ప్రయాణికులకు స్వల్ప గాయాలయ్యాయి.


నారాయణఖేడ్: చెట్టును ఢీకొట్టిన కారు

బైక్ అదుపుతప్పి..ఆసుపత్రి పాలై..

- చికిత్స పొందుతూ వ్యక్తి మృతి
- సింగాయపల్లి, శాకారంలో విషాదం


పోచయ్య(ఫైల్)

వర్గల్(గజ్వేల్): బైక్ మీద వెళ్తూ అదుపుతప్పి కిందపడి తీవ్రంగా గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ మంగళవారం అర్ధరాత్రి మృతి చెందారు. వర్గల్ దుర్గమ్మ ఆలయం సమీపంలో శనివారం రాత్రి జరిగిన ఘటనతో సింగాయపల్లి, శాకారం గ్రామాల్లో విషాదం అలుముకుంది. గౌరారం ఏఎస్సై దేవీదాస్ కథనం ప్రకారం... సింగాయపల్లికి చెందిన రెడ్డవోయిన పోచయ్య అలియాస్ నర్సింలు (45)కు అనిత, కనకలక్ష్మి భార్యలు. వీరికి ముగ్గురు ఆడపిల్లలు, కొడుకు ఉన్నారు. వీరంతా కొంత కాలం నుంచి శాకారంలో ఉంటున్నారు. గౌరారం వైన్స్ సమీపంలో చిన్నపాటి టిఫిన్ సెంటర్ నిర్వహించుకుంటున్నారు. శనివారం రాత్రి టీకొట్టు మూసేసి బైక్ మీద వెళ్తూ వర్గల్ సమీపం దుర్గమ్మ ఆలయం ప్రాంతంలో అదుపుతప్పి పోచయ్య కింద పడిపోయాడు. తీవ్రంగా గాయపడిన పోచయ్యను నిమ్స్ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మంగళవారం అర్ధరాత్రి మృతి చెందారు. బుధవారం సోదరుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి గాంధీ ఆసుపత్రిలో మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించారు. ఇంటిపెద్ద మృతితో ఇద్దరు భార్యలు, పిల్లలు తీవ్ర దుఃఖంలో మునిగిపోయారు.

ఫినాయిల్ తాగి వాచ్‌మెన్ మృతి


హీరూసింగ్(ఫైల్)

నారాయణఖేడ్: ఫినాయిల్ తాగి వాచ్‌మెన్ ఆత్మహత్య చేసుకున్న సంఘటన వెంకటాపూర్ పంచాయతీ పరిధిలోని కిషన్‌నాయక్ తండాలో చోటు చేసుకుంది. ఎస్ఐ నరేందర్ కథనం ప్రకారం... కిషన్‌నాయక్ తండాకు చెందిన హీరూసింగ్(36) నారాయణఖేడ్ మండల పరిషత్ కార్యాలయంలో వాచ్‌మెన్‌గా పని చేస్తున్నారు. ఈ నెల 1వ తేదీన ఉదయం హీరూసింగ్ చాతిలో నొప్పిరావడంతో తండాలోని ఇంటి ఆవరణలో కాలకృత్యాలు తీర్చుకున్నారు. దాహం వేయడంతో పక్కనే గల ఫినాయిల్‌ను మంచినీరుగా భావించి సేవించారు. వాంతులు చేసుకోవడంతో కుటుంబీకులు గుర్తించి నారాయణఖేడ్ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అనంతరం హైదరాబాద్‌కు తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందారు. భార్య హీరీబాయి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ చెప్పారు.

అనారోగ్యంతో ఎంసీఓ మృతి


కిషన్‌నాయక్(ఫైల్)

కొండాపూర్(సంగారెడ్డి): కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న మండల సాక్షర భారత్ కోఆర్డినేటర్ కిషన్ నాయక్(38) మంగళవారం రాత్రి మరణించారు. మండల పరిధిలోని దొబ్బకుంట గ్రామానికి చెందిన కిషన్ సాక్షర భారత్ ప్రారంభం నుంచి మండల కోఆర్డినేటర్‌గా పని చేస్తున్నారు. సంవత్సరం క్రితం ఒకసారి పక్షవాతం వచ్చినప్పటికీ మెరుగైన చికిత్స చేయించుకోవడంతోనే త్వరగా కోలుకున్నారు. ఈ నెల 1న మరోసారి అకస్మాత్తుగా పక్షవాతం రావడంతో సంగారెడ్డిలోని ప్రభుత్వాసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మంగళవారం కిషన్ మృతి చెందారు. కిషన్ కుటుంబాన్ని ఎంపీపీ విఠల్, మండల సిబ్బంది పెంటయ్య, మహేష్ తదితరులు పరామర్శించి సంతాపం వ్యక్తం చేశారు.

తృటిలో తప్పిన ప్రమాదం

నారాయణఖేడ్: పట్టణలోని నెహ్రూనగర్‌లో తృటిలో ప్రమాదం తప్పింది. నారాయణఖేడ్ నుంచి కంగ్టికి వెళ్తున్న ఆర్టీసీ బస్సు ఎదురుగా వస్తున్న ఆటోను రాసుకుంటూ ముందుకు వెళ్లింది. గమనించిన ఆటోలోని ప్రయాణికులు అరవడంతో డ్రైవర్ బస్సును నిలిపివేశాడు. బస్సును అలాగే ముందుకు పోనిచ్చిన పక్షంలో ఆటోలోనివారు తీవ్రంగా గాయపడేవారు. నెహ్రూనగర్‌లో రోడ్డు ఇరుకుగా ఉండటం, ఒకే సమయంలో రెండు వాహనాలు వస్తే ఇలా ప్రమాదానికి గురవుతున్నాయి. ఈ ప్రాంతంలో గతంలో పలు ప్రమాదాలు సైతం చోటు చేసుకున్నాయి.

వాతావరణం

రానున్న 24 గంటల్లో అండమాన్, నికోబార్ దీవుల్లో మోస్తరుగా వర్షం పడుతుంది. జమ్మూ, కశ్మీర్, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాల్లో తేలికపాటి వాన లేదా మంచు కురిసే అవకాశం ఉంది. కేరళలోని కోస్తా ప్రాంతాల్లో చెదురుమదురుగా వర్షం కురుస్తుంది. ఉత్తరప్రదేశ్, హరియాణా, పంజాబ్, బిహార్, అసోం, పశ్చిమబెంగాల్‌లలో మోస్తరు నుంచి దట్టమైన పొగమంచు కప్పి ఉంటుంది. ఉత్తర ప్రదేశ్, బిహార్‌లలో రోజంతా చల్లని వాతావరణం ఉంటుంది.

సిద్దిపేట వాతావరణం

గరిష్టం కనిష్టం

24.0°/12.0°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	18.4	07.4
కోల్‌కతా	23.8	13.7
బెంగళూరు	27.6	18.4
ముంబై	30.0	16.4
చెన్నై	30.2	22.6

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
కర్నూలు	32.3/19.7	రాజమండ్రి	30.3/19.4
అనంతపురం	32.0/17.1	తాడేపల్లిగూడెం	30.3/19.4
ఒంగోలు	31.9/22.2	వరంగల్	30.3/18.0
గుంటూరు	31.8/16.0	కాకినాడ	29.8/20.0
కడప	31.7/18.5	కరీంనగర్	29.8/12.5
నెల్లూరు	31.3/22.8	విజయవాడ	29.7/19.0
చిత్తూరు	31.2/19.3	విశాఖపట్నం	29.4/21.5
తిరుపతి	31.2/19.3	ఆదిలాబాద్	29.4/07.0
మహబూబ్‌నగర్	31.1/18.9	హైదరాబాద్	29.2/16.9
ఖమ్మం	31.0/14.2	రంగారెడ్డి	29.2/16.9
మెదక్	30.7/12.0	నల్లగొండ	29.2/15.0
నిజామాబాద్	30.4/14.9	శ్రీకాకుళం	28.0/16.0
ఏలూరు	30.3/19.4	విజయనగరం	28.0/16.0

బుల్లితెర

సాక్షి TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 గుడ్ మార్నింగ్
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.08.30 న్యూస్ ఫీచర్
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00 మనసులో మాట
ఉ.11.30 పొలిటికల్ కారిడార్
మ.02.30 డాక్టర్స్ టైమ్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజీన్ స్టోరీ
రా.10.30 స్క్రీన్‌ప్లే
రా.11.30 న్యూస్ ఫీచర్

W

టీవీలో ఈరోజు సినిమాలు



జెమిని మూవీస్
ఉ.07.00 లక్కీ ఛాన్స్
ఉ.09.30 కూలీ
మ.12.00 శ్రీ షిర్డి సాయిబాబా మహాత్మ్యం
సా.06.00 బద్ర
రా.09.00 గగనం



మూవీస్ నౌ
ఉ.06.00 షాంఘై నూన్
ఉ.11.25 ఎంటర్ ద డ్రాగన్
మ.03.05 ఆక్టోపస్సీ
రా.07.15 జార్జ్ ఆఫ్ ద జంగిల్
రా.10.50 క్యాసినో రాయల్



హెచ్‌బీవో
ఉ.07.56 ద కరాటే కిడ్-2
మ.12.03 మ్యాన్ ఆఫ్ స్టీల్
మ.02.27 పుస్ ఇన్ బూట్స్
సా.05.53 ద డిక్టేటర్
రా.09.00 కుంగ్‌ఫు పాండా 2



స్టార్ మూవీస్
ఉ.06.55 ఏలియన్ వర్సెస్ ప్రిడేటర్
ఉ.11.15 కుంగ్‌ఫు హ్యాసిల్
మ.01.11 ఐస్ ఏజ్
సా.04.32 జుమాంజీ
రా.09.00 స్పీడ్



మా మూవీస్
ఉ.07.00 గోకులంలో సీత
మ.12.00 హ్యాపి
మ.03.00 శ్రీ
సా.06.00 అందరివాడు
రా.09.00 హలోబ్రదర్



జీ సినిమా
మ.12.23 రామయ్యా వస్తావయ్యా
మ.03.20 లింగా
సా.06.09 దేరింగ్‌బాజ్ 3
రా.09.00 శూర్‌వీర్
రా.11.49 షేర్ ఏ జిగర్

తిరుమల సమాచారం

తిరుమలలో బుధవారం భక్తుల రద్దీ చాలా తక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే పరిస్థితి లేకుండా డైరెక్ట్‌గా పంపించేస్తున్నారు.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :


గదుల వివరాలు:

ఉచిత గదులు	–	10 ఖాళీ ఉన్నాయి
రూ.50 గదులు	–	25 ఖాళీ ఉన్నాయి
రూ.100 గదులు	–	55 ఖాళీ ఉన్నాయి
రూ.500 గదులు	–	10 ఖాళీ ఉన్నాయి

సేవలు

సహస్ర దీపాలంకరణ	–	240 ఖాళీ ఉన్నాయి
వసంతోత్సవం	–	150 ఖాళీ ఉన్నాయి
ఆర్జిత బ్రహ్మోత్సవం	–	200 ఖాళీ ఉన్నాయి

గురువారం ప్రత్యేక సేవ : తిరుప్పావడ



కొమురవెల్లి ఆలయ సమాచారం

కొమురవెల్లి(సిద్దిపేట): కొమురవెల్లిలోని శ్రీమల్లికార్జునస్వామి ఆలయంలో బుధవారం భక్తుల రద్దీ సాధరణం కంటే ఎక్కువగా ఉంది. భక్తులు స్వామివారిని ఆలయ ముఖ మండపం నుంచి అర్ధ మండపం ద్వారా దర్శించుకున్నారు.

నిత్య పూజలు:

ఆలయంలో తెల్లవారుజామున 4 నుంచి 4:30 వరకు స్వామివారి మేలుకొలుపు(ఒగ్గు ప్రార్థన), 4:30 నుంచి 5 వరకు సుప్రభాతం, ఉ.5 నుంచి 6 వరకు స్వామివారికి తీర్థపు బిందె తెచ్చుట(రుద్రాభిషేకం), మ.12కు మహానివేదన(ద్వార బంధనం), ఉ.6 నుంచి రాత్రి 7 వరకు దైవ దర్శనం, రాత్రి 7:30 స్వామివారికి నిత్యాభిషేకం, రాత్రి 8:30 నిమిషాలకు ద్వార బంధనం.

ఆర్జిత సేవలు:

ఉ.6 నుంచి ఉ.10 వరకు అభిషేకాలు, ఉ.9 నుంచి సా.6 వరకు వాహన పూజలు, ఉ.10:30 నుంచి స్వామివారి నిత్య కల్యాణం, రాత్రి 8 గంటలకు ఒగ్గు ప్రార్థన (పవళింపు సేవ).

ఆలయంలో గురువారం గదుల సమాచారం:
రూ.300 గదులు 58 ఖాళీగా ఉన్నాయి.
రూ.600 గదులు 28 ఖాళీగా ఉన్నాయి.
రామకృష్ణారావు, ఆలయ ఈఓ, ఫోన్:94910 00652.
ఎం.పోచయ్య, గదుల విచారణ ఇన్‌చార్జి, ఫోన్:95537 83488.





పూత దశే కీలకం

- చివరి దఫా ఎరువులు అప్పుడే వేయాలి
- సస్యరక్షణ చర్యలు పాటిస్తే మంచి దిగుబడులు
- మెట్టప్రాంత పంటలకు బిందు సేద్యం ఉత్తమం



Padi-Panta

హుస్నాబాద్ రూరల్: హుస్నాబాద్ మెట్ట ప్రాంతం కావడంతో ఎక్కువ మంది రైతులు ఆరుతడి పంటలు సాగుచేసేందుకు ఆసక్తి చూపిస్తారు. తక్కువ నీటి వినియోగం వల్ల సకాలంలో దిగుబడులు వచ్చే పంటలు సాగు చేస్తుంటారు. హుస్నాబాద్, అక్కన్నపేట మండలాల్లో దాదాపు యాసంగిలో 5 వేల ఎకరాలలో మొక్కజొన్న పంట సాగవుతోంది. చేళ్లల్లో నీటితడులు ఆరకుండా ఉండే మొక్కజొన్న కండెల గింజలు గట్టిబడి బరువు వస్తాయని మండల వ్యవసాయ అధికారి నాగరాజు తెలిపారు.

పెట్టుబడుల భారం

రసాయన ఎరువులను విచ్చలవిడిగా వాడటం వల్ల పెట్టుబడులు పెరిగి.. దిగుబడి తగ్గుతుండటంతో రైతులు దిగాలుపడుతున్నారు. కాబట్టి పంటలకు ఎరువులు వేసేక్రమంలో ముందుగా వ్యవసాయ అధికారుల సూచనలు తీసుకోవాలి. సేంద్రియ ఎరువులు, పశువుల పేడ ఎక్కువగా వినియోగించడం వల్ల పెట్టుబడుల భారం తగ్గి.. లాభాలు వస్తాయి.

సస్యరక్షణ చర్యలు

నేలలో నత్రజని, పొటాష్ లభ్యతను పరీక్షించుకొని.. మిగితా మోతాదులో రసాయన ఎరువులు వేయాలి. జింకు లోపం ఉన్న నేలలో మూడు పంటలకు ఒకసారి హెక్టార్‌కు 50 కిలో జింక్ సల్ఫేట్ వేసి రసాయన ఎరువులను మోతాదులో వినియోగిస్తే పంటలకు ఉపయోగం. ఎరువుల మోతాదు లోపించడం వల్ల గింజల పరిమాణం తగ్గుతుంది.

పాటించాల్సిన పద్ధతులు

- పూత దశకు ముందే చివరి దఫా వేయాల్సిన ఎరువులను అందించాలి.
- పంట విత్తిన 15–20 రోజుల లోపల కీటకనాశిని వాడితే కాండం తొలుచు పురుగు నశిస్తుంది.
- పంటలో కలుపు తీసి ఎరువులు వేస్తే ప్రయోజనం ఉంటుంది.
- పూతదశకు ముందు ఆకు మాడు తెగులు, పూత దశ నుంచి గింజ గట్టిపడే వరకు కాండం కుళ్లు తెగులు నివారించాలి.
- పూతదశ, గింజ పాలు పోసుకొనే దశ నుంచి గింజ గట్టిపడే వరకు నీటి తడులు అందించాలి.

బిందు సేద్యంతో లాభాలు

మెట్ట ప్రాంత రైతులు నీటి ఎద్దడి నివారణకు బిందు సేద్యం ఎంచుకుంటే సాధారణంగా వచ్చే పంటల దిగుబడుల కంటే 10 నుంచి 15 శాతం అధికంగా పొందవచ్చు. బిందు సేద్యం వల్ల నీరు వృథా కాకుండా.. మొక్కల వద్దకు నీరు చేర్చడం వల్ల నీటి ఎద్దడిని నివారించవచ్చు. పంట చివరి వరకు నీరు అందిచడం వల్ల దిగుబడులు పెరుగుతాయి. అంతేకాకుండా కలుపు నివారణతో పాటు కూలీల భారం తగ్గుతుంది. డ్రిప్ ద్వారా రసాయన ఎరువులు సరఫరా చేయడం వల్ల నేరుగా మొక్కకే చేరి పంటకు ప్రయోజనం చేకూరుతుంది. ఎకరం పంటకు సరిపడే నీటిని.. డ్రిప్ ద్వారా రెండు ఎకరాలకు అందించవచ్చు.

కాండం తొలుచు పురుగు నివారణకు..



గులాబీ కాండం తొలుచు పురుగు నివారణకు 2 మి.లీ. వేప నూనెను లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలి. ఆకు మాడు తెగులు నివారణకు సీల్ట్‌ను నీటిలో కలిపి పిచికారీ చేయాలి. క్రమంతప్పకుండా నీటి తడులు అందిస్తే గింజ పరిమాణం పెరిగి ఎకరాకు 35–40 క్వింటాళ్ల దిగుబడులు వస్తాయి. బిందు సేద్యం వల్ల పంట దిగుబడులు 10 నుంచి 15 శాతం పెరిగే అవకాశం ఉంది.

– నాగరాజు, ఏఈఓ




చికెన్ (సుగుణ)	స్కిన్	స్కిన్‌లెస్
	180	210

భవిష్యం

మేషం: పనులు ముందుకు సాగక నిరాశ చెందుతారు. ధనవ్యయం. అనారోగ్య సూచనలు. బంధు వర్గంతో విభేదాలు. వృత్తి, వ్యాపారాలలో గందరగోళం.

వృషభం: ప్రముఖుల నుంచి పిలుపు అందుకుంటారు. ఆర్థిక పరిస్థితి ఆశాజనకం. పలుకుబడి పెరుగుతుంది. వస్తులాభాలు. వృత్తి, వ్యాపారాలు సజావుగానే సాగుతాయి.



మిథునం: మిత్రులే శత్రువులుగా మారతారు. అనుకోని ఖర్చులు. ఆరోగ్యభంగం. శ్రమ తప్పదు. పనుల్లో అవరోధాలు. వృత్తి, వ్యాపారాలు మందకొడిగా సాగుతాయి.

కర్కాటకం: దూరప్రాంతాల నుంచి శుభవార్తలు. వాహనయోగం. భూవివాదాల పరిష్కారం. ఆస్తి విషయంలో ఒప్పందాలు. వృత్తి,వ్యాపారాలలో ముందడుగు వేస్తారు.

సింహం: పనులు వాయిదా వేస్తారు. ఆర్థిక ఇబ్బందులు. రుణదాతల ఒత్తిడులు. మిత్రులతో వివాదాలు. వృత్తి,వ్యాపారాలు నిరాశ పరుస్తాయి.

కన్య: కొత్త ఉద్యోగాలు లభిస్తాయి. ప్రముఖులతో పరిచయాలు. సంఘంలో ఆదరణ. వస్తు, వస్త్రలాభాలు. వ్యాపార, ఉద్యోగాలలో నూతనోత్సాహం.

తుల: ఇంటర్వ్యూలలో విజయం. ఆప్తుల సలహాలు పాటిస్తారు. పాతమిత్రుల కలయిక. భూములు, వాహనాలు కొంటారు. వృత్తి, వ్యాపారాలలో అనుకూల వాతావరణం.

వృశ్చికం: రుణదాతల ఒత్తిడులు. అనుకోని ప్రయాణాలు. ఇంటాబయటా సమస్యలు. బంధువుల తాకిడి పెరుగుతుంది. వృత్తి, వ్యాపారాలలో చిక్కులు.

ధనుస్సు: శ్రమ తప్ప ఫలితం ఉండదు. పనుల్లో జాప్యం జరిగే అవకాశం ఉంది. రాబడికి మించి ఖర్చులు అవుతాయి. ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి.

మకరం: మిత్రుల సలహాలు పాటిస్తారు. సంఘంలో గౌరవం. ఆస్తి వివాదాల నుంచి బయటపడతారు. వస్తు లాభాలు. వృత్తి, వ్యాపారాలలో అనుకూలం.

కుంభం: గత సంఘటనలు గుర్తుకు వస్తాయి. సభలు,సమావేశాలలో పాల్గొంటారు. బాకీలు వసూలవుతాయి. దైవదర్శనాలు. వృత్తి, వ్యాపారాలలో పురోగతి.

మీనం: కొన్ని కార్యక్రమాలు హఠాత్తుగా విరమిస్తారు. శ్రమాధిక్యం. నిర్ణయాలు మార్చుకుంటారు. ఆధ్యాత్మిక చింతన. వ్యాపారాలలో స్వల్ప లాభాలు. ఉద్యోగులకు నిరుత్సాహం.

– సింహంభట్ల సుబ్బారావు



సిద్దిపేటరూరల్: మండల పరిధిలోని సీతారాంపల్లి గ్రామ ప్రారంభంలో ఉన్న మలుపు చాలా ప్రమాదకరంగా ఉంది. గతంలో కొన్ని సార్లు ప్రమాదాలు జరిగిన సంఘటనలు ఉన్నాయి. కావున సంబంధిత అధికారులు పట్టించుకోని మూలమలుపును వద్ద ప్రమాదాలు జరగకుండా చూడాలని గ్రామస్తులు కోరుతున్నారు.

– ప్రభాకర్, సీతారాంపల్లి

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9866553321

బడులకు భద్రత కరువు

- పాఠశాల ఆవరణలో పశువుల సంచారం
- ప్రహరీల నిర్మాణానికి మోక్షం లభించేనా

సిద్దిపేటరూరల్:

పేద విద్యార్థులు చదువుకునే ప్రభుత్వ బడులకు ప్రహరీ గోడలు లేక పాఠశాలలకు భద్రత కరువవుతుంది. పాఠశాలల్లో కోత్తగా ప్రభుత్వాలు డిజిటల్ క్లాసుల రూపంలో కంప్యూటర్లు, పలు రకాల విలువైన ఆధునిక పరికరాలు అందిస్తున్న తరుణంలో వాటిని రక్షణలో మాత్రం ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుంది. మండలంలో మొత్తం 19 ప్రాథమిక పాఠశాలలు ఉండగా, 12 ఉన్నత పాఠశాలలు ఉన్నాయి, వీటిలో కొన్ని పాఠశాలల్లో ప్రహరీ గోడలు లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కోవాల్సివస్తుంది. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రహరీలు లేకపోవడంతో ప్రభుత్వం చేపట్టిన హరితహారం కార్యక్రమంలో భాగంగా పాఠశాల అవరణలో నాటిన మొక్కలుకు కూడా రక్షణలేకుండా పోతుంది. పాఠశాల తరగతుల నిర్వహిస్తున్న సమయంలో ఎన్నోరకాలుగా విద్యార్థులకు అంతరాయం ఏర్పడుతుంది. పాఠశాల ఆవరణలో పశువుల సంచారం విచ్చలవిడిగా ఉండడంతో అవరణలో మొక్కలను కాపాడడంలో విఫలమవుతున్నాము.



ప్రహరీ లేని బండ చేర్లపల్లి ప్రాథమిక పాఠశాల

ఇబ్బందిగా ఉంది..



పాఠశాలకు ప్రహరీ లేపోవడంతో పందులు, కుక్కలు, పశువులు స్వైర విహారం చేస్తున్నాయి. మధ్యాహ్న భోజనం సమయంలో కూడా రావడంతో విద్యార్థులు అనారోగ్యాని గురయ్యే ప్రమాదం ఉంది. కావునా అధికారులు ఈ సమస్యలను దృష్టిలో ఉంచుకోని పాఠశాలకు ప్రహరీని నిర్మించాలని కోరుతున్నాను.

– సాయిక్రిష్ణ.బండచెర్లపల్లి ప్రధానోపాధ్యాయులు

త్వరలో పూర్తిస్థాయిలో నిర్మిస్తాం..

మండలంలో ఇప్పటివరకు ఉన్నటువంటి అన్ని ఉన్నత, ప్రాథమిక పాఠశాలలకు సంబంధించి పూర్తి స్థాయిలో ప్రహరీ నిర్మాణాలు జరిగాయి. రెండు, మూడు పాఠశాలల్లో ఈ నిర్మాణాలు మిగిలున్నాయి. వాటిని కూడా మరికొన్ని రోజుల్లో పూర్తి స్థాయిలో నిర్మాణాలు జరుగుతాయి.

– ప్రసూనాదేవి, సిద్దిపేట మండల విద్యాధికారి.

పదిలో వందశాతం సాధించడం లక్ష్యం

చిన్నకోడూరు(సిద్దిపేట): తమ బిడ్డల భవిష్యత్ ముఖ్యం అనుకున్నారు. పదవతరగతిలో ఉత్తమ ఫలితాలతో పాటు ప్రభుత్వ పాఠశాలల్లో వంద శాతం ఉత్తీర్ణత లక్ష్యంగా తల్లిదండ్రులు సరికొత్త నిర్ణయానికి శ్రీకారం చుట్టారు. గ్రామ పాఠశాలలో బుధవారం సర్పంచ్ ఆంజనేయులు, పాఠశాల హెచ్ఎం నర్సింహ్మారెడ్డితో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సమావేశంలో పలు అంశాలపై తీర్మానం చేశారు. ప్రధానంగా విద్యార్థులను ప్రసార మాద్యాలైన టీవీలు, సినిమాలు, సెల్ ఫోన్‌లను తాత్కాలికంగా దూరం పెట్టాలని నిర్ణయించారు. విద్యార్థుల నివాస గృహాలకు డిష్‌ను పరీక్షల వరకు తొలగించుకోవాలని, పదవ తరగతి విద్యార్థులకు సెల్ ఫోన్‌లను అందుబాటులో లేకుండా చూసుకోవాలని పలు కీలక నిర్ణాయాలు గ్రామస్తులంతా కలిసి తీసుకున్నారు. ఒక దశలో ఏకగ్రీవ తీర్మాణాలు కూడ చేసుకున్నారు. చిన్నకోడూరు మండలంలోనే గుర్రాల గొంది ఉన్నత పాఠశాల విద్యార్థులు పదవ తరగతి ఫలితాల్లో వందశాతం ప్రతిభను కనబరిచేలా సమిష్టిగా కృషి చేయాలని నిర్ణయించుకున్నారు. గత ఏడాది ఉన్నత పాఠశాల సాధించిన వంద శాతం ఫలితాలను తిరిగి పునరావృతం చేసే విధంగా చొరవ చూపాలని నిర్ణయించుకున్నారు.



సమావేశంలో నిర్ణయాలు చేస్తున్న సర్పంచ్, హెచ్ఎం తదితరులు

ఎఐఎస్ఎఫ్ మండల కమిటీ ఎన్నిక

చేర్యాల(సిద్దిపేట): అఖిల భారత విద్యార్థి సమాఖ్య చేర్యాల మండల కమిటీ ఎన్నిక బుధవారం జరిగింది. స్థానిక సాధన జూనియర్ కళాశాలలో జిల్లా సహాయ కార్యదర్శి రామగళ్ల నరేష్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో మండల అధ్యక్షుడిగా గోదల రాకేష్, ఉపాధ్యక్షుడిగా ముచ్చాల నరేష్, మండల మహిళా కమిటీ అధ్యక్ష కార్యదర్శులు అంజలి, శ్రావణి తదితరులు ఎన్నికయ్యారు. కార్యక్రమంలో నాయకులు కంతుల రాజు, ఈరి భూమయ్య, రాకేష్, వినయ్, సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్టీయూ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎంఈఓ

బెజ్జంకి(సిద్దిపేట): బెజ్జంకి మండల కేంద్రంలోని ఎంఆర్‌సీ కార్యాలయంలో బుధవారం ఎస్టీయూ క్యాలెండర్‌ను ఎంఈఓ పావని ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆ సంఘం మండలాధ్యక్షుడు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, జిల్లా బాధ్యులు శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

సిద్దిపేటజోన్: సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని ఈనెల 7న గజ్వేల్‌లో జరిగే దీక్షను జయప్రదం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఆయుత ధర్మదీక్ష పోస్టర్‌ను అవిష్కరించారు. సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్‌ను అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ నాయకులు వీరేశం, బాలు, కిష్టయ్య, ఎల్లం,తదితరులు పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

లోకల్ బస్సులు నడపాలి

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): సిద్దిపేట పట్టణంలో గల వివిధ కాలనీలకు లోకల్ బస్సులు నడపాలి. పట్టణంలో గల చివరి కాలనీలకు వెళ్లాలంటే చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. ఇందిరమ్మ కాలనీకి ప్రతి గంటకు ఒకటి చోప్పున బస్సు నడిపించాలి. ఆర్టీసీ అధికారులు స్పందించి లోకల్ బస్సులు నడపటం వలన పట్టణ ప్రజలతో పాటు, ఇతర ప్రాంతల నుండి వచ్చే ప్రజలకు కుడా చాలా ఉపయోగంగా ఉంటుంది.



–మహ్మద్ షబ్బీర్ అలీ, ఇందిరమ్మ కాలనీ.

న్యూస్ బాక్స్

ఏఐఎస్ఎఫ్ మండల కమిటీ ఎన్నిక

చేర్యాల(సిద్దిపేట): అఖిల భారత విద్యార్థి సమాఖ్య చేర్యాల మండల కమిటీ ఎన్నిక బుధవారం జరిగింది. స్థానిక సాధన జూనియర్ కళాశాలలో జిల్లా సహాయ కార్యదర్శి రామగళ్ల నరేష్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో మండల అధ్యక్షుడిగా గోదల రాకేష్, ఉపాధ్యక్షుడిగా ముచ్చాల నరేష్, మండల మహిళా కమిటీ అధ్యక్ష కార్యదర్శులు అంజలి, శ్రావణి తదితరులు ఎన్నికయ్యారు. కార్యక్రమంలో నాయకులు కంతుల రాజు, ఈరి భూమయ్య, రాకేష్, వినయ్, సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాల బిగింపు..

సిద్దిపేటరూరల్: మండలంలోని లక్ష్మిదేవిపల్లి గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటు కోసం రూరల్ ఎస్సై శ్రీనివాస్‌రెడ్డి సందర్శించారు. ఆ సందర్భంగా గ్రామంలోని ప్రధాన కూడళ్లతో పాటు అనుమానాస్పద ప్రాంతాలను పరిశీలించారు. పోలీస్‌శాఖ చేపట్టిన నేను సైతం కార్యక్రమంలో భాగంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయనున్నట్లు ఎస్సై పేర్కొన్నారు. ఈ సందర్భంగా బుధవారం మండల పరిదిలోని లక్ష్మిదేవిపల్లి గ్రామంలో 10 సీసీ కెమెరాలు బిగించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎల్లవ్వ, ఎంపీటీసీ దండురాజు, టీఆర్ఎస్ నాయకులు పెద్ది భిక్షపతి, ప్రభాకర్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలను సందర్శించిన డీఈఓ

చిన్నకోడూరు(సిద్దిపేట): మండల పరిధిలోని అల్లీపూర్‌లోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను జిల్లా విద్యాధికారి విజయలక్ష్మి బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాలలో సరుకులు, బియ్యం పరిశీలించారు. బాలికల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పదో తరగతి పరీక్షలు సమీపిస్తుండటంతో విద్యార్థులు పట్టుదలతో చదివి మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. అనంతరం సావిత్రీబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. విద్యార్థినులకు కాస్మాటిక్ కిట్‌లను పంపిణీ చేశారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో..

దీర్ఘకాలిక సమస్యలపై ప్రత్యేక కోర్టు

- కన్స్యూమర్ గ్రీవియన్స్ చైర్మన్ యాదయ్య
- ఫోరానికి ఫిర్యాదు చేసిన పలువురు వినియోగదారులు



సమస్యలు వివరిస్తున్న సుద్దాల చంద్రయ్య

హుస్నాబాద్: విద్యుత్ వినియోగదారుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోసం కన్స్యూమర్ గ్రీవియన్స్‌కు ఫిర్యాదు చేసి పరిష్కరించుకోవాలని కన్స్యూమర్ గ్రీవియన్స్ చైర్మన్ జల్తార్ యాదయ్య అన్నారు. పట్టణంలోని విద్యుత్ సెక్షన్ కార్యాలయ ఆవరణలో విద్యుత్ వినియోగదారుల దీర్ఘకాలిక సమస్యలపై బుధవారం ప్రత్యేక కోర్టు నిర్వహించారు. విద్యుత్‌లో తరచుగా వచ్చే అంతరాయాలు, విద్యుత్ మీటర్ల సమస్యలు, అదనపు విద్యుత్ పోల్స్, ప్రమాదకరంగా మారిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల ప్రమాదాలతోపాటు పలు సమస్యలను వినియోగదారులు కోర్టు దృష్టికి తెచ్చి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా నగర పంచాయతీ చైర్మన్ సుద్దాల చంద్రయ్య పలు ఫిర్యాదులు చేశారు. పట్టణంలో విద్యుత్ లైన్లు, ట్రాన్స్‌ఫార్మర్లు, అదనపు విద్యుత్ స్తంభాల ఏర్పాటు కోసం ప్రభుత్వం రూ.2.84కోట్లు మంజూరు చేయగా, వాటికి టెండర్లు సైతం పిలిచారని అన్నారు. దాదాపు ఏడాది గడిచినా సంబంధిత కాంట్రాక్టర్ నిర్లక్ష్యంగా వహిస్తూ పనులు ప్రారంభించడం లేదని అన్నారు. దీంతో వచ్చిన నిధులు ల్యాప్స్ అయ్యే ప్రమాదముందన్నారు. అలాగే పట్టణంలోని ప్రధాన రహదారిలో తుప్పు పట్టిన స్తంభాలను తొలగించాల్సి ఉండగా వాటిని పట్టించుకోవడం లేదని చెప్పారు. ఆ స్తంభాలు కూలిపోయే ప్రమాద ముందన్నారు. అలాగే ఇళ్లపై హైటెన్షన్ వైర్లు ఉండటంతో ఎప్పుడే ప్రమాదం జరుగుతుందోననే భయంతో ప్రజలు ఉన్నారని అన్నారు. మరో వైపు నడిరోడ్లపైనే ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేస్తున్నారని, వాహనాల రాకపోకలకు ఇబ్బందులు కలుగుతున్నాయని అన్నారు. అనంతరం చైర్మన్ యాదయ్య మాట్లాడుతూ లైన్‌మెన్, ఏఈ, ఏడీఏల మధ్య సమన్వయం లేకనే తరచూ ఇలాంటి ఫిర్యాదులు వస్తున్నాయని అన్నారు. అధికారులు సమన్వయంతో పని చేసి వినియోగదారుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. సమస్యను బట్టి 20 రోజుల నుంచి 40 రోజుల్లోగా సమస్యలు పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో విద్యుత్ ఫైనాన్స్ మెంబర్ వెన్నం అనిల్‌రెడ్డి, ఏడీ గోపాల్‌రెడ్డి, ఇతర విద్యుత్ అధికారులు, వినియోగదారులు ఉన్నారు.

మంచు ముసుగే



సిద్దిపేటలో 'ముసురు' ప్రయాణం



సిద్దిపేటలో లైట్ల వెలుతురులో..



సిద్దిపేట పట్టణాన్ని కమ్మేసిన పొగమంచు



మిరుదొడ్డి(దుబ్బాక): మంచు పడుతున్నా..



మిరుదొడ్డి(దుబ్బాక): మేత తప్పదు..





మిరుదొడ్డి(దుబ్బాక): గోడపై చలిలో..



మిరుదొడ్డి(దుబ్బాక): కనిపించని చెరువు

కూడవెల్లి జాతరకు వేలం పూర్తి

భూంపల్లి(దుబ్బాక): దుబ్బాక మండలం రామేశ్వరంపల్లి గ్రామ పరిధిలోని కూడవెల్లి రామలింగేశ్వర స్వామి ఆలయం వద్ద మాఘమావస్య సందర్భంగా జరిగే జాతరకు పలు దుకాణాల సముదాయానికి బుధవారం వేలం నిర్వహించారు. దేవాదాయ ఇన్‌స్పెక్టర్ శివరామ్, ఈఓ శ్రీనివాస్ శర్మ, రేకులకుంట మల్లికార్జున స్వామి ఆలయ ఈఓ శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. పులిహోరకు రూ.2.10 లక్షలు, కొబ్బరికాయలకు రూ.1.70 లక్షలు, పేలాలు, పుట్నాలకు రూ.9,900, పార్కింగ్‌కు రూ.12 వేలు, గురుగులు, నూనెకు రూ.9 వేలు వేలం ద్వారా వచ్చినట్టు అధికారులు తెలిపారు. గత ఏడాది కంటే ఈసారి రూ.31,400 ఆదాయం ఎక్కువ వచ్చిందని చెప్పారు. కూడవెల్లి ఆలయ హుండీ లెక్కించగా రూ.22,495 వచ్చిందన్నారు. ఈనెల 16 నుంచి 20 వరకు కూడవెల్లి జాతర కొనసాగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఆకుల శంకర్ గౌడ్, సర్పంచ్ పూజారి నాగరాణి మల్లేశం, ఎంపీటీసీ బండారి లక్ష్మి స్వామిగౌడ్, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

టెక్నాలజీని సద్వినియోగం చేసుకోవాలి

హుస్నాబాద్ ఏసీపీ మహేందర్



మాట్లాడుతున్న ఏసీపీ మహేందర్

చేర్యాల(సిద్దిపేట): తెలంగాణని నేర రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర పోలీస్ వ్యవస్థ ఆధునిక టెక్నాలజీతో టీస్కాప్ రూపొందించింది. ఇటీవల రాష్ట్ర డీజీపీ మహేందర్‌రెడ్డి టీస్కాప్‌పై జిల్లా కేంద్రంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. డీజీపీ ఆదేశాల మేరకు బుధవారం హుస్నాబాద్ ఏసీపీ మహేందర్ చేర్యాల సర్కిల్ కార్యాలయంలో సీఐ చంద్రశేఖర్‌గౌడ్‌తో పాటు కొమురవెల్లి ఎస్‌ఐ సతీష్‌కుమార్, ఏఎస్‌ఐలు, సిబ్బందికి టెక్నాలజీపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నేరాల నివారణకు ఆధునిక టెక్నాలజీని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం గుర్జకుంట ఎక్స్‌రోడ్డు వద్ద నూనతంగా ఏర్పాటు చేస్తున్న పెట్రోల్ బంక్ స్థలాన్ని సీఐ చంద్రశేఖర్‌గౌడ్‌తో కలిసి ఆయన పరిశీలించారు.

విద్యార్థులకు గుణాత్మక విద్య అందించాలి



తరగతి గదిని పరిశీలిస్తున్న స్వామి

హుస్నాబాద్: ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు గుణాత్మక విద్య అందించాలని రాష్ట్ర మానిటరింగ్ అధికారి కె.వి.స్వామి అన్నారు. 3ఆర్స్‌పై రాష్ట్ర మానిటరింగ్ కార్యక్రమంలో భాగంగా బుధవారం అక్కన్నపేట ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల, కస్తూర్బా విద్యాలయం, అంతకపేట ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలను ఎంఈఓ అర్జున్, సీఆర్‌పీ లక్ష్మణ్‌తో కలిసి ఆయన సందర్శించారు.

ఇరిగేషన్ అధికారులతో సీఈ సమీక్ష

గజ్వేల్: 'మిషన్ కాకతీయ'లో చేపడుతున్న పనులకు సంబంధించి గజ్వేల్, జగదేవ్‌పూర్ మండలాల ప్రజాప్రతినిధులతో సంగారెడ్డి ఇరిగేషన్ సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజినీర్ పద్మారావు చర్చించారు. బుధవారం గజ్వేల్‌లోని ఇరిగేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మిషన్ కాకతీయ ఫేజ్ 1, 2, 3 విడతలలో జరిగిన అభివృద్ధి పనులు, ఫేజ్ 4లో చేపట్టాల్సిన చెరువులకు సంబంధించిన పనులపై చర్చించారు. కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్‌తో పాటు ఇరిగేషన్ శాఖ అధికారులు, పలు గ్రామాల ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



'స్వచ్ఛత'పై సర్వే

రాష్ట్రంలో పర్యటించనున్న కేంద్ర బృందం

మున్సిపాలిటీల్లో స్వచ్ఛ భారత్ కింద చేపడుతున్న కార్యక్రమాల ఆధారంగా ర్యాంకులు ఇచ్చేందుకు కేంద్రం నిర్ణయించింది. మెరుగైన ర్యాంకు సాధిస్తే కేంద్రం చేపట్టిన 'స్వచ్ఛ సర్వేక్షణ్ పథకం'లో చోటు కల్పిస్తారు. జనవరి 4వ తేదీ నుంచి దేశంలోని అన్ని మున్సిపాలిటీలను కేంద్ర బృందాలు పరిశీలించి ర్యాంకులివ్వనున్నాయి. తెలంగాణలో పర్యటించనున్న బృందం 73 మున్సిపాలిటీల్లో చేపడుతున్న కార్యక్రమాలను పరిశీలించనుంది.

- వికారాబాద్ నుంచి కొలను దివాకర్‌రెడ్డి

వచ్చేస్తోంది కేంద్ర బృందం..

గతంలో లక్ష జనాభాకుపైగా ఉన్న మున్సిపాలిటీలకే సర్వేక్షణ్ పథకాన్ని పరిమితం చేయాలని భావించారు. కానీ ప్రస్తుతం అన్ని మున్సిపాలిటీలకు అవకాశం ఇవ్వాలని నిర్ణయించారు. ఈ జనవరి నుంచి స్వచ్ఛ సర్వేక్షణ్ అమలులోకి వచ్చింది. దేశంలో మొత్తం 4,041 మున్సిపాలిటీలను కేంద్ర అధికారుల బృందం పరిశీలించనుంది. తెలంగాణలో 73 మున్సిపాలిటీలను పరిశీలించనున్న నేపథ్యంలో పారిశుద్ధ్య పనులు జోరుగా సాగుతున్నాయి. పనితీరు మెరుగ్గా కన్పిస్తేనే స్వచ్ఛ సర్వేక్షణ్‌లో చోటు లభించనుంది.

కేంద్రం పర్యటించే మున్సిపాలిటీలు

గ్రేటర్ హైదరాబాద్, ఆదిలాబాద్, భూపాలపల్లి, జనగామ, కాగజ్‌నగర్, కామారెడ్డి, మహబూబాబాద్, మెదక్, వరంగల్ అర్బన్, వనపర్తి, యాదాద్రి భువనగిరి మున్సిపాలిటీలతో పాటు గద్వాల జిల్లాలో రెండు, జగిత్యాలలో నాలుగు, కరీంనగర్ జిల్లాలో మూడు, ఖమ్మం జిల్లాలో మూడు, కొత్తగూడెం జిల్లాలో నాలుగు, మంచిర్యాలలో మూడు, మహబూబ్‌నగర్ జిల్లాలో మూడు, మేడ్చల్‌లో మూడు, నిర్మల్‌లో రెండు, నాగర్‌కర్నూలు జిల్లాలో నాలుగు, నల్లగొండ జిల్లాలో మూడు, నిజామాబాద్ జిల్లాలో మూడు, పెద్దపల్లిలో రెండు, రంగారెడ్డి జిల్లాలో ఏడు, సిరిసిల్లలో రెండు, సిద్దిపేటలో నాలుగు, సంగారెడ్డిలో ఐదు, సూర్యాపేటలో మూడు, వికారాబాద్‌లో రెండు మున్సిపాలిటీలను కేంద్ర బృందం పరిశీలించనుంది.

స్వచ్ఛత సాధిస్తే నిధులు..

స్వచ్ఛత సాధిస్తే మున్సిపాలిటీలకు దండిగా నిధులను విడుదల చేసేందుకు కేంద్రం సిద్ధమైంది. గతంలో జాతీయ స్థాయిలో గ్రేటర్ హైదరాబాద్ 18వ ర్యాంకు, వరంగల్ మున్సిపాలిటీ 33వ ర్యాంకు సాధించాయి. ఇదే విధంగా లక్షలోపు జనాభా ఉన్న మున్సిపాలిటీలను స్వచ్ఛ సర్వేక్షణకు ఎంపిక చేస్తారు. దీంతో ఆ మున్సిపాలిటీలలో పారిశుద్ధ్య, స్వచ్ఛత పనులు, ప్లాస్టిక్ నిషేధం తదితర పనులను బట్టి ర్యాంకులను ప్రకటిస్తారు. అనంతరం నిధులను విడుదల చేస్తారు.

ఊపందుకున్న పనులు..


రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలు పక్షం రోజులుగా స్వచ్ఛతపై ప్రత్యేక దృష్టి పెట్టాయి. చెత్త తొలగింపుతోపాటు ప్లాస్టిక్ వాడకం తగ్గించాలని సూచిస్తున్నారు. స్వచ్ఛ సర్వేక్షణ్ పోటీల్లో మొత్తం 15 అంశాలను పరిగణనలోకి తీసుకుని మార్కులను కేటాయిస్తారు. ఒక్కో మున్సిపాలిటీకి 4000 మార్కులను కేటాయించారు. 1400 మార్కులు పారిశుద్ధ్యం, 1400 మార్కులు పౌర సేవలు, 1200 మార్కులు రికార్డుల నిర్వహణకు కేటాయించారు.

పరిశీలించే అంశాలు..

మున్సిపాలిటీలలో తడి, పొడి చెత్త వేరు చేస్తున్నారా.., వాణిజ్య ప్రాంతాల నుంచి చెత్తను సేకరిస్తున్నారా.., చెత్త నుంచి కంపోస్టు తయారీపై అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారా.., పాఠశాలల్లో స్వచ్ఛత కమిటీల పరిస్థితి, బహిరంగ మల, మూత్ర విసర్జన వంటి అంశాలను కేంద్ర బృందం పరిశీలిస్తుంది. పరిశుభ్రత సందేశాల ఏర్పాటు, వ్యర్థాల శుద్ధి, ప్రతి 500 మీ.లకు డస్ట్‌బిన్‌ల ఏర్పాటు, పెట్రోల్ బంకుల్లో టాయిలెట్ల ఏర్పాటు తదితర అంశాలనూ పరిగణనలోకి తీసుకుంటారు.



ఉపాధి 'కల్పన'




- ఎంప్లాయ్‌మెంట్ కార్డుపై నిరుద్యోగుల నిరాసక్తి
- యేటేటా తగ్గిపోతున్న రిజిస్ట్రేషన్ల సంఖ్య
- రెన్యూవల్ చేసుకోకపోవడంతో లక్షల్లో రిజిస్ట్రేషన్లు తొలగింపు
- ల్యాప్స్ కార్డుల పునరుద్ధరణకు ముగిసిన గడువు

ఆదిలాబాద్ నుంచి గొడిసెల కృష్ణకాంత్ గౌడ్ :


నోటిఫికేషన్లు లేవు.. కాల్ లెటర్లు రావు.. ఎంప్లాయ్‌మెంట్ కార్డుతో ప్రయోజనం లేదన్న నిరాసక్తత నిరుద్యోగుల్లో కనిపిస్తోంది. గత కొన్నేళ్లుగా ఇదే పరిస్థితి. ఈ శాఖ 'ఉత్తదే' అన్న అభిప్రాయం నిరుద్యోగుల్లో నెలకొంది. కొత్తగా రిజిస్ట్రేషన్లు చేసుకునే వారి సంఖ్య రోజురోజుకు తగ్గుతోంది. రెన్యూవల్ చేసుకోకపోవడంతో ఇప్పటివరకు లక్షల్లో రిజిస్ట్రేషన్లను తొలగించారు. ప్రభుత్వం 2000 సంవత్సరం నుంచి ల్యాప్స్ అయిన కార్డుల పునరుద్ధరణకు గత నెల 31 వరకు అవకాశం ఇచ్చింది. అయినా చాలా మంది పునరుద్ధరించుకోలేదు. మొత్తంగా ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజ్ వ్యవస్థపై నమ్మకం సడలుతోంది.

జిల్లాకో ఉపాధి కల్పన శాఖ..

పాత జిల్లాల్లో ఒకట్రెండు ఉపాధి కల్పన శాఖ కార్యాలయాలుండేవి. జిల్లా కేంద్రంలోని ఉపాధి కల్పన శాఖ కార్యాలయంలో నిరుద్యోగుల సమాచారం నిక్షిప్తం చేసేవారు. ఏజెన్సీ, ఐటీడీఏ ప్రాంతాల్లో ఉపాధి కల్పన శాఖ కార్యాలయాలు ఇప్పటికీ పని చేస్తున్నాయి. కొత్త జిల్లాలు ఏర్పడిన తర్వాత ప్రతి జిల్లాకు ఒక కార్యాలయం ఏర్పాటు చేశారు. ప్రస్తుతం కొత్త రిజిస్ట్రేషన్లతో పాటు రెన్యూవల్స్ ప్రక్రియ జరుగుతోంది. రెండు, మూడేళ్ల కోర్సులు చేసినవారు జిల్లా శాఖలో, నాలుగేళ్లు పైబడి కోర్సులు చేసిన వారు హైదరాబాద్ ఎక్స్ఛేంజ్‌లో నమోదు చేసుకోవాలి. సింగరేణి ఉద్యోగాల నియామకాలు, వారసత్వ ఉద్యోగాలకూ ప్రభుత్వం ఎంప్లాయ్‌మెంట్ కార్డును పరిగణనలోకి తీసుకున్నట్లు అధికారులు చెబుతున్నారు. ఇతర ఉద్యోగాలకూ ఈ కార్డును ప్రామాణికంగా తీసుకుంటే తప్ప రిజిస్ట్రేషన్ల సంఖ్య పెరిగే అవకాశం లేదు.



గత మూడేళ్లుగా లాప్స్ అయిన రిజిస్ట్రేషన్లు..



నామమాత్రంగా ప్లేస్‌మెంట్లు..

ఉపాధి కల్పన శాఖ ద్వారా ఈ ఏడాది ప్రభుత్వ, ప్రైవేటు సెక్టార్లలో ప్లేస్‌మెంట్ల కోసం సెప్టెంబర్ వరకు 2107 నోటిఫికేషన్లు జారీ అయ్యాయి. ఒక్క పోస్టుకు 1:20 చొప్పున 14,081 మంది నిరుద్యోగుల జాబితాను పంపించగా 158 మందికే ఉద్యోగావకాశాలు దక్కాయి. 2016లో 888 మందికి, 2015లో 503 మందికి ఉద్యోగాలొచ్చాయి. ఇంతకు ముందు 10వ తరగతి కాగానే ఎంప్లాయ్‌మెంట్ కార్డు కోసం రిజిస్ట్రేషన్ చేసుకునేవారు. ఆ తర్వాత విద్యార్హతలు పెరిగిన కొద్దీ ఆ కార్డులో నమోదు చేసుకోవడం, ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి గడువు ముగియక ముందే రెన్యూవల్ చేసుకోవడం జరిగేది. అప్పట్లో పలు ఉద్యోగాల నోటిఫికేషన్లు ఎంప్లాయ్‌మెంట్ శాఖ ద్వారానే వచ్చేవి. ఇప్పుడు నోటిఫికేషన్ల సమాచారం, కాల్ లెటర్లు లేకపోవడంతో పరిస్థితులు మారిపోయాయి. మెరిట్ ఆధారంగా నియామకాలు జరుగుతుండడంతో ఈ ప్రక్రియను ఎవరూ పట్టించుకోవడం లేదు.





డీడీఎస్-కేవీకేల ఆధ్వర్యంలో పంటల సాగుపై రైతులకు అవగాహన కలిగిస్తున్న అధికారులు


- వ్యవ'సాయం'లో డీడీఎస్-కేవీకే
- ఉద్యానవన.. సేంద్రియ విధానం..
- భూసార పరిరక్షణపై నిరంతరం రైతులకు శిక్షణ
- ఎలాంటి విత్తనాలు వినియోగించాలి..
- ఏయే రకాలతో ఏ మేరకు దిగుబడి సాధించవచ్చో అవగాహన
- శాస్త్రీయ సలహా మండలి సమావేశాలతో ప్రణాళికలు

రైతు నేస్తం

జహీరాబాద్: పలు విత్తన పరిశోధనా కేంద్రాలు నుంచి వచ్చే విత్తనాలను క్షేత్ర స్థాయిలోకి తీసుకెళ్లి వాటి ప్రయోజనాలపై రైతులకు అవగాహన కల్పించే దిశలో డెక్కన్ డెవలప్‌మెంట్ సొసైటీ–కృషి విజ్ఞాన కేంద్రం(డీడీఎస్–కేవీకే) కృషి చేస్తోంది. జహీరాబాద్ మండలం దిడిగి గ్రామంలో 1991 సంవత్సరంలో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. అప్పటి నుంచి నిరంతరంగా రైతులకు వ్యవసాయం, విత్తనాలను ఉపయోగించే విధానం, సేంద్రియ వ్యవసాయంలో అనుసరించాల్సిన పద్ధతులపై శిక్షణ ఇస్తోంది. గ్రామాలకు వెళ్లి పలు పంటలపై రైతులకు అవగాహన కల్పిస్తోంది. ప్రతి ఏటా చేయాల్సిన కార్యక్రమాలపై ప్రణాళికలను రూపొందించి దానికి అనుగుణంగా కార్యాచరణ చేపడుతోంది. శాస్త్రీయ సలహా మండలి సమావేశం నిర్వహించి ప్రణాళికలు తయారు చేస్తోంది. వ్యవసాయ పరిశోధన సంస్థ, వ్యవసాయ శాఖ, ఉద్యానవన, పశుసంవర్ధక శాఖలతో సమావేశాలు నిర్వహించి ఎలాంటి కార్యాచరణ తీసుకోవాలనే దానిపై చర్చిస్తుంది. ప్రతీ ఏటా రెండు మార్లు రాష్ట్ర స్థాయిలో జరిగే సమావేశాల్లో యాక్షన్ ప్లాన్‌ను రూపొందించి అమలు పరుస్తోంది. సమావేశాల్లో యూనివర్సిటీ ప్రధాన శాస్త్రవేత్తలు, ఉన్నతాధికారులు పాల్గొని కేవీకేలు చేయాల్సిన పనుల గురించి చర్చించి, దానికి అనుగుణంగా కార్యక్రమాలను తీసుకుంటారు.

రైతులకు అవగాహన కార్యక్రమాలు

వ్యవసాయంలో చేయాల్సిన పనుల గురించి రైతులకు అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తారు. వ్యవసాయం, ఉద్యానవన, సేంద్రియ విధానం, భూ సార పరిరక్షణలకు సంబంధించి శిక్షణ ఇస్తారు. ఒక్కో విభాగానికి ఒక శాస్త్రవేత్తను నియమించి కార్యక్రమాలను నిర్వహిస్తోంది. ఆహార ధాన్యాల సాగుకు సంబంధించి శాస్త్రవేత్త శైలజ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలను తీసుకుంటోంది. ముఖ్యంగా ఖరీఫ్, రబీ పంటలకు ఎలాంటి విత్తనాలు వినియోగించాలి? ఏయే రకాలను వినియోగించడం ద్వారా ఏ మేరకు దిగుబడులను సాధించవచ్చనే దానిపై రైతులకు అవగాహన కల్పించి విత్తనాలను సాగు చేయిస్తోంది. శనగ, కంది, మినుము, పెసర రకాల్లో మంచి దిగుబడులు వచ్చే రకాల గురించి గ్రామాల్లో సమావేశాలు నిర్వహించి రైతులకు సూచనలను ఇస్తోంది. కందిలో చిగుర్లను కత్తిరించడం వల్ల కలిగే ప్రయోజనాలు, ఏ మేరకు దిగుబడులను పెంచుకోవచ్చనేది క్షేత్ర స్థాయిలోకి తీసుకెళ్లి రైతులకు వివరిస్తోంది. మినుము, పెసర పంటల దిగుబడులను కూడా ఏమేరకు పెంచుకోవచ్చనే దానిపై రైతుల వద్దకు తీసుకెళుతోంది. కూరగాయల సాగుకు సంబంధించి శాస్త్రవేత్త కె.గాయత్రి రైతులను ప్రోత్సహించే కార్యక్రమాలను నిర్వహిస్తోంది. రైతులు మిరప, టమాటో, వంకాయ, మునగ నారును ఏ విధంగా తయారు చేసుకోవాలనే దానిపై అవగాహన కల్పించి పంట సాగును ప్రోత్సహిస్తోంది. అంతేగాకుండా పంటలకు తెగుళ్లు సోకకుండా ఎలాంటి చర్యలు అనుసరించాలనే దానిపై సైతం సూచన చేస్తున్నారు. ముఖ్యంగా రసాయన మందులకు బదులు సేంద్రియ విధానంపై అవగాహన కల్పిస్తోంది. కషాయాలను తయారు చేసుకుని, వినియోగించే పద్ధతులను విస్తృతం చేస్తోంది. చీడపీడల నివారణకు అగ్ని అస్త్రం, బ్రహ్మాస్త్రం, శొంటి పాలు, వేప నూనె, వేప పిండి ఉపయోగాల గురించి ప్రచారం చేస్తోంది. భూసారాన్ని కాపాడుకునేందుకు రైతులు అనురించాల్సిన విధానాల గురించి ఎప్పటికప్పుడు సలహాలను ఇస్తోంది. ఇందు కోసం ఘన జీవామృతం, ద్రవ జీవామృతం, పశువుల ఎరువు, వర్మీ కంపోస్టు, పచ్చి రొట్ట ఎరువులను ఉపయోగించాలనే దానిపై క్షేత్ర స్థాయిలో అవగాహన కల్పిస్తోంది. విత్తన శుద్ధి వల్ల ఉపయోగం, తేనెటీగల పెంపకంతో వచ్చే ఉపయోగాల గురించి రైతాంగానికి అవగాహన కల్పిస్తోంది. ఇదిలా ఉంటే భూసార పరీక్షల గురించి కూడా రైతులకు అవగాహన కల్పిస్తోంది. ప్రతీ గ్రామానికి వెళ్లి భూసార నిపుణులు భూసార పరీక్షలను నిర్వహించి ఫలితాల గురించిన పత్రాలను రైతాంగానికి అందిస్తోంది. 25 సంవత్సరాలుగా జహీరాబాద్ ప్రాంతంలో డీడీఎస్–కేవీకేలు విస్తృత సేవలను అందిస్తోంది.




జహీరాబాద్‌లోని కేవీకే భవనం

ఖాళీగా ప్రధాన పోస్టు

జహీరాబాద్‌లోని డీడీఎస్–కేవీకేలో ప్రోగ్రాం కోఆర్డినేటర్ పోస్టు మూడు సంవత్సరాలుగా ఖాళీగానే ఉంది. దీంతో ఇన్‌చార్జితోనే కాలం గడుస్తోంది. పోస్టులో చేరేందుకు ఎవరూ ముందుకు రాకపోవడంతో ఉన్న వారితోనే కాలం గడుపుతున్నారు. ప్రస్తుతం హార్టికల్చర్ నిపుణులుగా కరిపె గాయత్రి, విషయ పరిజ్ఞాన నిపుణులుగా జి.భార్గవి, సస్యరక్షణ నిపుణులుగా శైలజ, వ్యవసాయ విస్తరణ విభాగం నిపుణులుగా రాకేష్, యోగేశ్వర్‌లు కార్యకలాపాలను నిర్వహిస్తున్నారు.

కొమురెల్లి మల్లన్న భక్తులకు కొంగుబంగారమే కాదు.. వ్యాపారులకూ జీవితాలను ప్రసాదిస్తున్నాడు. మల్లన్న క్షేత్రంలో వందల మంది రకరకాల వ్యాపారాలు చేస్తూ జీవనోపాధి పొందుతున్నారు. చుట్టూ 30 గ్రామాలవాసులు ప్రత్యక్షంగా, పరోక్షంగా మల్లన్నపై ఆధారపడి జీవిస్తున్నారు. విస్తర్ల నుంచి బోనాల కుండలు, స్వీట్లు, గాజులు, ఫొటోలు అమ్ముకోవడంలాంటి పలు వ్యాపారాలతో భక్తులకు అన్నీ అందుబాటులో ఉంచుతూ ఉపాధిపొందుతున్నారు వ్యాపారులు.

బతికిస్తున్న మల్లన్న




బతుకు చిత్రం



కొమురవెల్లిలో విస్తరాకులు అమ్ముతున్న మహిళలు



నిమ్మరసం స్టాల్‌తో జీవనోపాధి పొందుతున్న చిరువ్యాపారి



గాజుల వ్యాపారం చేస్తున్న తుపాకుల కిషన్



ఐస్‌క్రీమ్‌లు అమ్ముతున్న చిరు వ్యాపారి

కొమురవెల్లి(సిద్దిపేట): కొమురవెల్లి శ్రీమల్లికార్జునస్వామి జాతరకు వచ్చే భక్తులతో ఈ క్షేత్రం సమీపంలోని 30 గ్రామాలతోపాటు జిల్లాలోని పలువురికి జీవనోపాధి కలుగుతోంది. వారందరికీ మల్లన్న పెద్ద దిక్కయ్యారు. మల్లన్నను దర్శించుకోవడానికి పలు రాష్ట్రాల నుంచి ప్రతీ ఏటా లక్షల మంది భక్తులు వస్తుంటారు. ఇక్కడ ప్రతీ ఏటా జాతర బ్రహ్మోత్సవాలు మూడు నెలలపాటు కొనసాగుతాయి. జాతరకు ముందు రెండు నెలలు, జాతర తరువాత మూడు నెలలు, శ్రావణమాసం, కార్తీకమాసాల్లో భక్తుల రద్దీ భారీగా ఉంటుంది. దీంతో కొమురవెల్లి, చేర్యాల, కొండపాక, మద్దూరు, బచ్చన్నపేట, జగదేవ్‌పూర్, కరీంనగర్‌లోని కొన్ని మండలాలతోపాటు వివిధ గ్రామాలకు చెందిన సుమారు 500 మంది వ్యాపారం చేసుకుంటూ జీవనోపాధి పొందుతున్నారు. భక్తులు సాధారణంగా శనివారం కొమురవెల్లికి చేరుకుని ఆదివారం మల్లన్నకు, కొండ పోచమ్మకు మొక్కులు చెల్లించి సోమవారం తిరుగు ప్రయాణమవుతారు. మరికొంత మంది బుధవారం చేరుకుని మొక్కులు అప్పగించి గురువారం రాత్రికి ఇంటికి తిరిగి వెళ్తుంటారు.

ప్రతీ ఏటా లక్షల మంది భక్తులు రావడంతో పరిసర గ్రామాల ప్రజలు ఇక్కడి వచ్చి వ్యాపారాలు చేస్తూ స్థిర పడిపోయి మంచి జీవనోపాధి పొందుతున్నారు. ఇందులో ముఖ్యంగా గాజుల దుకాణాలు, మిఠాయి దుకాణాలు, బొమ్మల దుకాణాలతో పాటు, తోపుడుబండ్లవారు ఇక్కడే స్థిరపడిపోయారు. ఉదయం నుంచి రాత్రి వరకు పలు రకాల వ్యాపారాలు చేస్తూ భక్తులకు సేవలందిస్తున్నవారిపై ప్రత్యేక కథనం...

కొమురవెల్లి క్షేత్రంలో పలు వ్యాపారాలు

- చుట్టూ ఇరవై గ్రామాలకు జీవనోపాధి
- సుమారు 500 మందికి మల్లన్న క్షేత్రమే జీవనాధారం

బంతిపూల దండల నుంచి గొంగళ్ల వరకు పలు వ్యాపారాలు

కొమురవెల్లిలో మల్లన్నకు కొంత మంది మహిళలు బంతిపూల దండలు తయాదు చేసి అమ్ముకుంటారు. మరికొందరు బోనాలకు వేప కొమ్మలు, నిమ్మకాయలు, పచ్చి మోతుకు ఆకుల విస్తర్లు అమ్ముతుంటారు. భక్తులకు పాలు పెరుగు, కట్టెలు, మట్టి కుండలు అమ్ముకుంటూ పరిసర గ్రామాల మహిళలు, ఆయా కులవృత్తులవారు జీవనోపాధి పొందుతున్నారు. ప్యాలాలు, చెక్కర, పుట్నాలతో చేసిన నొక్కు, బత్తీసలు, మిఠాయిలను ఇంటికి ప్రసాదంగా తీసుకుపోతారు. దీంతో వీటిని తోపుడుబండ్లపై పెట్టి అమ్ముకుంటూ పలువురు జీవిస్తున్నారు. మరికొంత మంది గాజులు, ఉంగరాలు, బొమ్మలు అమ్ముకుంటారు. స్వామివారికి భక్తులు గొంగళ్లను కానుకలుగా సమర్పిస్తారు. వరంగల్‌కు చెందిన కొంత మంది గొంగళ్లను తయారు చేసి అమ్ముతున్నారు. జాతరలో మరికొంత మంది హోటళ్ల నిర్వహిస్తూ జీవనోపాధి పొందుతున్నారు.

ఐస్‌క్రీమ్ బండ్లు, చెరుకు రసం బండ్లు, జ్యూస్‌స్టాల్, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు, ఛాయ్ దుకాణాలు, కూరగాయలు అమ్ముకుంటూ, పండ్లు అమ్ముకుంటూ, మినరల్ వాటర్ ప్లాంటు, వాటర్ ప్యాకెట్లు అమ్ముకుంటూ జీవనోపాధి పొందుతారు. మల్లన్నకు పట్నం వేసి భక్తుల మొక్కులు తీర్చే ఒగ్గు పూజారులు సైతం ఇతర గ్రామాల నుంచి వచ్చి ఇక్కడ జీవనోపాధి పొందుతున్నారు. కొమురవెల్లి, కడవేర్గుకు చెందిన కుమ్మరి కులస్తులు మట్టి కుండలను తయారు చేస్తూ జీవనోపాధి పొందుతున్నారు.

25 ఏళ్లుగా బొమ్మలమ్ముతున్నా..






నేను మల్లన్న క్షేత్రంలో 25 ఏళ్లుగా బొమ్మల వ్యాపారం చేస్తున్నా. ప్రతీ ఏటా ఇక్కడ బొమ్మల దుకాణం పెట్టుకుంటూ జీవనోపాధి పొందుతున్నా. చాలా మంది భక్తులు మా దుకాణంలో బొమ్మలు కొంటారు. మల్లన్న భక్తులకు రకరకాల బొమ్మలను అమ్మి, జీవనోపాధి పొందడం నా అదృష్టంగా భావిస్తున్నా.

–వెంకటకృష్ణ, వడ్డెపల్లి, మెదక్ జిల్లా

ఇక్కడే స్థిరపడిపోయాం..





మల్లన్నను దర్శించుకున్న భక్తులు గుడి దగ్గరకు వచ్చి మిఠాయిని స్వామివారి ప్రసాదంగా కొంటారు. చక్కరతో బత్తీసలు, బెండ్లు, నొక్కులతోపాటు వివిధ రకాల మిఠాయి తయారు చేసి అమ్ముతాం. 20 ఏళ్ల నుంచి ఇక్కడ మిఠాయి అమ్ముకుంటున్నాం. ఇప్పుడు ఇక్కడే స్థిరపడి పోయాం. .

–పెంట నర్సింహులు, మిఠాయిల దుకాణం యజమాని, కొమురవెల్లి

8నెలలు ఇక్కడే బతుకుదెరువు



మాది మహబూబ్‌నగర్ జిల్లాలోని అముస్తాపూరు గ్రామం. మల్లన్న జాతరలో గొంగళ్లు తయారు చేసి అమ్ముతాం. ఏడాదికి 8 నెలలు మేం ఇక్కడ గొంగళ్లు తయారు చేసి అమ్ముతాం. మిగతా టైంలో మా ఊరుకు వెళ్లి వ్యవసాయం చేస్తాం. 15 ఏళ్లుగా ఇక్కడికి వచ్చి గొంగళ్లు తయారు చేసి భక్తులకు అమ్ముతున్నా. ఇక్కడ సిజన్‌లేక పోతే సిద్దిపేట, గజ్వేల్, కామారెడ్డి, మెదక్‌లలో ఊళ్లు తిరిగి గొంగళ్లు అమ్ముతుంటాం.

– కెందర్ల చంద్రయ్య, గొంగళ్ల వ్యాపారి



శనివారం వచ్చి సోమవారం వెళతాం..



మల్లన్న దగ్గరకు వచ్చే భక్తులు మా సరుకును బాగా ఇష్టపడతారు. మా స్వంత ఊరు వరంగల్ దగ్గర ఉంది. గవ్వలు, శంఖుల బొమ్మలను తయారు చేసి అమ్ముతాం. ఈ గవ్వల బొమ్మలను, శంఖుల బొమ్మలను మేమే వరంగల్‌లో తయారు చేసి ఇక్కడకు తీసుకొచ్చి అమ్ముతాం. దీని ముడిసరుకును మద్రాస్ నుంచి తీసుకొచ్చి అమ్ముకుంటాం. ఇక్కడ మాకు 9 నెలల జీవనోపాధి ఉంటుంది. ప్రతీ శనివారం ఇక్కడకు వచ్చి సోమవారం ఇంటికి వెళతాం.

–లక్ష్మణ్, గవ్వలు, శంఖుల బొమ్మల తయారీదారులు, వరంగల్



17 ఏళ్ల నుంచి చుడువ అమ్ముతున్నా



నేను చుడువ చేసి అమ్ముతా. మాది సాయంత్రం పూట గిరాకీ. నేను 17 ఏళ్లుగా కొమురవెల్లిలో చుడువ అమ్ముకుంటున్నా. జాతర టైంలో శని, ఆది, సోమవారాలు గిరాకీ బాగా ఉంటుంది. జాతర అయిపోయిన సమయంలో కూడా భక్తులు చాలా మంది వస్తున్నారు. ఇప్పుడు ఇక్కడకు వచ్చే మల్లన్న భక్తులకు మా చుడువ అంటే చాలా ఇష్టం. చుడువను చాలా మంది రాత్రి పూట కొంటారు. మా చుడువను భక్తులు, స్థానిక వ్యాపారులు బాగా ఇష్టపడి కొంటారు.

– బండారి రాజయ్య, చుడువ విక్రయదారు



సంపూర్ణ మద్య నిషేధం దిశగా మరో గ్రామం

తొగుట(దుబ్బాక): మొన్న ఎల్లారెడ్డి పేట.. నిన్న కాన్గల్.. నేడు ఘణపురం. ఈ గ్రామాల ప్రజలు సంపూర్ణ మద్య నిషేధ బాటపట్టారు. మద్యపానంతో వచ్చే అనర్థాలను తెలుసుకున్నారు. మద్యం మహమ్మారితో కుటుంబాలు ఆర్థికంగా ఛిన్నాభిన్నమవుతున్నాయని గ్రహించారు. మహిళలు, యువకులు కలిసి ఎలాగైనా మద్యం మహమ్మారిని గ్రామం నుండి తరిమేయాలని నిర్ణయించారు. వీరి ప్రయత్నానికి తొగుట ఎస్ఐ రంగ కృష్ణాగౌడ్ తోడుగా నిలిచారు. గ్రామంలో చిన్నా పెద్ద ముసలి తేడా లేకుండా ఒక్కటై మద్యపాన నిషేధించాలని గ్రామంలో బుధవారం ర్యాలీ నిర్వహించారు. గ్రామస్తులు పంచాయతీ కార్యాలయం వద్ద సమావేశమై మద్యం అమ్మినా, కొనుగోలు చేసినా, తాగినా రూ. లక్ష జరిమానా విధిస్తామని హెచ్చరించారు. గ్రామంలో ఎవరూ మద్యం తాగబోమని ప్రతిజ్ఞ చేశారు. బుధవారం నుండి గ్రామాన్ని సంపూర్ణ మద్యపాన నిషేధ గ్రామంగా ప్రకటించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మండలంలో మద్యపాన నిషేధాన్ని పాటిస్తున్న మూడవ గ్రామం ఘణపురం అని అన్నారు. జిల్లా పోలీస్ కమిషనర్ సూచనల మేరకు సహాయాన్ని అందిస్తామన్నారు. నేను సైతం కార్యక్రమంలో భాగంగా గ్రామస్తుల భాగస్వామ్యంతో సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తామన్నారు. పోలీస్ శాఖ కళాబృందం ద్వారా కనువిప్పు కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. మద్యంతో జరిగే అనర్థాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ అక్కం స్వామి, ఎంపీపీ ఉపాధ్యక్షుడు పులగూర్ల ఎల్లారెడ్డి, నాయకులు నారాయణ, మల్లేశం, స్వామితో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.



గ్రామస్తులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న ఎస్ఐ కృష్ణ

'ప్రతిదాడులకు పాల్పడతాం'

సిద్దిపేటఎడ్యుకేషన్: దళితులపై దాడులు చేస్తే సహించేది లేదని, అవసరమైతే ప్రతిదాడులకు పాల్పడతామని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి మన్నె కుమార్ హెచ్చరించారు. బుధవారం స్థానిక ఎడ్లగురువారెడ్డి భవన్‌లో ఏర్పాటు చేసిన సంఘ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. దళిత మాజీ సర్పంచ్ శ్రీనివాస్, సంపత్‌పై డీసీసీబీ చైర్మెన్ చిట్టి దేవేందర్‌రెడ్డి, అతని అనుచరులు దాడికి పాల్పడటం సరికాదన్నారు. దాడిచేసిన వారిపై కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు సుధాకర్, రాజు, వర్మ, ప్రవీణ్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

5న మల్లన్న హుండీ లెక్కింపు

దుబ్బాక: తెలంగాణ రాష్ట్రంలోనే పుణ్యక్షేత్రమైన రేగులకుంట మల్లికార్జున స్వామి దేవాలయ హుండీ లెక్కింపు ఈ నెల 5న ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నట్టు ఈఓ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన దుబ్బాక విలేకరులతో మాట్లాడుతూ.. లెక్కింపునకు ధర్మకర్త మండలి సభ్యులు, ఆలయ సిబ్బంది, ప్రజాప్రతినిధులు హాజరు కావాలని కోరారు.

నిత్యం వంద మందికి ఉపాధి కల్పించాలి

ఈజీఎస్ పనులపై ఎఫ్ఏలకు డీఆర్‌డీఏ పీడీ సూచన

సిద్దిపేటటౌన్: జిల్లా వ్యాప్తంగా 400 గ్రామాల్లో ప్రతి గ్రామంలో రోజుకు కనీసం వంద మందికి ఉపాధి కల్పించేలా ఫీల్డ్ అసిస్టెంట్‌లు చర్యలు తీసుకోవాలని, గ్రామాల్లో పారిశుద్ధ్యం మెరుగుపర్చాలని డీఆర్‌డీఏ పీడీ స్వామిగౌడ్, డీపీఓ సురేష్‌బాబు అన్నారు. బుధవారం సిద్దిపేట కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరం నుంచి ఎంపీడీఓలు, ఏపీఓలు, ఈవోఆర్డీలు, పంచాయతీ సెక్రెటరీలు, ఫీల్డ్ అసిస్టెంట్, టెక్నికల్ అసిస్టెంట్‌లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉపాధి హామీ కార్యక్రమంలో భాగంగా కార్మికులకు పని కల్పనలో ఇప్పటి వరకు 65 శాతం పని కల్పించామని, ఇంకా 35 శాతం పని కల్పించాలన్నారు. గ్రామాల్లో నిర్మిస్తున్న వైకుంఠధామాలు, డంపింగ్ షెడ్స్, సాక్‌పిట్స్, క్లీన్ అండ్ గ్రీన్, మరుగుదొడ్ల నిర్మాణాల వాడకం, గ్రామ పంచాయతీల ఎన్నికలు, గ్రామసభల నిర్వహణ, పన్ను వసూలు, అభివృద్ధి నిధులు, లేబర్ రిపోర్టు, బడ్జెట్ వినియోగం, పెండిగ్ మస్టర్ రోల్స్, సమాచార బోర్డులు, పనిప్రదేశంలో ఉంచే వివరాలు, జియో ట్యాగింగ్, తెలంగాణకు హరితహారం కార్యక్రమం అమలు, వాచ్ అండ్ వార్డు తదితర అంశాలపై సమగ్రంగా చర్చించినట్టు డీపీఓ, డీఆర్‌డీఓ వివరించారు. కార్యక్రమంలో ఏపీడీ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్న డీపీఓ, డీఆర్‌డీఓ పీడీ

17న దేశవ్యాప్త సమ్మె

మెదక్ మున్సిపాలిటీ: ఈ నెల 17న దేశవ్యాప్త సమ్మెలో కేంద్ర ప్రభుత్వ పథకాల్లో పని చేస్తున్న స్కీం వర్కర్లు పాల్గొంటారని, సంబంధిత జిల్లా అధికారులకు సమ్మె నోటీసులు ఇచ్చామని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నర్సమ్మ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. అంగన్‌వాడీలు, ఆశవర్కర్లు, మధ్యాహ్న భోజన కార్మికులు, కస్తూర్బా టీచర్స్, సెకండ్ ఏఎన్ఎంలు, యూరోపిఎన్ ఏఎన్ఎంలు, 104, 108, ఉద్యోగులు, బ్యాంకుమిత్రలు, సాక్షరభారతి, ఎఫ్ఏలు, ఐకేపీ వీఓఏలు తదితరులు పాల్గొంటారని తెలిపారు.

ఘనంగా సావిత్రీబాయి పూలే జయంతి

సిద్దిపేట ఎడ్యుకేషన్: మహిళా అక్షరాస్యతకు కృషిచేసిన సావిత్రీబాయి పూలే జయంతి బుధవారం జిల్లాలో ఘనంగా జరిగింది. సిద్దిపేటలోని వివిధ కళాశాలలు, పాఠశాలలతో పాటు పలు విద్యార్థి సంఘాలు, ఉపాధ్యాయ సంఘాలు, పార్టీల ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సామాజిక శాస్త్రాల విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌రెడ్డి, అధ్యాపకులు డాక్టర్ భవాని, హుస్సేన్, వైస్ ప్రిన్సిపాల్ రవికుమార్ తదితరులు మాట్లాడారు. రచన, అనురాధ, నిర్మల, మహేశ్వరి, వేణు, రామాచారి, ప్రభు, నవీన్, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ భాస్కర్‌రావు, డాక్టర్ సామసువర్ణాదేవి ప్రసంగించారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు వివిధ పోటీలను నిర్వహించి బహుమతులు అందించారు. బీసీ సంక్షేమ సంఘం నాయకులు పిడిశెట్టి రాజు అధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. అనంతరం కిలిమంజారో పర్వతాన్ని అధిరోహించిన ధర్మాజిపేట పాఠశాల పీఈటీ జ్యోతిని అభినందించారు. పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో సావిత్రీబాయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. జనవరి 3ను జాతీయ ఉపాధ్యాయ దినత్సోవంగా ప్రకటించాలని కలెక్టరేట్‌లో ఏఓ శ్రీనివాస్‌కు వితనిపత్రం ఇచ్చారు. సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కిషోర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు. ఎస్ఎఫ్ఐ అధ్వర్యంలో కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో సంఘం జిల్లా కార్యదర్శి తాటికొండ రవి, నాయకులు పాల్గొన్నారు. తెలంగాణ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రం తదితరులు పాల్గొన్నారు. సీపీఎం ఆధ్వర్యంలో స్థానిక కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు గోపాలస్వామి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



డిగ్రీ కళాశాలలో సావిత్రీబాయి చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న అధ్యాపకులు

పుత్ర కామేష్టి యాగం పూర్తి



యాగంలో పాల్గొన్న దంపతులు



సత్యవీర్ స్వామిజీ, యోగా సిద్ధిరాములు

నర్సాపూర్: నర్సాపూర్‌లోని సువిజ్ఞాన ఆశ్రమంలో బుధవారం వ్యవస్థాపకులు ఆచార్య సత్యవీర్ స్వామీజీ ఆధ్వర్యంలో పుత్ర కామేష్టి యాగం నిర్వహించారు. పుష్యమాసంలో పుష్యమీ నక్షత్రంనాడు ఈ యాగం చేస్తే, యాగంలో వాడే ఔషధాలు మంచి ఫలితాలను ఇస్తాయని ఆయ న పేర్కొన్నారు. అందుకే ఈ రోజు యాగం చేశామన్నా రు. ఇందులో 45 మంది దంపతులు పాల్గొన్నారని చె ప్పారు. అనంతరం వారికి యోగాసనా లు, ప్రాణా యామం తదితర అం శాలపై శిక్షణ ఇచ్చారు. యాగం నిర్వహణలో స్వామీజీతోపాటు, యోగా సిద్ధిరాములు పాల్గొన్నారు. ఇంకా వి వరాలు తెలుసుకోవా లనుకుంటున్నవారు 9248828666 నంబరులో సంప్రదించవచ్చని సూచించారు. యాగం మళ్లీ ఈ నెల 31న జరుగుతుందని స్వామీజీ వివరించారు.

డప్పు, చెప్పు వృత్తిదారులకు పింఛన్ ఇవ్వాలి



జేసీకి వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

మెదక్ మున్సిపాలిటీ: డప్పులు కొడుతూ, చెప్పులు కుడుతూ.. కులవృత్తిపై ఆధారపడి జీవిస్తున్న నిరుపేద మాదిగలకు రూ.2 వేల పింఛన్ ఇవ్వాలని తెలంగాణ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి లద్దనర్సింలు డిమాండ్ చేశారు. బుధవారం తెలంగాణ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జిల్లా జాయింట్ కలెక్టర్ జి.నగేష్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నర్సింలు మాట్లాడుతూ డప్పు కొడుతూ, చెప్పులు కుడుతూ ఎందరో నిరుపేద మాదిగలు కటిక దరిద్రాన్ని అనుభవిస్తున్నారని అన్నారు. వారికి నెలకు రూ.2 వేల పింఛన్ ఇచ్చి ఆదుకోవాలన్నారు. ఏళ్ల తరబడి చేస్తున్న ఎస్సీ వర్గీకరణకు వెంటనే పార్లమెంట్‌లో చట్టబద్ధత కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో నాయకులు ప్రభాకర్, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

జాగృతి జిల్లా అధ్యక్షురాలికి సన్మానం

మెదక్‌మున్సిపాలిటీ: తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షురాలు పట్లోళ్ల మల్లికను హైదరాబాద్‌లోని సుందరయ్య కళావిజ్ఞాన కేంద్రంలో బుధవారం ఘనంగా సన్మానించారు. సావిత్రీబాయి పూలె జయంతిని పురస్కరించుకొని సుందరయ్య కళావిజ్ఞాన కేంద్రంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు సమాజ సేవ చేసే మహిళలను సన్మానించారు. మహిళా చైతన్యానికి కృషి చేస్తున్న జాగృతి జిల్లా అధ్యక్షురాలు పట్లోళ్ల మల్లిక సేవలను గుర్తించి సావిత్రీబాయి పూలె అసోసియేషన్ అధ్యక్షురాలు బెల్లం మాధవి ఘనంగా సన్మానించారు.

నకిలీ ఎరువులు అమ్ముతున్నారంటూ ఆగ్రహం

పాపన్నపేట(మెదక్): పాపన్నపేట మండలం మిన్‌పూర్ గ్రామంలో నకిలీ ఎరువులు అమ్ముతున్నారంటూ బుధవారం రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కొందరు గ్రామంలోకి వచ్చి బయోఫర్టిలైజర్ పేరిట రూ.999కు ఒక బ్యాగు అమ్మారని, గత డిసెంబర్ 25న కొందరు రైతులు బయోఫర్టిలైజర్ సంచులు కొనుగోలు చేసి పొలంలో చల్లగా.. ఆశించిన ఫలితాలు ఇవ్వలేదని ఆరోపించారు. ఫర్టిలైజర్ అమ్మేందుకు అనుమతి పత్రాలు చూపాలంటూ డిమాండ్ చేశారు. అవి తమ యజమాని వద్ద హైదరాబాద్‌లో ఉన్నాయంటూ సిబ్బంది చెప్పారు. అనుమానించిన రైతుల పోలీసులకు ఫిర్యాదు చేశారు. సంఘటనా స్థలికి వచ్చిన ఏఎస్సైలు నర్సింలు, మల్లేశం యజమానులను మెదక్‌లోని కమర్శియల్ టాక్స్ అధికారి వద్దకు పంపారు.

గ్రంథాలయాల అభివృద్ధిపై సీఎం శ్రద్ధ

- జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి
- ములుగు శాఖా గ్రంథాలయ సందర్శన



ములుగు గ్రంథాలయంలో పుస్తకాలను పరిశీలిస్తున్న ప్రభాకర్‌రెడ్డి

ములుగు(గజ్వేల్): గ్రంథాలయాల అభివృద్ధికి సీఎం కేసీఆర్ ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ లక్కిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. బుధవారం ములుగు శాఖ గ్రంథాలయాన్ని సందర్శించిన ఆయన సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 21 గ్రంథాలయాలు పనిచేస్తుండగా అందులో 17 శాఖా, 4 గ్రామీణ గ్రంథాలయాలున్నట్లు తెలిపారు. జిల్లాలోని 14 గ్రంథాలయాలకు సొంత భవనాలుండగా, మిగతా వాటికి సొంత భవనాల నిర్మాణాల కోసం నిధుల మంజూరుకు ప్రతిపాదనలు పంపామన్నారు. అన్ని గ్రంథాలయాల్లో పాఠకులకు కావలసిన పుస్తకాలు అందుబాటులోకి తెచ్చేందుకు, ఫర్నిఛర్ కొరత లేకుండా చూసేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో జగదేవ్‌పూర్ మండల జెడ్పీటీసీ సభ్యుడు రామచంద్రం, ములుగు ఎంపీటీసీ సభ్యుడు కిష్టయ్య, సర్పంచ్‌లు కైలాసం, సుధాకర్‌రెడ్డి, లైబ్రేరియన్ సబిత, జగదేవ్‌పూర్ మండల టీఆర్ఎస్ అధ్యక్షుడు రంగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పాలిటెక్నిక్ విద్యార్థులకు బస్సు సౌకర్యం



సాంబశివరావు, ఆర్టీసీ, డిపో మేనేజర్

హుస్నాబాద్‌రూరల్: స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు బస్ సౌకర్యం లేక నిత్యం 6 కి.మీ దూరం 'నడక'యాతనపడుతున్న తీరుపై 'సాక్షి'లో బుధవారం 'తీరని వెతలు' శీర్షికన ప్రచురితమైన కథనానికి ఆర్టీసీ అధికారులు స్పందించారు. హుస్నాబాద్ ఆర్టీసీ డీఎం సాంబశివరావు ఆధ్వర్యంలో అధికారులు కళాశాలకు వెళ్లారు. కళాశాల సమయాలను తెలుసుకున్నారు. విద్యార్థుల నడక కష్టాలను తీర్చేందుకు గురువారం నుంచి బస్సు సౌకర్యం ఏర్పాటు చేస్తున్నట్లు డీఎం సాంబశివరావు తెలిపారు. హుస్నాబాద్ అంబేడ్కర్ చౌరస్తాలో ఉదయం 8.40 గంటలకు బస్సు ఉంటుందని, విద్యార్థులు సమయానికి వచ్చి దానిలో వెళ్లవచ్చని చెప్పారు. సాయంత్రం 5.40 గంటలకు కిషన్‌నగర్‌కు బస్సు వస్తుందని చెప్పారు. విద్యార్థులు బస్సు సౌకర్యం వినియోగించుకోవాలన్నారు.

ఎల్లాయపల్లి పెద్దగండి చెరువుకు మహర్దశ

- రూ. 1.12 కోట్లు మంజూరు
- మంత్రి హరీశ్‌రావు

చిన్నకోడూరు(సిద్దిపేట): ఎన్నో ఏళ్లుగా అభివృద్ధికి నోచుకోని ఎల్లాయపల్లి గ్రామ శివారులోని పెద్దగండి చెరువు దశ తిరిగింది. చెరువు మరమ్మతులు చేపట్టడంతో మహర్దశ పట్టనుంది. మిషన్ కాకతీయ 4వ విడతలో పెద్ద గండి చెరువు అభివృద్ధికి రూ. 1.12 కోట్లు మంజూరైనట్లు రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి హరీశ్‌రావు తెలిపారు. బుధవారం ఆయన ఫోన్‌లో మాట్లాడుతూ గతంలో పెద్ద గండి చెరువు చూస్తే ఇది చెరువేనా అనే అనుమానాలు వ్యక్తమయ్యేయని, అలాంటి చెరువు అభివృద్ధికి నోచుకోనుందన్నారు. ఈ నిధులతో 5 మీటర్ల కట్ట వెడల్పు, అలుగు కింద భాగంలో వంతెన నిర్మాణం, కట్టలోపలి భాగంలో రాతి తెట్టె కట్టకం, సాగు నీటి కాల్వల నిర్మాణం చేపట్టనున్నామన్నారు. ఈ చెరువు కింద 250 ఎకరాల ఆయకట్టు ఉందని, చెరువు అభివృద్ధి చెందడంతో ఆయకట్టు ప్రాంతంలో ఉన్న పొలాలకు నీరు చేరడంతోపాటు భూగర్భ జలా లు పెరిగే అవకాశం ఉంటుందన్నారు.. పెద్దగండి చెరువు అభివృద్ధి పనులకు టెండర్ల ప్రక్రియ పూర్తి చేసి త్వరలోనే పనులు ప్రారంభించనున్నారు.

రైతుల్లో ఆనందం

ఎన్నో ఏళ్లుగా అభివృద్ధికి నోచుకోని బీడు భూములు పెద్దగండి చెరువు మరమ్మతులు చేపడితే సస్యశ్యామలమవుతాయని రైతులు సంతోషపడుతున్నారు. భూగర్భ జలాలు వృద్ధి చెందుతాయంటున్నారు. చెరువు మరమ్మతుకు నిధులు మంజూరు చేసిన మంత్రి హరీశ్‌రావుకు గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఎంపీపీ కూర మాణిక్యరెడ్డి, జెడ్పీటీసీ కమల రామచంద్రంలు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

ఇందిరా క్రాంతి ప్రగతి పథం

- రబీలో 70 వేల క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు
- రైతులకు రూ.11.19 కోట్ల చెల్లింపు
- శ్రీనిధి ద్వారా మహిళా రుణాలకు రాష్ట్ర స్థాయిలో గుర్తింపు
- మంత్రి జూపల్లి కృష్ణారావు, కలెక్టర్ వెంకట్రామిరెడ్డిల ప్రశంసలు
- స్వశక్తి గ్రూపు మహిళలకు బ్యాంక్ లింకేజీ రుణాలు



మంత్రి జూపల్లి కృష్ణారావు చేతుల మీదుగా ప్రశంసాపత్రాన్ని అందుకుంటున్న ఏపీఎం తిరుపతిగౌడ్ (ఫైల్)

కోహెడ(హుస్నాబాద్): కోహెడ ఇందిరా క్రాంతి పథం స్వశక్తి మహిళా గ్రూపు సభ్యులు రైతుల ఆర్థికాభివృద్ధిలో ఆదర్శంగా నిలుస్తున్నారు. మండల వ్యాప్తంగా 7 ఐకేపీ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రభుత్వ మద్దతు ధర కల్పనలో దోహదపడ్డారు. స్వశక్తి మహిళలకు బ్యాంక్ లింకేజీ ద్వారా రుణాలను మంజూరు చేస్తూ వారి ఆర్థికాభివృద్ధికి సహకరిస్తూ ప్రగతిని సాధిస్తోంది ఇందిరా కాంత్రి పథం స్వశక్తి మహిళా గ్రూపు.

శ్రీనిధిలో రూ.20.89 కోట్ల రుణాలు

శ్రీ నిధి ద్వారా 4588 మంది సభ్యుల కార్యనిర్వహణలో రూ.20.89 కోట్లు రుణాలు సమకూర్చి వారి ఆర్థికాభివృద్ధికి దోహదపడుతోంది. జిల్లా వ్యాప్తంగా శ్రీ నిధి నిర్వహణలో రాష్ట్రంలో ప్రత్యేక గుర్తింపును పొందింది. ఈ క్రమంలో మంత్రి జూపల్లి కృష్ణారావు చేతుల మీదుగా ఐకేపీ ఏపీఎం తిరుపతిగౌడ్ ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు.

ధాన్యం కొనుగోలులో ప్రత్యేక గుర్తింపు..

కోహెడ ఇందిరా క్రాంతి పథం ద్వారా మండలవ్యాప్తంగా రబీ, ఖరీఫ్‌లలో శనిగరం, కోహెడ, తంగళ్లపల్లి, కూరెల్ల, బస్వాపూర్ తదితర గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారు. వాటి ద్వారా వచ్చిన ఆదాయాన్ని గ్రామైక్య సంఘాలకు జమచేసి వారి ఆర్థికాభివృద్ధికి సహకరిస్తోంది ఈ గ్రూపు. గత ఖరీఫ్, రబీలో సిద్దిపేట జిల్లాలో అధిక ధాన్యాన్ని సేకరించి మంత్రి హరీష్‌రావు, కలెక్టర్ వెంకట్రామిరెడ్డిలతో ప్రశంసలు పొందింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 749 మంది రైతుల వద్ద 70వేల క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేసి.. 11.19కోట్ల డబ్బులు చెల్లించారు.

189 మందికి రూ. 7.73 కోట్ల రుణాలు

గత ఆర్థిక సంవత్సరం మండలంలోని 34 గ్రామైక్య సంఘాల్లోని 189మంది మహిళలకు బ్యాంక్ లింకేజీ ద్వారా రూ.7.73కోట్లు రుణాలు మంజూరు ఇప్పించారు. ఇందులోని 10,140 మంది మహిళలకు రుణాలు అందించేందుకు ఐకేపీ సిబ్బంది కృషి చేస్తున్నారు. అలాగే సుమారు 500 మంది వృద్ధులకు అభయహస్తం పింఛన్ల మంజూరులో సిబ్బంది కృషి చేస్తున్నారు.



కూరెల్లలో మహిళా గ్రూపు సభ్యులకు అవగాహన కల్పిస్తున్న ఏపీఎం

21 గ్రామాల్లో మహిళా సమాఖ్య భవనాలు..

మండలంలోని 21 గ్రామాల్లో మహిళ సమాఖ్య భవనాలు నిర్మాణంలో ఉన్నాయి. ఎంపీ వినోద్‌కుమార్, మంత్రి హరీష్‌రావు, ఎమ్మెల్యే సతీశ్‌కుమార్‌ల నిధుల నుంచి రూ.4లక్షలు చొప్పున ప్రతీ భవనం నిర్మాణానికి రూ.12లక్షలు మొత్తం రూ. 2.52కోట్లు మంజూరయ్యాయి.

సమష్టి కృషితో ముందుకు వెళ్తున్నాం



ప్రభుత్వ ప్రోత్సాహంతో స్థానిక ప్రజాప్రతినిధులు, సిబ్బంది సమష్టి కృషితో ఐకేపీని ముందుకు తీసుకెళ్తున్నాం. మహిళా గ్రూపు సభ్యులకు బ్యాంక్ లింకేజీ రుణాలు అందిస్తూ వారి ఆర్థికాభివృద్ధికి కృషి చేస్తున్నాం. రైతుల కోసం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి.. ప్రభుత్వ మద్దతు ధరను కల్పిస్తున్నాం.

– తిరుపతిగౌడ్, ఐకేపీ ఏపీఎం కోహెడ

బ్యాంకులో తక్కువ వడ్డీతో అప్పులు ఇత్తుండ్రు..



గ్రూపు సభ్యులకు తక్కువ వడ్డీతో బ్యాంకుల అప్పులు ఇత్తుండ్రు.. డబ్బులను ఇంటి ఖర్చులకు పెట్టుకుంటున్నం. నెలకు తప్పకుండా అప్పులను జమ చేసి బ్యాంక్‌ల కడుతున్నం. మాకు ఎలాంటి బాధలేదు. చాలా సంతోషంగా ఉన్నది.

– ముంజ జయంతి, మహిళా గ్రూపు సభ్యురాలు, కోహెడ

దేవేందర్‌పై అట్రాసిటీ కేసు

ప్రజాసంఘాల డిమాండ్



ధర్నా నిర్వహిస్తున్న ప్రజాసంఘాల నాయకులు

సిద్దిపేటటౌన్: కొండపాక మండల కేంద్రానికి చెందిన దళిత ప్రజాప్రతినిధులు బర్రె శ్రీనివాస్, ఆరుట్ల సంపత్‌లను కులం పేరుతో దూషించడమే కాకుండా విచక్షణా రహితంగా దాడి చేసిన డీసీసీబీ చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కింద కేసు నమోదు చేయాలని దళిత ప్రజాసంఘాలు డిమాండ్ చేశాయి. బుధవారం సిద్దిపేట కలెక్టర్ కార్యాలయం ఎదుట ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులో చిట్టి దేవేందర్‌రెడ్డిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. దేవేందర్‌రెడ్డి వల్ల శ్రీనివాస్, సంపత్ కుటుంబాలకు ప్రాణభయం ఉందని, వారికి రక్షణ కల్పించాలని కోరారు. అలాగే వెంటనే చిట్టి దేవేందర్‌రెడ్డిని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వివిధ ప్రజాసంఘాల నాయకులు బాబు, కరికె శ్రీనివాస్, గ్యాదరి జగన్, యాదగిరి, ఖమ్మంపల్లి యాదగిరి, జంగిటి శ్రీనివాస్, ఎల్లేశ్, దేవయ్య, రమణ, శ్రీనివాస్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

పాలకుల కళ్లు తెరిపిద్దాం

టీమాస్ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యుడు ప్రసాద్



మాట్లాడుతున్న ప్రసాద్

దుబ్బాకటౌన్: రాష్ట్రంలో ప్రజా ఉద్యమాలను బలంగా నిర్మించి పాలకుల కళ్లు తెరిపిద్దామని టీ మాస్ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యుడు బి. ప్రసాద్ అన్నారు. బుధవారం దుబ్బాక మండల స్థాయి టీమాస్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా సమస్యలను ఎజెండా పైకి తెచ్చి సమస్యలను పరిష్కరించే దిశగా ఉమ్మడి ఉద్యమాలను చేపడదామన్నారు. ఇప్పటి వరకు ప్రజా సంఘాలు, సామాజిక సంఘాలు ఎవరికి వారే పోరాటాలు చేస్తున్నారని, నేడు టీమాస్ ఆధ్వర్యంలో ఉమ్మడి ఉద్యమాలను చేపట్టాలన్నారు. ప్రజా సమస్యలను గుర్తించడానికి గ్రామాల్లో టీమాస్ సంఘాలు సర్వేలు చేసి సమస్యలపై ఈ నెల 11 నుంచి మండలాధికారులకు వినతి పత్రాలు ఇవ్వాలని, 16 నుంచి నాలుగు రోజులు మండల కేంద్రాల్లో నిరాహార దీక్షలు చేయాలని, 22న జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ధర్నా చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. దేశంలో దళితులపై రోజు రోజుకూ దాడులు పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఏటా కోటి ఉద్యోగాలన్న నరేంద్ర మోదీ ఉన్న ఉద్యోగాలను, ఉపాధిని ఊడకొడుతున్నాడని ఆరోపించారు. రాష్ట్రంలో దొరల పాలన కొనసాగుతోందని, ప్రజల ఆశయాలు, ఆకాంక్షలకు భిన్నంగా పాలన నడుస్తోందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో టీమాస్ సభ్యులు గోపాల స్వామి, గొడ్డుబర్ల భాస్కర్, కమ్మరి రామకృష్ణ, చంద్రారెడ్డి, సాధిక్, ప్రశాంత్, యాదగిరి, మహేందర్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

వెండితెర



సిద్దిపేటలో..

హలో
వెంకటేశ్వరా కళామందిర్
11.15, 2.15, 6.00,9.00.

ఎంసీఏ
శ్రీనివాస్ డీలక్స్
11.15, 2.15, 6.00,9.00

2 కంట్రీస్
బాలాజీ డీలక్స్ 11.00, 2.00, 6.00, 9.15.

ఎంసీఏ
సీతారామాంజనేయ

షటిల్ బ్యాట్, నెట్ పంపిణీ

బెజ్జంకి(సిద్దిపేట): మండలంలోని చిలాపూర్ గ్రామానికి చెందిన శాలివాహన, జీపీ యూత్ సభ్యులకు ఆదే గ్రామానికి చెందిన టీఆర్ఎస్ యూత్ నాయకుడు రావుల రాజు బుధవారం షటిల్ బ్యాట్లు, నెట్ పంపిణీ చేశారు. ఈ కార్య క్రమంలో పంతం శ్రీనివాస్, కొంకటి రాములు, పర్శరాములు, కోటి, నర్సయ్య, మహేష్, శ్రీధర్, శేఖర్, బుగ్గయ్య, క్రిష్ణ, తదిత రులు పాల్గొన్నారు.

వైద్య శిబిరానికి స్పందన

సిద్దిపేటరూరల్: గ్రామ పంచాయతీ ఆధ్వ ర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి భారీ స్పందన లభించిందని సర్పంచ్ రాజమ ణిరంగాగౌడ్ తెలిపారు. బుధవారం మండల పరిధిలోని నారాయణరావుపేటలో గ్రామ పంచాయతీ, మాక్స్‌క్యూర్ హాస్పిటల్ వారి సంయుక్త ఆధ్వర్యంలో వైద్యశిబిరాన్ని నిర్వ హించారు. మెత్తం 300 వరకు ప్రజలు హాజర య్యారని తెలిపారు. కార్యక్రమంలో ఉపస ర్పంచ్ పూసాల కిషన్, ఎంపీటీసీ మునిగెల కిష్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఇవేం చేష్టలు?



సిద్దిపేట పట్టణంలోని కోమటి చెరువు ట్యాంక్‌బండ్‌పై కోతుల బెడదనుంచి సందర్శకులకు ఉపశమనం కోసం మున్సిపల్ అధికారులు కొండెంగను ఏర్పాటుచేశారు. నిత్యం ట్యాంక్‌బండ్‌పై ఉన్న చెట్టుకు గొలుసు కట్టి ఉంచే వారు. కొంత మంది సందర్శకులు వెకిలి చేష్టలతో కొండెంగను ఇబ్బందులకు గురి చేస్తుండంతో అధికారులు దానిని బోన్‌లో ఉంచారు. అయినా కొంత మంది యువకులు, చిన్నపిల్లలు దాని ఆటపట్టిస్తూనే ఉన్నారు.

ఫొటోలు: స్టాఫ్ ఫొటోగ్రాఫర్, సిద్దిపేట

సావిత్రీబాయి సేవలు అజరామరం

కొమురవెల్లి(సిద్దిపేట)/ చిన్నకోడూరు(సిద్దిపేట)/చేర్యాల(సిద్దిపేట)/నంగునూరు(సిద్దిపేట): బుధవారం సావిత్రీబాయి పూలే 187వ జయంతిని పురస్కరించుకొని నియోజకవర్గంలోని అన్ని మండలలో సావిత్రీబాయికి నివాళులు అర్పించారు. ఆమే చేసిన సేవలను కొనియాడారు.



కొమురవెల్లి: ఐనాపూరు ఎంపీపీఎస్ పాఠశాలలో ఉపాధ్యాయురాలను సన్మానిస్తున్న దృశ్యం



చిన్నకోడూరులో ...

గీతకార్మికుడికి పరామర్శ

కొమురవెల్లి(సిద్దిపేట): కొమురవెల్లి మండలంలోని మరిముచ్చాలలో గత నెల 28న తాటి చెట్టుపై నుంచి పడి గాయపడిన పుల్లం తిరుపతిని గౌడ సంఘం నాయకులు పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు ముత్యం నర్సింహులు, గౌడ సంఘం మండల అధ్యక్షులు మెరుగు క్రిష్ణా, నాయ కులు పాల్గొన్నారు.

ఉద్యమకారులకు సముచిత స్థానం

చేర్యాల(సిద్దిపేట): తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంలో టీఆర్ ఎస్ ప్రభుత్వం ఉద్యమకారులకు సముచిత స్థానం కల్పిస్తుందని టీఆర్ఎస్వీ మండల అధ్యక్షుడు మంగోలు చంటి అన్నారు. బుధవారం మండలానికి చెందిన పలు వురు టీఆర్ఎస్వీ నాయకులు రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమీషన్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఆయన వెంట నాయకులు ఏర్పుల మహేష్, అజయ్, రాజశేఖర్, తదితరులు ఉన్నారు.

సిద్దిపేటజోన్: ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా శ్రీనివాస్ నియామకం హర్షణీయమని టీఆర్ఎస్వీ జిల్లా నాయ కులు పేర్కొన్నారు. బుధవారం సిద్దిపేటలో మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమన్వయకర్త మేరుగు మహేష్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

మంద కృష్ణను విడుదల చేయాలి

చేర్యాల(సిద్దిపేట): ఎస్సీ రిజర్వేషన్ కోరుతూ చేపట్టిన దీక్షకు అనుమతి ఇవ్వాలని వెళ్లిన మంద కృష్ణను అరెస్టు చేసి నిర్భందించడం అప్రజాస్వామికమని ఎమ్మార్పీస్ జిల్లా నాయకుడు మల్లిగారి యాదగిరి అన్నారు. వెంటనే విడుదల చేయాలంటూ తహసీల్దార్ అరుణకు మండల అద్యక్షుడు దర్శనం వెంకన్నతో కలిసి మెమోరాండం సమ ర్పించారు. కార్యక్రమంలో నాయకులు సనవాల ప్రసాద్, నవజీవన్, ఐలయ్య, తదితరులు పాల్గొన్నారు.

పట్టణంలో సమస్యల పరిశీలన

సిద్దిపేటజోన్: స్థానిక 8వ వార్డులో బుధవారం మున్సిపల్ చైర్మన్ రాజనర్సు, కమిషనర్ శ్రీనివాసరెడ్డిలు పర్య టించారు. ఈ సందర్భంగా వార్డులో నెలకొన్న సమస్య లను పరిశీలించారు. వేంటనే వాటిని పరిష్కరించాలని అదేశించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నర్సయ్య, డీఈ లక్ష్మణ్, ఎఈలు రంజీత్, యాదగిరి, ఎస్సై సత్యనా రాయణ తదితరులు ఉన్నారు.

ఎస్సీ వర్గీకరణ బిల్లుకు సహకరించాలి

సిద్దిపేటటౌన్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ వర్గీకరణ బిల్లుకు సహకరించి న్యాయం చేయాలని ఎంఆర్‌పీఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధి కార ప్రతినిధి గుర్రాల శ్రీనివాస్ మాట్లాడారు. కార్యక్ర మంలో రాష్ట్ర కార్యదర్శి డప్పు శివరాజ్, జిల్లా అధికార ప్రతినిధి రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

నిరంతర విద్యుత్ సరఫరా ఘనత కేంద్రానిదే

నంగునూరు(సిద్దిపేట): దేశవ్యాప్తంగా 19 రాష్ట్రాల్లో 24 గంటల పాటు కరెంటు ఇస్తున్న ఘనత బిజేపీ ప్రభుత్వా నిదే అని బీజేపీ మండలపార్టీ అధ్యక్షుడు తిరుపతిరావు అన్నారు. బుధవారం నంగునూరులో విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణలో వ్యవసాయానికి నిరంతరా యంగా విద్యుత్ అందిస్తున్నామని టీఆర్ఎస్ పార్టీ గొప్పలు చెప్పుడకోవడం సరికాదన్నారు.ఈ కార్యక్ర మంలో నాయకులు మహిపాల్‌రెడ్డి, రాజుగౌడ్, రాజమౌళి, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

గౌడ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

కొమురవెల్లి(సిద్దిపేట): గౌడ సంఘం ఆధ్వర్యంలో 2018 క్యాలెండర్, డైరీని మాజీ ఎమ్మెల్సీ నాగపూరి రాజలింగం ఆవిష్కరించారు. కొమురవెల్లి శ్రీమల్లికార్జునస్వామి ఆల యంలో గౌడ సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ నాగపూరి రాజలింగం మాట్లాడారు. కార్యక్ర మంలో జిల్లా కన్వీనర్ ముత్యం నర్సింహులు, గౌరవ అధ్యక్షులు భిక్షపతి, క్రిష్ణా, తదితరులు పాల్గొన్నారు.

తాగు నీటిని వృథా చేయొద్దు

నంగునూరు(సిద్దిపేట): మిషన్ భగీరథ పథకం ద్వారా సరఫరా అయ్యే తాగు నీరు వృథా చేయొద్దని జెడ్పీవైస్ చెర్మన్ రాగుల సారయ్య అన్నారు. పాలమాకులలో గ్రామ సభభలో సారయ్య మాట్లాడుతూ మిషన్ భభగీరథ పథ కంలో భాగంగా ప్రతి ఇంటికి తాగునీరు సరఫరా చేస్తున్నా మన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ రవీందర్‌రెడ్డి, ఎంపీ టీసీ సభ్యుడు శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

Zone Guide

నేడు గోదా రంగనాథస్వామి కల్యాణం

నంగునూరు(సిద్దిపేట): పాలమాకులలోని వేంకటేశ్వరాల యంలో గురువారం గోదా రంగనాధస్వామి కల్యాణం నిర్వ హిస్తామని ఆలయకమిటీ చైర్మన్ కస్తూరి కాశినాథం తెలిపారు. సిద్దిపేటలోని వికాస తరంగిణి సభ్యులచే ఉదయం 11 గంటలకు గోదా కళ్యాణం జరిపిస్తామన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొవాలని ఆయన కోరారు.

ప్రజాహిత కార్యక్రమాలకు ప్రాధాన్యత

బెజ్జంకి(సిద్దిపేట): రాష్ట్ర ప్రభుత్వం ప్రజాహితం కోరి సంక్షేమ, అభివృద్ధి పథకాలను అమలు చేస్తున్నట్లు ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పేర్కొన్నారు. మండలంలోని గూడెంలో బుధవారం శ్మశాన వాటిక, వీఓ భవనాల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ శరత్‌రావు, ఎంపీపీ ఒగ్గు దామోదర్, ఎంపీడీఓ శ్రీనివాస్, ఏఎంసీ చైర్మెన్ శ్రీనివాస్‌రెడ్డి, ఏపీఎం సుధా కర్, సర్పంచ్ లక్ష్మారెడ్డి, నాయకులు శ్రీనివాస్‌గుప్త, రామక్రిష్ణా రెడ్డి, వీఓ సుజాత తదితరులు పాల్గొన్నారు.

టీఆర్ఎస్‌లో చేరికలు

బెజ్జంకి(సిద్దిపేట): మండలంలోని గూడెం గ్రామానికి చెందిన పలువురు కార్యకర్తలు బుధవారం మానకొండూర్ ఎమ్మెల్యే రస మయి బాలకిషన్ సమక్షంలో టీఆర్ఎస్‌లో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జడ్పీ టీసీ సభ్యుడు శరత్‌రావు, ఎంపీపీ ఒగ్గు దామోదర్, ఏఎంసీ చైర్మెన్ శ్రీనివాస్‌రెడ్డి, మండల పార్టీ అద్యక్షుడు రామక్రిష్ణారెడ్డి, శ్రీనివాస్‌గుప్త, నాయకులు పాల్గొన్నారు.

దళితులపై దాడులు చేస్తే ఊరుకోం

నంగునూరు(సిద్దిపేట): అగ్రవర్ణాల వారు కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాల అండతో దళితులపై దాడులకు పాల్పడుతున్నారని కాంగ్రె స్ పార్టీ మండల అద్యక్షుడు దేవులపల్లి యాదగిరి ఆరోపించారు. నంగునూరులో విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణతో పాటు బీజేపీ పాలిత రాష్టాల్లో దళితులపై దాడులు పెరిగాయన్నారు.. దళితుల అభ్యున్నతికి కృషి చేస్తున్నామని చెబుతూనే అనగారిన ప్రజలను అనగదొక్కాలను చూస్తున్నారన్నారు. నాయకులు శ్రీనివాస్, యాదగిరి, సంపత్‌కుమార్, కిషన్, రాజు పాల్గొన్నారు.

బక్రిచెప్యాలలో మాక్ పోలింగ్

సిద్దిపేటఅర్బన్: మండలంలోని బక్రిచెప్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సాంఘికశాస్త్ర విభాగం ఆధ్వ్యంలో బుధ వారం మాక్ పోలింగ్ నిర్వహించారు. ప్రధానోపాధ్యాయలు నరేందర్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ

రాజేశం

అంశం: భూ రికార్డుల ప్రక్షాళన

ఆర్ఐ, సిద్దిపేట అర్బన్



సిద్దిపేటఅర్బన్:

సాక్షి: మండలంలో భూ రికార్డుల ప్రక్షాళన ఎంత వరకు పూర్తయింది?

అధికారి: మండలంలోని అన్ని గ్రామాల్లో రికార్డుల ప్రక్షాళన కార్య క్రమాలను నిర్వహించాం.

సాక్షి: కొన్ని గ్రామాల్లోని రికార్డుల్లో సమస్యలున్నట్లు తెలుస్తోంది?

అధికారి: ఏదైనా గ్రామంలో భూ సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలి.

సాక్షి: సదస్సులు పూర్తి చేశారు కాదా? సమస్యలుంటే ఏలా?

అధికారి: కొన్ని గ్రామాల్లో సమస్యలున్నాయి. అలాంటి వాటిని పరిశీలిస్తున్నాం. ఇంకా ఏవరైనా భూ సమస్యలుంటే వెంటనే తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలి.

సాక్షి: రికార్డులను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నారా?

అధికారి: మొదటి విడతలో స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించి, వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నాం.

‘ఉమ్మెత్త’ను జంతువులు ఎందుకు తినవు?



పి. నీలకంఠయ్య
స్కూల్ అసిస్టెంట్




విసర్జన - వ్యర్థాల తొలగింపు వ్యవస్థ

సజీవుల మనుగడకు, వివిధ జీవక్రియల నిర్వహణకు శక్తి అవసరం. జీవులన్నీ జీవక్రియల నిర్వహణలో వివిధ రకాల పదార్థాలను ఉపయోగిస్తాయి. ఫలితంగా అనేక రకాల పదార్థాలు ఉత్పన్నమవుతాయి. వీటిలో హాని చేసే పదార్థాలను విసర్జించి, కొన్నింటిని వేరే రూపంలోకి మార్చుకుని నిల్వచేసుకుంటాయి. విసర్జన.. సజీవుల్లో జరిగే ఒక జీవక్రియ.

మన శరీరంలో ఉత్పన్నమయ్యే కార్బన్ డై ఆక్సైడ్, నత్రజని సంబంధిత వ్యర్థాలైన అమ్మోనియా, యూరియా, యూరికామ్లం, పైత్యరస వర్ణకాలు, అదనపు లవణాలు ఉంటాయి. కాబట్టి వీటిని శరీరం బయటికి విసర్జించాలి.

మానవ విసర్జక వ్యవస్థ

మానవుడిలో ఒక జత మూత్రపిండాలు, మూత్ర నాళాలు, మూత్రాశయం ఉంటాయి. మూత్రపిండం చిక్కుడుగింజ ఆకారంలో, ముదురు ఎరుపు రంగులో ఉంటుంది. ఉదర కుహరంలో పృష్టశరీర కుడ్యానికి మూత్రపిండాలు అతుక్కుని వెన్నెముకకు ఇరువైపులా అమరి ఉంటాయి.



విసర్జన వ్యవస్థ


మూత్రపిండంలో పుటాకారంగా ఉన్న లోపలితలం మధ్యలోని పల్లాన్ని ‘హైలస్’ అంటారు. దీనిద్వారా వృక్కధమని మూత్రపిండంలోకి, వృక్కసిర మూత్రనాళం వెలుపలికి వస్తాయి. అంతర్నిర్మాణంలో ముదురు గోధుమ వర్ణంలో ఉన్న వెలుపలి భాగాన్ని ‘వల్కలం’అని, లేత గోధుమ వర్ణంలో ఉన్న లోపలి భాగాన్ని ‘దవ్వ’ అని అంటారు. ప్రతీ మూత్రపిండంలో 1మిలియన్ కంటే ఎక్కువ నెఫ్రాన్‌లు ఉంటాయి.

ప్రతి నెఫ్రాన్‌లోనూ మాల్ఫీజియన్ దేహం, వృక్కనాళిక ఉంటాయి. మాల్ఫీజియన్ దేహంలో రక్తకేశనాళికలు గుచ్ఛంలా ఏర్పడి ఉంటాయి. దీన్ని ‘గ్లామెరూలస్’ అంటారు. గ్లామెరూలస్‌లో అధివాహి ధమనిక వ్యాసం.. అపవాహిధమనిక వ్యాసం కంటే ఎక్కువగా ఉంటాయి. దీంతో గుచ్ఛంలో పీడనం పెరిగి దానిలోని పదార్థాలు వడపోతకు గురవుతాయి. వృక్కనాళికలో సమీపస్థ సంవళితనాళం, హెన్లీశిక్యం, దూరస్థ సంవళిత నాళాలు ఉంటాయి. వృక్కనాళిక సంగ్రహణ నాళం ద్వారా చివరికి ద్రోణిలోకి తెరుచుకుంటుంది.

మూత్రం ఏర్పడే విధానం

మూత్రాశయంలో 700-800 మి.లీ. మూత్రం నిల్వ ఉంటుంది. మానవుడు రోజుకు సుమారు 1.6-1.8 లీటర్ల మూత్రాన్ని విసర్జిస్తాడు.

మూత్రం లేత పసుపురంగు ద్రవం. రక్తంలోని



మూత్రం తయారీ విధానం

హిమోగ్లోబిన్ విచ్ఛిన్నమైనప్పుడు ఏర్పడే యూరోక్రోమ్ అనే పదార్థం ఈ రంగుకు కారణం. అదే విధంగా మూత్రంలో 96శాతం నీరు, 2.5శాతం కర్బన పదార్థాలు (యూరియా, యూరిక్ ఆమ్లం, క్రియాటిన్ మొదలైనవి) ఉంటాయి.

మూత్రపిండాలు పనిచేయకపోవడం

వివిధ కారణాల వల్ల మూత్రపిండాలు పనిచేయడం ఆగిపోతే శరీరంలో నీరు, వ్యర్థ పదార్థాలు నిండిపోతాయి. ఈ దశను ‘యురేమియ’ అంటారు. ఫలితంగా కాళ్లు, చేతులు ఉబ్బుతాయి. దీనికి పరిష్కారంగా డయాలసిస్ యంత్రంతో రక్తాన్ని వడకడతారు. దీన్నే ‘హిమోడయాలసిస్’ అని అంటారు. ఈ సమస్య దీర్ఘకాలిక పరిష్కారం కోసం మూత్రపిండ మార్పిడి చేస్తారు. దాతల నుంచి అవయవాలను సేకరించి అమరుస్తారు. మానవుడిలో ఊపిరితిత్తులు, చర్మం, కాలేయం అనుబంధ విసర్జకాంగాలు.

మొక్కలు కూడా విసర్జనను జరుపుకొంటాయి. వీటిలో ప్రత్యేకమైన అవయవాలు లేవు. వ్యర్థాలు ఏర్పడే ప్రక్రియ మొక్కల్లో చాలా నెమ్మదిగా జరుగుతుంది. బాష్పోత్సేకం, బిందుస్రావం వ్యర్థాలను పండ్లల్లో రాఫైడ్‌లుగా నిల్వ చేసి మొక్కలు బయటికి పంపుతాయి. పిండిపదార్థాలు, ప్రొటీన్‌లు, కొవ్వులు అనేవి ప్రాథమిక జీవక్రియోత్పన్నాలు. ఆల్కలాయిడ్‌లు, టానిన్‌లు, రెసిన్‌లు, జిగురులు, లేటెక్స్ మొదలైనవి ద్వితీయ జీవక్రియోత్పన్నాలు. ఇవి ఆర్థిక ప్రాధాన్యం కలవి.

గుర్తుంచుకోవాల్సిన అంశాలు

1. మూత్రపిండ అంతర్నిర్మాణం
2. నెఫ్రాన్ నిర్మాణం
3. మూత్రం ఏర్పడే విధానం
4. హిమోడయాలసిస్
5. వివిధ జీవుల్లో విసర్జక వ్యవస్థ
6. ఆల్కలాయిడ్‌లు
7. మూత్రపిండం అధ్యయనం-ప్రయోగశాల కృత్యం

ముఖ్య ప్రశ్నలు-జవాబులు

1. మొక్కల్లో తయారయ్యే పదార్థాలను ప్రాథమిక జీవక్రియోత్పన్నాలు, ద్వితీయ జీవక్రియోత్పన్నాలుగా వర్గీకరిస్తారు. ఈ రెండింటికీ ఒక్కో ఉదాహరణ రాయండి.

జ. **ప్రాథమిక జీవక్రియోత్పన్నాలు.**
ఉదా: పిండిపదార్థాలు, మాంసకృత్తులు, కొవ్వులు.
ద్వితీయ జీవక్రియోత్పన్నాలు:
ఉదా: ఆల్కలాయిడ్‌లు, రెసిన్‌లు, టానిన్‌లు, జిగుర్లు, లేటెక్స్.

2. జంతువుల నుంచి రక్షించుకోవడానికి మొక్కలు అనుసరించే విధానాలను మీ గ్రామంలో ఉన్న రెండు మొక్కలను ఉదాహరణగా తీసుకుని వివరించండి.

జ. **ఉమ్మెత్త:** ఈ మొక్కలో ‘స్కోపాలమైన్’ అనే ఆల్కలాయిడ్ విషపూరితంగా ఉండటం వల్ల వీటిని జంతువులు తినవు.
అత్తిపత్తి: తాకిన వెంటనే ఇవి ముడుచుకుంటాయి. తమనుతాము రక్షించుకుంటాయి.

3. మానవ శరీరంలో మూత్రపిండం ఒక ముఖ్యమైన విసర్జకావయవం. మానవుడిలో విసర్జన క్రియను అదనపు విధిగా నిర్వహించే అవయవాలు, అవి విసర్జించే పదార్థాల పేర్లు రాయండి.

జ. ***అనుబంధ విసర్జకావయవాలు***
i) ***ఊపిరితిత్తులు:*** CO_2, నీటి ఆవిరి
ii) ***చర్మం:*** లవణాలు అధికంగా ఉన్న నీటిని చెమట రూపంలో విసర్జిస్తుంది
iii) ***కాలేయం:*** యూరోక్రోమ్, పైత్యరస వ్యర్థాలు
iv) ***పెద్దపేగు:*** కాల్షియం, మెగ్నీషియం, ఐరన్‌ల లవణాలు

4. మూత్రపిండాన్ని విచ్ఛిన్నం చేసి, అందులోని భాగాలను మీరు పరిశీలించారు కదా, అయితే ఈ ప్రయోగం ఎలా నిర్వహించాలో వివరించండి.

జ. మూత్రపిండం బాహ్య, అంతర లక్షణాలను తెలుసుకోవడానికి మూత్రపిండాన్ని విచ్ఛిన్నం చేసి కింది విధంగా పరిశీలించాను.


కావాల్సిన పదార్థాలు: మాంసం కొట్టులో సేకరించిన మేక లేదా గొర్రె మూత్రపిండం లేదా మూత్రపిండ త్రీడీ నమూనా, పదునైన బ్లేడ్, ట్రే, నీరు.


మూత్రపిండం నిలువుకోత

పరిశీలనా విధానం:
i) మేక లేదా గొర్రె మూత్రపిండాన్ని సేకరించి, రక్తమంతా పోయేలా నీటితో శుభ్రంగా కడిగాను.
ii) పూర్తిగా ఆరిన తర్వాత దాన్ని ఒక ట్రేలో ఉంచి జాగ్రత్తగా పరిశీలించి, నోట్‌బుక్‌లో పరిశీలనలు నమోదు చేశాను.
iii) ఒక పదునైన బ్లేడు లేదా స్కాల్‌పెల్ సాయంతో మూత్రపిండాన్ని నిలువుగా కట్ చేసి, అంతర్గత నిర్మాణాన్ని పరిశీలించాను.

ఫలితాలు:
i) మూత్రపిండాలు చిక్కుడుగింజ ఆకారంలో ఉన్నాయి.
ii) ముదురు ఎరుపు రంగులో ఉన్నాయి.
iii) మూత్రపిండంపై గ్రంథుల్లాంటి నిర్మాణాలు అతుక్కుని ఉన్నాయి.
iv) హైలస్ ద్వారా వృక్కధమని లోనికి ప్రవేశిస్తుంది. వృక్కసిర, మూత్రనాళం వెలుపలికి వస్తాయి.

5. విసర్జక వ్యవస్థలో నిర్మాణాత్మక, క్రియాత్మక ప్రమాణమని దేన్ని పేర్కొంటారు. దాని బొమ్మ గీసి భాగాలు గుర్తించండి. అభివాహి ధమనిక వ్యాసం, అపవాహి ధమనిక వ్యాసం కంటే ఎక్కువ ఉండటానికి కారణం ఏమిటి?



నెఫ్రాన్ నిర్మాణం

జ. విసర్జక వ్యవస్థలో నెఫ్రాన్‌ను నిర్మాణాత్మక, క్రియాత్మక ప్రమాణం అంటారు. అభివాహి ధమనిక వ్యాసం, అపవాహి ధమనిక వ్యాసం కంటే ఎక్కువ ఉండటానికి కారణం గ్లామెరూలస్‌లో పీడనం పెరిగి, దానిలోని పదార్థాలు వడపోతకు గురవుతాయి.

6. కింది చిత్రాల్లో ఉన్న జీవుల్లోని విసర్జక వ్యవస్థలను పట్టిక రూపంలో రాయండి


A


B


C


D

జ.

జీవిపేరు / వర్గం	విసర్జక వ్యవస్థ
ప్రోటోజోవా	కణం ఉపరితలం నుంచి వ్యాపనం ద్వారా
అనెలిడా	నెఫ్రీడియా
ఆర్థ్రోపొడ	హరిత గ్రంథులు, మాల్ఫీజియన్ నాళికలు
మానవుడు	మూత్రపిండాలు

‘పరభాష ద్వారా బోధన అంటే సోపానాలు లేని సౌధం’



డాక్టర్ పి.వి.సుబ్బారావు
సబ్జెక్టు నిపుణులు

తెలుగు మెథడాలజీ

తెలుగు స్కూల్ అసిస్టెంట్స్ (ఎస్ఏ), లాంగ్వేజ్ పండిట్స్ (ఎల్‌పీ)కి మెథడాలజీ (బోధనాశాస్త్రం) కీలకమైంది. పరీక్షలో ఎక్కువ మార్కులు సాధించాలంటే ప్రణాళికాబద్ధంగా చదవాలి. తెలుగు కంటెంట్ కంటే మెథడాలజీ కష్టమైన అంశం. ఈ సిలబస్‌లో ఆరు అధ్యాయాలు ఉన్నాయి. వాటిని ఏ విధంగా చదవాలి అనే అంశాన్ని విశ్లేషణాత్మకంగా పరిశీలిద్దాం.

1. భాష–వివిధ భావనలు

ఇది సుదీర్ఘమైన అధ్యాయం. దీనిలో అతి ముఖ్యమైన అంశం ప్రథమ భాషగా తెలుగు బోధనోద్దేశాలు, లక్ష్యాలు, స్పష్టీకరణలతోపాటు కనీస అభ్యసన స్థాయికి సంబంధించిన అంశాలు చదవాలి. ద్వితీయ భాషగా తెలుగును ఎలా బోధించాలో శ్రద్ధగా చదవాలి. ఈ అధ్యాయం నుంచి ఎక్కువ ప్రశ్నలు వచ్చే అవకాశం ఉంటుంది.

ఉదా: స్వతస్సిద్ధ వాదాన్ని ప్రతిపాదించిన భాషావేత్త ఎవరు?
1) యాస్కాచార్యుడు
2) మాక్స్ ముల్లర్
3) నోమ్ చామ్‌స్కీ 4) బి.ఎఫ్. స్కిన్నర్

సమాధానం: (3) నోమ్ చామ్‌స్కీ

ఉదా: తెలుగును ద్వితీయ భాషగా బోధిస్తున్నప్పుడు మొదట సాధించాల్సిన విలువలు ఏవి?
1) అగణిత విలువలు
2) హృదయ గత విలువలు
3) పరిమిత విలువలు
4) పరోక్ష విలువలు

సమాధానం: (3) పరిమిత విలువులు

2. భాషా నైపుణ్యాలు

ఈ అధ్యాయంలో వ్యక్తిత్వ వికాస సోపానాలైన శ్రవణం, భాషణం, పఠనం, లేఖనం అనే నాలుగు నైపుణ్యాలను శ్రద్ధగా చదవాలి. వీటి అంతర్గత సంబంధాలను ప్రత్యేకంగా పరిశీలించాలి. దీనిలో ‘భాషణం’లో భాగంగా వాగుత్పత్తి, వాగింద్రియ నిర్మాణం, వర్ణోచ్ఛారణ స్థానాలు (స్థాన-కరణ, ప్రయత్నాలు), వాటి నివారణోపాయాలను చదవాలి.

3. ప్రణాళిక రచన–పాఠ్యగ్రంథాలు

ఈ అధ్యాయాన్ని రెండు భాగాలుగా వర్గీకరించి చదవాలి. మొదటి భాగంలో ‘విద్యా ప్రణాళిక, మౌలిక విద్యా ప్రణాళిక, పాఠ్య విషయ ప్రణాళిక, వార్షిక ప్రణాళిక, యూనిట్ ప్రణాళికతో పాటు పాఠ్యభాగ పథకాన్ని చదవాలి. రెండో భాగంలో పాఠ్య పుస్తకాలైన ప్రధాన వాచకం, నిర్మాణ సూత్రాలు, పాఠ్య పుస్తకాల జాతీయీకరణ, ఉపవాచకం, కృషి పుస్తకం, (Workbook), ఆధ్యాత్మిక దర్శిని లాంటి అంశాలను శ్రద్ధతో అధ్యయనం చేయాలి. ఈ అధ్యాయం నుంచి పాఠ్యాంశాల అన్వయ ప్రశ్నలు అడిగే అవకాశం తక్కువగా ఉంటుంది.

టీఎస్‌పీఎస్సీ
టీఆర్‌టీ
ఎస్‌జీటీ - తెలుగు
ప్రత్యేకం

4. విద్యా సాంకేతిక శాస్త్రం–సహ పాఠ్య కార్యక్రమాలు

ఈ అధ్యాయాన్ని రెండు భాగాలుగా విభజించి చదవాలి. మొదటి భాగంలో బోధనోపకరణాల్లో రకాలైన శ్రవ్య, దృశ్యం, దృశ్య–శ్రవ్య బోధనోపకరణాలను పరిశీలనా దృష్టితో చదవాలి. కొన్నిసార్లు ఈ విభాగం నుంచి అత్యంత కఠినమైన ప్రశ్నలు అడుగుతుంటారు.

రెండో భాగమైన సహ పాఠ్య కార్యక్రమాల్లో భాగంగా భాషా క్రీడలు, వక్తృత్వం, ఉక్త రచన, వ్యాస రచన, పత్రిక నిర్వహణ, భాషా విహార యాత్రలు, సారస్వత సంఘాలు, గ్రంథాలు, పఠనాలయాలు, పరామర్శ గ్రంథాలు, మూల గ్రంథాలకు సంబంధించిన అంశాల గురించి స్థూలమైన అవగాహనతో చదవాలి.

5. సాహిత్య ప్రక్రియలు–బోధనా పద్ధతులు

ఇది మెథడాలజీ సిలబస్‌లో కీలకమైన అధ్యాయం. విస్తృతమైంది. ఎక్కువగా అన్వయ ప్రశ్నలకు అవకాశం ఉన్న అధ్యాయమిది. ఇందులో పద్య బోధన, గద్యబోధన, వ్యాకరణ బోధన, ఉపవాచక బోధన, కథా బోధన, నాటక బోధనలకు సంబంధించి క్షుణ్నంగా అధ్యయనం చేయాలి.

ఆధునిక ధోరణులైన క్రీడా, కిండర్ గార్టెన్, మాంటిస్సోరి, ప్రాజెక్టు, డాల్టన్, కృత్యాధార, నాటకీకరణ పద్ధతులను సూక్ష్మదృష్టితో చదవాలి. ఇందులో భాగంగా కార్యక్రమయుత బోధన, బృంద బోధన, సూక్ష్మ బోధనల గురించి అధ్యయనం చేయాలి. వీటిపై అన్వయాత్మక ప్రశ్నలు అడిగే అవకాశం ఉంది. ఈ అధ్యాయం నుంచి ఎక్కువ ప్రశ్నలు రావడానికి వీలుంది.

6. మూల్యాంకనం

ఒక పనిని పూర్తి చేసిన తర్వాత అది ఎంతమేరకు ఫలప్రదమైందో తెలుసుకునేందుకు దోహదపడే అంశం మూల్యాంకనం (Evaluation). ఇందులో నికష, పరీక్ష, పరిగణన, మదింపు, మూల్యాంకనం అనే భావనలు, వాటి తారతమ్యాల గురించి సూక్ష్మ దృష్టితో చదవాలి.

నిరంతర సమగ్ర మూల్యాంకనం (సీసీఈ)లో భాగంగా నిర్మాణాత్మక, సంగ్రహణాత్మక మూల్యాంకనాలను అధ్యయనం చేయాలి. వ్యాసరూప, లఘూత్తర, అతి లఘూత్తర, లక్ష్యాత్మక ప్రశ్నలపై దృష్టి సారించాలి.

పాటించాల్సిన సూచనలు

- ఆరు అధ్యాయాల సిలబస్‌లో 1, 5 అధ్యాయాలు కీలకమైనవి. వీటి నుంచి ఎక్కువ ప్రశ్నలు వచ్చే అవకాశం ఉంది.
- గత డీఎస్సీ, టెట్ ప్రశ్నాపత్రాల్లోని మెథడాలజీ ప్రశ్నలను చదవాలి.
- మెథడాలజీ నుంచి డీఎస్సీకి 32 ప్రశ్నలు వస్తాయి. వాటికి 16 మార్కులు. టెట్‌కు 6 ప్రశ్నలుంటాయి. వాటికి 6 మార్కులు. సిలబస్ దృష్టిలో పెట్టుకుని ప్రత్యేకించి నోట్స్ తయారు చేసుకోవాలి.
- తెలుగు అకాడమీ డీఎడ్, బీఎడ్ మెథడాలజీ గ్రంథాలు చదవాలి.
- కంటెంట్‌తో అనుసంధానం చేసుకుంటూ మెథడాలజీని చదవాలి.
- పాఠ్య పుస్తక నిర్మాణ సూత్రాలను చదివేటప్పుడు పాఠ్య పుస్తక ఇతివృత్తాలతో అనుసంధానం చేసుకోవాలి.
- ప్రస్తుతం అమల్లో ఉన్న విద్యా ప్రమాణాలు, సామర్థ్యాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి.
- మూల్యాంకనంలో వస్తున్న నిత్యనూతన మార్పులను అవగాహన చేసుకుని చదవాలి.

గతంలో అడిగిన ప్రశ్నలు

1. వక్తృత్వ శిక్షణ ద్వారా విద్యార్థుల్లో పెంపొందే నైపుణ్యం ఏది? *(టెట్–2014)*
1) శ్రవణం 2) భాషణం
3) పఠనం 4) లేఖనం

2. భాషా ఉద్దేశాలు ఆరంభాలైతే, అంత్య ఫలితాలు ఏవి? *(టెట్–2012)*
1) ప్రయోజనాలు 2) పఠన పాటవాలు
3) అభ్యసనం 4) అనువర్తనాలు

3. వాచిక చర్యకు ముఖ్య ఆధారం? *(టెట్–2012)*
1) అభిప్రాయావళి 2) వైఖరీ నికష
3) పరిపృచ్ఛ 4) ప్రశ్నావళి

4. సాధారణంగా ఉక్త లేఖనాంశాన్ని మూడు సార్లు చెప్పాలి. అలా మొదటిసారి చెప్పినప్పుడు విద్యార్థి చేయవలసింది ఏది? *(టెట్–2011)*
1) తప్పులు సరిచూసుకోవాలి
2) ఏకాగ్రతతో వినాలి
3) వినాలి – రాయాలి 4) రాయాలి

5. పఠన లేఖనాంశాల్లో పఠనాన్ని ‘స్తబ్దాంశం’ అంటారు. మరి లేఖనాన్ని ఏమంటారు? *(టెట్–2011)*
1) ప్రేరణాంశం 2) శబ్దాంశం
3) కారకాంశం 4) లక్షణాంశం

6. తరగతి గదిలో విద్యార్థుల శ్రవణ నైపుణ్యాన్ని పెంపొందించుకోవడానికి ఉపాధ్యాయుడు దృషిసారించాల్సిన ఒక అంశం ఏది? *(టెట్–2012)*
1) క్షుణ్నంగా పఠనం చేయాలి
2) కఠిన పదాలను పరిచయం చేయడం
3) పాఠాలను బాహ్యంగా చదివించడం
4) పాఠాలను మౌనంగా చదివించడం

7. ‘ధ్వని, భావం మధ్య అనురూపమైన సంబంధం ఉంటుందని, ప్రకృతి అంతా లయాత్మకమని, ప్రతి పదార్థం ప్రకంపనలను కలిగి ఉంటుందని, ఆ ప్రకంపనలకు అనుగుణంగానే వక్త నోట శబ్దాలు వెలువడుతాయి’ అని చెప్పే వాదం ఏది? *(టెట్–2012)*
1) బౌ–వౌ వాదం
2) డింగ్‌డాంగ్ వాదం
3) ధాతు వాదం 4) స్వతస్సిద్ధ వాదం

8. శిక్షణ బదలాయింపు సూత్రాన్ని అనుసరించి ప్రధాన వాచక అధ్యయనం దేనికి తోడ్పడుతుంది? *(టెట్–2012)*
1) భాషా లక్ష్యాల సాధన ద్వారా విద్యార్థుల్లో పఠనాసక్తిని పెంపొందించడం
2) మాతృభాష ద్వారా సాధించిన భాషా నైపుణ్యాలను ఇతర భాషల అధ్యయనానికి వినియోగించడం
3) భాషా నైపుణ్యాల అభివృద్ధి ద్వారా భాషా లక్ష్యాలను సాధించడం
4) భాషాభిరుచిని పెంపొందించడం ద్వారా విరామ కాలాన్ని సద్వినియోగం చేయడం

9. ‘భాషకు మూలం కొన్ని ధాతువులే’ అని ప్రతిపాదించినవారు?
1) గార్గి 2) ఎలెన్ గార్డినర్
3) యాస్కాచార్యుడు 4) కాత్యాయనుడు

సమాధానాలు

1) 2 2) 1 3) 4 4) 2 5) 3
6) 1 7) 2 8) 2 9) 3

మాదిరి ప్రశ్నలు

1. భాషను ‘మేథస్సు ప్రసరించే కాంతి’గా వర్ణించిన భాషావేత్త ఎవరు?
1) బెంజిమెన్ వార్ఫ్
2) ఎడ్వర్డ్ సఫైర్ 3) జాన్ స్టువర్ట్‌మిల్
4) ప్రొఫెసర్ విట్నీ

2. భాషను ‘బహుముఖ వ్యవస్థ’గా వర్ణించిన వారెవరు?
1) ఎడ్వర్డ్ సఫైర్ 2) ఫిర్త్
3) విలియం జేమ్స్ 4) హాకెట్

3. ‘ఉన్నత సంక్లిష్ట సూత్రజాలావలయం భాష’ అని ఏ గ్రంథంలో పేర్కొన్నారు?
1) లింగ్విస్టిక్ చేంజ్
2) మోడరన్ లింగ్విస్టిక్స్
3) లాంగ్వేజ్ ఈజ్ ది మోడరన్ వరల్డ్
4) ది సైన్స్ ఆఫ్ లాంగ్వేజ్

4. ‘ఏ గూటి చిలుక ఆ గూటి పలుకులు పలుకుతుంది’ అని తెలిపే భాషావాదం ఏది?
1) యోహెహో వాదం
2) డింగ్‌డాంగ్ వాదం
3) స్వతస్సిద్ధ వాదం 4) అనుభవ వాదం

5. ఆధునిక భాషా శాస్త్రవేత్తలు సైతం అంగీకరిస్తున్న భాషోత్పత్తివాదం ఏది?
1) భగవద్దత్త వాదం
2) ధాతు వాదం 3) ప్రకంపనా వాదం
4) టట్‌టట్ వాదం

6. ‘డింగ్‌డాంగ్ వాదానికి’ మరో పేరు?
1) పూపూ వాదం 2) స్వతస్సిద్ధ వాదం
3) ప్రకంపనా వాదం
4) సంపాదనా వాదం

7. కింది వాటిలో సరికానిది ఏది?
1) డింగ్‌డాంగ్ వాదం – మాక్స్ ముల్లర్
2) ధాతు వాదం – యాస్కాచార్యుడు
3) స్వతస్సిద్ధ వాదం – లిబ్నిజ్
4) పూపూ వాదం – కొండెకల్

8. ‘మాతృభాష తల్లి పాలలాంటిది. పరభాష దాది పాలలాంటిది’ అని పేర్కొన్న వారెవరు?
1) మహాత్మాగాంధీ
2) కొమర్రాజు లక్ష్మణరావు
3) రవీంద్రనాథ్ ఠాగూర్
4) గొడవర్తి సూర్యనారాయణ

9. ‘పరభాష ద్వారా బోధన అంటే సోపానాలు లేని సౌధంలాంటిది’ అని తెలిపిన వారెవరు?
1) రైబర్న్
2) వావిలాల గోపాలకృష్ణయ్య
3) రవీంద్రనాథ్ ఠాగూర్
4) గొడవర్తి సూర్యనారాయణ

10. మాతృభాషకు ఉన్న పేర్లు?
1) ప్రాంతీయ భాష
2) దేశీయ భాష – స్థానిక భాష
3) ప్రథమ భాష – అధికార భాష
4) పైవన్నీ

11. ‘శిశువు సౌందర్య దృష్టినీ, ఆనందానుభూతినీ వ్యక్తం చేయడానికి ఉపయోగపడేది మాతృభాష’ అని నిర్వచించినవారు?
1) మహాత్మా గాంధీ
2) వావిలాల గోపాలకృష్ణయ్య
3) గొడవర్తి సూర్యనారాయణ
4) రైబర్న్

12. ప్రాంతీయ భాషలను అధికార భాషలుగా స్వీకరించడానికి ఆయా రాష్ట్రాలకు అధికారం కల్పించిన రాజ్యాంగ అధికరణ ఏది?
1) 342 2) 345
3) 343 4) 346

13. అధికార భాషా సంఘం ఏ తేదీన ఏర్పడింది?
1) 1968 మార్చి 19
2) 1966 మార్చి 19
3) 1964 ఏప్రిల్ 10
4) 1966 ఏప్రిల్ 1

14. అధికార భాషా సంఘం తొలి అధ్యక్షుడు ఎవరు?
1) అయ్యదేవర కాళేశ్వరరావు
2) వావిలాల గోపాల కృష్ణయ్య
3) వందేమాతరం రామచంద్రరావు
4) నండూరి రామకృష్ణమాచార్యులు

15. కింది వారిలో అధికార భాషా సంఘం అధ్యక్షుడు కాని వారెవరు?
1) ఆచార్య పి. యశోదారెడ్డి
2) ఆచార్య సి. నారాయణరెడ్డి
3) ఆచార్య నాయని కృష్ణకుమారి
4) గజ్జెల మల్లారెడ్డి

16. తెలంగాణ రాష్ట్ర అధికార భాషా సంఘం అధ్యక్షుడు ఎవరు?
1) డాక్టర్ ఎన్. గోపి
2) బి.ఎస్. రాములు
3) కాలువ మల్లయ్య
4) దేవులపల్లి ప్రభాకరరావు

17. కింది వాటిలో త్రిభాషా సూత్రంలో ద్వితీయ భాషగా హిందీని వ్యతిరేకించిన రాష్ట్రం ఏది?
1) ఆంధ్రప్రదేశ్ 2) కర్ణాటక
3) తమిళనాడు 4) కేరళ

18. తెలంగాణ రాష్ట్రంలో ద్వితీయ అధికార భాష ఏది?
1) హిందీ 2) ఉర్దూ
3) మరాఠీ 4) కన్నడ

19. ప్రథమ భాషగా తెలుగు బోధనలో ప్రధాన ఉద్దేశం?
1) అర్థ గ్రహణం 2) అభివ్యక్తి
3) గుణ వివేచన 4) పైవన్నీ

20. తెలుగును ద్వితీయ భాషగా ఏయే మాతృభాషల వారు అభ్యసిస్తున్నారు?
1) హిందీ, ఉర్దూ
2) తమిళం, కన్నడం
3) గుజరాతీ, ఒరియా, మరాఠీ
4) పైవన్నీ

21. ద్వితీయ భాషగా తెలుగు బోధన ఉద్దేశం?
1) తెలుగు భాష సంస్కృతిని తెలియజేయడం
2) దైనందిన కార్యక్రమాల్లో తెలుగును ఉపయోగించే నైపుణ్యాన్ని పెంపొందించడం
3) తమ భాషల్లోని భావాలను తెలుగులోకి, తెలుగులోని భావాలను తమ భాషల్లోకి పరివర్తన చేసే పరిజ్ఞానం పెంపొందించడం
4) పైవన్నీ

సమాధానాలు

1) 3 2) 2 3) 3 4) 4 5) 2
6) 3 7) 3 8) 2 9) 3 10) 4
11) 1 12) 2 13) 1 14) 2 15) 3
16) 4 17) 3 18) 2 19) 4 20) 4
21) 4

నాన్నా చెప్పవా

మనిషి కన్నా జీర్ణ వ్యవస్థ పొడవుగా ఎందుకుంటుంది?



చిన్న చిన్న పురుగులు, వాన పాముల్లాంటి జీవుల జీర్ణవ్యవస్థకు సంబంధించిన నాళాలు నోటి నుంచి పాయువు దాకా, దాదాపుగా ఆ జీవులంత పొడవుంటాయి. కాని పెద్ద పెద్ద జీవుల్లో మాత్రం వాటి జీర్ణవ్యవస్థ వాటి శరీరపు పొదవుకన్నా ఎన్నో రెట్లు పొడవుగా గాని లేదా ఉపరితల వైశాల్యంలో చాలా విశాలంగా గాని ఉంటుంది. ఉదాహరణకు ఒక మనిషి పొడవు కన్నా 'అన్నవాహిక – కడుపు సంచి – చిన్న పేగులు– పెద్ద పేగుల' తో కూడిన అతని జీర్ణవ్యవస్థ 10–12 రెట్లు ఎక్కువ పొడవుగా వుంటుంది. దాని పొడవు సుమారు 10 మీటర్లకు పైగానే వుంటుంది. ఎందుకు ఇలా ఉంటుందో స్పష్టంగా అర్థం కావాలంటే ముందుగా ఒక చిన్న పురుగు మనిషంత పెద్దగా మారినట్లుగా ఊహించుకోవలసి వుంటుంది.


10 సెం.మీ.ల పొడవుండే వాన పాము 20 రెట్లు పెద్దగా మారిందనుకుందాం (మనిషంత పొడవుగా). ఇలా జరిగినప్పుడు దాని పొడవు, వెడల్పు, మందం అన్నీ మారతాయి. అప్పుడు దాని బరువు మునపటి బరువుకన్నా 80,000 రెట్లు (10X20X20X20) పెరుగుతుంది. బరువుతో సమానంగా దానిలోని జీవకణాల సం ఖ్య, వాటి అవసరాలు కూడా పెరుగుతాయి.

10 సెం.మీ.ల వానపామును 20 రెట్లు పెద్దగా చేసినప్పుడు దాని జీర్ణ నాళం 200 సెం.మీ. (10X20) పొడవవుతుంది. ఆ జీర్ణనాళపు మందం కూడా పెరిగి అది 200 రెట్లు పెద్దగా (10X20) అవుతుంది. అయితే పెరిగే ఈ మందం వల్ల ఎలాంటి ప్రత్యేక ప్రయోజనమూ చేకూరదు. మొత్తానికి వానపాములోని జీవకణాల సంఖ్య 80,000 రెట్లు పెరిగితే, దాని జీర్ణనాళం మాత్రం పొడవులో 20 రెట్లు, ఉపరితల వైశాల్యంలో 4000 రెట్లు పెద్దగా మారుతుంది. అయితే శరీరంలోని జీవకణాల సంఖ్యతో పోల్చినప్పుడు జీర్ణనాళపు ఈ ఉపరితల వైశాల్యం ఏ మాత్రం సరిపోదు. అంత కన్నా 10–15 రెట్లకు పైగా వైశాల్యం కావలసి వుంటుంది. సరిగ్గా ఈ కారణం వల్లనే మనిషి జీర్ణాశయం అతని కన్నా చాలా రెట్లు పెద్దగా వుంటుంది.


అంకెలు కలపండి రంగులు వేయండి









పూరించండి





కుడివైపున కొన్ని బ్రాకెట్స్, వాటి కింద కొన్ని బొమ్మలున్నాయి. ప్రతి బొమ్మ ఇంగ్లీష్ పదం మొదటి అక్షరంతో పజిల్‌ను పూర్తిచేయండి. పూర్తయ్యాక వచ్చే పదం మనకు ఎడమవైపున కనిపించే బొమ్మ ఇంగ్లీష్ పదం అవుతుంది. ట్రై చేయండి చూద్దాం!

ఎడమవైపున ఉన్న బొమ్మను చూస్తూ కుడివైపున బొమ్మ గీయండి



F	S	K	A	T	I	N	G	H	O	C	K	E	Y	V
V	U	S	B	J	T	M	P	W	O	L	P	T	D	W
P	T	N	P	B	O	O	T	S	F	Y	S	A	L	T
S	N	O	W	M	A	N	Y	C	C	S	T	O	R	M
E	F	W	T	Z	L	S	E	I	R	R	U	L	F	S
S	F	M	L	E	E	L	Y	E	O	Y	Y	D	N	E
E	O	O	M	E	M	I	A	U	M	A	V	O	I	R
K	G	B	S	W	O	P	S	B	L	F	W	G	H	U
A	N	I	H	V	B	P	A	P	W	B	M	N	S	T
L	I	L	O	B	B	E	N	N	L	O	L	I	K	P
F	D	E	V	D	U	R	D	O	Q	U	N	H	I	L
X	I	N	E	D	B	Y	W	W	X	J	P	S	I	U
Z	L	K	L	N	I	E	L	D	T	L	D	I	N	C
F	S	V	V	L	R	K	T	F	I	R	D	F	G	S
T	S	C	R	A	P	E	R	J	W	W	H	I	T	E

BOOTS
DRIFT
FISHING
FLAKES
FLURRIES
FUN
HOCKEY
ICY
PLAY
PLOW
SALT
SAND
SCRAPER
SCULPTURE
SHOVEL
SKATING
SKIING
SLIDING
SLIPPERY
SNOWBALL
SNOWBLOWER
SNOWMAN
SNOWMOBILE
STORM
WHITE


పైన కొన్ని పదాలు ఉన్నాయి. పక్కన ఉన్న పజిల్‌లో ఆ పదాలు ఎక్కడున్నాయో కనిపెట్టండి చూద్దాం!






ఈ రెండు బొమ్మల మధ్య 8 తేడాలు ఉన్నాయి. గుర్తించండి.

దారి కనుక్కోండి





ఈ బాతుపిల్ల అసలు నీడ ఏదో కనిపెట్టండి చూద్దాం!

మసకబారుతున్న చూపు

- రోజురోజుకూ పెరుగుతున్న కంటి సమస్యలు
- కారణాలనేకం
- ముందు జాగ్రత్తలే మేలంటున్న డాక్టర్లు

సర్వేంద్రియానాం నయనం ప్రధానం అన్నారు పూర్వీకులు. ఆ కళ్లను కంటికి రెప్పలా కాపాడుకోవాల్సింది కూడా మనమే. కళ్లు దెబ్బతినడంలో ఒత్తిడి ముఖ్య పాత్ర వహిస్తుంది. కంటి సమస్యలు ముఖ్యంగా పౌష్టికాహార లోపం వల్ల కలుగుతాయి. బీపీ ఎక్కువగా ఉండడం, పొగ తాగడం, ఇన్‌ఫెక్షన్, మధుమేహం, వంశ పారంపర్యంగా కంటి జబ్బులు రావడానికి అవకాశం కలిగిస్తాయి.

- సిద్దిపేటకమాన్:


రోగిని పరిశీలిస్తున్న డాక్టర్


కంటి పరీక్షల కోసం వేచి ఉన్న విద్యార్థినులు

సిద్దిపేట జిల్లా ఆస్పత్రిలో ప్రతీ రోజు 60 మంది పైగా రోగులు కంటి సమస్యలతో బాధపడుతూ ఓపీ సేవలు పొందుతున్నారు. ఇందులో కాట్రాక్ట్ మొతె బిందువుతో బాధపడుతున్న రోగులు ఎక్కువగా వస్తున్నారు. మొతె బిందువు వయస్సుతోపాటు వచ్చే జబ్బు. వయసు పైబడిన వారు ఎక్కువగా ఈ జబ్బు బారిన పడుతున్నారు. ఈ జబ్బు వల్ల కంటి చూపు మందగిస్తుంది. కంటిలోని పాడైపోయిన లెన్సును తీసివేసి ఆర్టిఫిషియల్‌గా తయారు చేసినది ఆపరేషన్ ద్వారా కంటిలో అమర్చుతారు. ఇలా చేయడం ద్వారా కంటి చూపు తిరిగి పొందవచ్చు. ప్రస్తుతం జిల్లా ఆస్పత్రిలో జిల్లా అంధత్వ నివారణ సంస్థ ద్వారా ఆపరేషన్లు చేసి రోగులకు సేవలను అందిస్తున్నారు. ఈ ఆపరేషన్ చేతితో 7ఎంఎం వరకు చేస్తారు. ఈ గాయం మాని రోగి కోలుకోవడానికి పది నుండి పదిహేను రోజుల సమయం పడుతుంది. జిల్లా ఆస్పత్రిలో ఈ సంవత్సరం 400 మంది రోగులకు పైగా ఆపరేషన్లు చేశారు. గత ఏడాది ఏప్రిల్ నుంచి ఆపరేషన్ చేసిన వివరాలు..

నెల	రోగుల సంఖ్య
ఏప్రిల్	20 మంది
మే	25 మంది
జూన్	17 మంది
జులై	30 మంది
ఆగస్టు	35 మంది
సెప్టెంబర్	35 మంది
అక్టోబర్	25 మంది
నవంబర్	36 మంది
డిసెంబర్	23 మంది

చికిత్స పొందారు.

వీరితోపాటు కంటి శుక్లాలు, గ్లూకోమా, రేచీకటి వంటి సమస్యలతో బాధపడేవారు చికిత్స కోసం వస్తున్నారు. అలాగే చిన్న పిల్లలు, పాఠశాల విద్యార్థులు సైతం వివిధ రకాల కంటి సమస్యలతో బాధపడుతూ ఆస్పత్రికి వస్తున్నారు. జిల్లా అంధత్వ నివారణ సంస్థ ద్వారా సంవత్సరానికి 900 పైగా పాఠశాల విద్యార్థులకు జనవరి నుండి ఉచితంగా కళ్ల జోళ్లను అందచేయనున్నారు. జన్యుపరమైన లోపాలు, పౌష్టికాహార లోపం, అతిగా ఎలక్ట్రానిక్ వస్తువులు వాడడం, విటమిన్ ఏ లోపం వల్ల కంటిలోని రెటినా దెబ్బతినడం వల్ల కంటి చూపు మందగిస్తుంది.

తీసుకోవాల్సిన జాగ్రత్తలు..

ఆకుకూరలు, తాజా పండ్లు, క్యారెట్, కోడిగుడ్లు, చేపలు అధికంగా తీసుకోవడం వల్ల కంటి చూపు మందగించకుండా జాగ్రత్తలు తీసుకోవచ్చు. టీవీకి దగ్గరగా కూర్చోవద్దు. అలాగే ఎలక్ట్రానిక్ వస్తువులు ఎక్కువగా వినియోగించవద్దు.

కళ్లు మంటగా ఉన్నాయి



సంవత్సరం నుండి కళ్లు నొప్పిగా, మంటగా అనిపిస్తున్నాయి. ఇంతకుముందు చూపించుకున్న. మందులు వాడిన. కొంచెం తగ్గింది. కానీ ఈ మధ్య మళ్లీ 15 రోజులకు ఒకసారి నొప్పి వస్తోంది. ఇక్కడ డాక్టర్ చూసి చుక్కల మందు వాడమని రాసిచ్చిండు. తగ్గకపోతే మళ్లీ ఒకసారి రమ్మన్నడు. **–శంకర్, వెల్కటూర్**

మంచిగ చూస్తున్నరంటె వచ్చిన..



ఇక్కడ మంచిగ చూస్తున్నరంటె నేను హుస్నాబాద్ నుండి వచ్చిన. ప్రస్తుతం కళ్ల జోడు వాడుతున్నా. దూరం చూపు ఇబ్బందిగా ఉంది. ఇక్కడ డాక్టర్ చూసి వచ్చే నెల 1వ తేదీ తర్వాత రమ్మన్నడు. మళ్లీ చూసి అవసరమైతే ఆపరేషన్ చేస్తనన్నడు. **– పి కనకయ్య, హుస్నాబాద్**

పౌష్టికాహారం తీసుకోవాలి



కంటి సమస్యలు, కంటి చూపు మందగించడం అనేవి పౌష్టికాహార లోపం వల్ల, ఒత్తిడి, జన్యుపరమైన లోపాల ద్వారా జరుగుతుంటాయి. వీటిని నివారించడానికి వీలైనంత ఎక్కువగా తాజా ఆకుకూరలు, పం డ్లు, గుడ్లు, చేపలు తీసుకోవాలి. టీవీ, మొ బైల్ ఫోన్స్ తక్కువగా వినియోగించాలి. ప్రస్తుతం ఇక్కడ ఆ స్పత్రిలో సుమారుగా నెలకు 30 నుండి 35 ఆపరేషన్లు చేస్తున్నాం. **– డాక్టర్ శశాంక్, ఎంబీబీఎస్, డీఓ, సిద్దిపేట జిల్లా ఆస్పత్రి**

మంత్రి హరీశ్‌ను కలిసిన ఎర్రోళ్ల


మంత్రికి కృతజ్ఞతలు తెలుపుతున్న శ్రీనివాస్

సిద్దిపేటజోన్: రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి హరీశ్‌రావును మంగళవారం రాత్రి రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. హైదరాబాద్‌లోని మినిస్టర్ క్వార్టర్స్‌లో మంత్రిని కలిసి పుష్పగుచ్ఛం అందించి తన నియామకానికి కృషి చేసినందుకు కృతజ్ఞతలు చెప్పారు.


హైకోర్టు జడ్జిని కలిసి బార్ అసోసియేషన్ సభ్యులు


హైకోర్టు జడ్జికి శుభాకాంక్షలు తెలుపుతున్న బార్ అసోసియేషన్ సభ్యులు

సిద్దిపేటఅర్బన్: సిద్దిపేట బార్ అసోసియేషన్ అధ్యక్షుడు యసాల వెంకటలింగం ఆధ్వర్యంలో సభ్యులు బుధవారం హైకోర్టు జడ్జి అమరనాథ్ గౌడ్, జిల్లా పోర్ట్ పోలియో జడ్జి జస్వాల్‌లను కలిశారు. ఈ సందర్భంగా వారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి, బార్ అసోసియేషన్ నూతన డైరీలను అందించారు. అలాగే సిద్దిపేట కోర్టులో నెలకొన్న సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లారు. కోర్టును సందర్శించాలని కోరినట్లు వెంకటలింగం తెలిపారు. వారు సానుకూలంగా స్పందించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు ఆత్మరాములు, వెంకటేశ్వర్లు, గొడుగు రాజేశం, బాపురావులు ఉన్నారు.

హవనం.. నవకలశ స్నపనం

- అధ్యయనోత్సవాలు సంపూర్ణం
- నాచగిరిలో భక్తిపారవశ్యం


విశేషాలంకరణలో నాచగిరి స్వామివారు, అమ్మవారు

వర్గల్(గజ్వేల్): ధనుర్మాసం పురస్కరించుకుని నాచగిరి శ్రీలక్ష్మీ నృసింహ క్షేత్రంలో ఐదు రోజులపాటు నేత్రపర్వం చేసిన స్వామి వారి అధ్యయనోత్సవాలు బుధవారం ముగిశాయి. ఉత్సవాల ముగింపు రోజు ఉదయం ఆలయంలో మూల విరాట్‌లకు విశేష పంచామృతాభిషేకం చేశారు. తిరువీధి ఉత్సవం నిర్వహించారు. అనంతరం ఆలయ ముఖమండపంలో రామానుజులవారి తిరునక్షత్రంలో భాగంగా నమ్మాళ్వారులకు ప్రత్యేక అభిషేకం, నవకళశ స్నపనం, హవనాది కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం మహాపూర్ణాహుతితో అధ్యయనోత్సవాలు ముగిశాయి. కార్యక్రమాన్ని యజ్ఞాచార్యులు అచ్యుతరామన్, శ్రీనివాసరాఘవన్, ప్రధాన అర్చకులు కృష్ణమాచార్యులు, వేదపండితులు జోషీ చంద్రకాంత శర్మ, జగన్నాథచార్యులు, రామాచార్యులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. అధ్యాపక స్వాములు ద్రావిడ ప్రబంధ పారాయణం జరిపారు. ఈఓ సుధాకర్‌రెడ్డి, ఆలయ సీనియర్ అసిస్టెంట్ రంగాచారి ఏర్పాట్లు పర్యవేక్షించారు. వేడుకల్లో భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.


నాచగిరిలో నమ్మాళ్వారులకు స్నపనం నిర్వహిస్తున్న అర్చకులు

ప్రభుత్వ పాఠశాలలను పరిశీలించిన రాష్ట్ర బృందం

కొండపాక(గజ్వేల్): మండలంలోని మర్పడ్గ, జప్తినాచారం గ్రామాల్లోని ప్రాథమిక, కొండపాకలోని కేజీవీబీ పాఠశాల పని తీరును బుధవారం రాష్ట్ర బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా పాఠశాలల్లో నెలకొన్న సమస్యలు, అభ్యాసనాభివృద్ధి కార్యక్రమాలు, అంత్య పరీక్ష వివరాలు, సీసీఈ వివరాలు, 3 ఫార్మెట్ పరీక్షా ఫలితాలు, ప్రగతి పత్రాల నమోదు, జారీ చేసిన వివరాలు, మూల్యాంకన పత్రాలను సమగ్రంగా పరిశీలించారు. ఉపాధ్యాయులు బోధనేతర పనుల్లో ఉంటున్నారా? అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర బృందం కో ఆర్డినేటర్ కే. రమేష్‌రావు, జిల్లా మానిటరింగ్ టీం సభ్యుడు శ్రీనివాస్‌లు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న మౌలిక వసతులు ఎలా ఉన్నాయనే విషయాలను పరిశీలిస్తూ నివేదికలను ప్రభుత్వానికి సమర్పిస్తామన్నారు. దాదాపుగా అన్ని పాఠశాలల్లో విద్యాబోధన తీరు బాగానే ఉన్నాయని వారు కితాబు ఇచ్చారు. గతంలో కంటే ఈ ప్రభుత్వ హయాంలో పాఠశాలల బలోపేతం, పటిష్టమైన విద్యాబోధన అందించేందుకు కృషి చేస్తోందన్నారు. జిల్లావ్యాప్తంగా పాఠశాలల పనితీరుపై బుధవారం చేసిన పరిశీలనపై గురువారం సిద్దిపేటలోని జిల్లా విద్యాధికారి కార్యాలయంలో ఎంఈఓలతో రివ్యూ సమావేశం నిర్వహిస్తామన్నారు.

అధునాతన హంగులతో మార్కెట్

- రాష్ట్రానికే తలమానికంగా వెజ్ అండ్ నాన్‌వెజ్ మార్కెట్
- ఫిబ్రవరిలోగా పూర్తి చేయడానికి చర్యలు
- వంద పడకల ఆస్పత్రి పూర్తికి మరో రూ. 51లక్షలు
- కలెక్టర్ వెంకట్రామిరెడ్డి


ఆస్పత్రి పనులను పరిశీలిస్తున్న కలెక్టర్ వెంకట్రామిరెడ్డి

గజ్వేల్: పట్టణంలో నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ వెజ్ అండ్ నాన్‌వెజ్ మార్కెట్ రాష్ట్రానికే తలమానికంగా మారబోతుందని కలెక్టర్ వెంకట్రామిరెడ్డి అభిప్రాయపడ్డారు. బుధవారం గజ్వేల్‌లో ఈ మార్కెట్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి నెలాఖరులోగా పనులను పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. మున్నెన్నడూ లేనివిధంగా అధునాతన హంగులతో నిర్మిస్తున్న ఈ మార్కెట్‌ను చూడడానికి వివిధ ప్రాంతాల నుంచి వచ్చిపోతున్నారని పేర్కొన్నారు. కూరగాయలు, పండ్లు, పూలు, మాంసం విక్రయాలకు ఈ మార్కెట్‌లో వేర్వేరుగా వసతులు కల్పిస్తామని తెలిపారు. అనుకున్న గడువులోగా పనులు పూర్తి కావాల్సిందేనని మార్కెటింగ్ ఇంజినీరింగ్‌శాఖ అధికారులను ఆదేశించారు. అనంతరం స్థానిక వంద పడకల ఆస్పత్రిని కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆస్పత్రికి సంబంధించిన పెండింగ్ పనుల పూర్తికి రూ. 51లక్షలు కేటాయిస్తున్నట్లు వెల్లడించారు. ఈ పనులను మరో కాంట్రాక్టర్‌కు అప్పగించి వేగంగా పూర్తి చేయిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ పద్మాకర్, గజ్వేల్ ఆర్డీఓ విజయేందర్‌రెడ్డి, తహసీల్దార్ నిర్మల, ప్రముఖ ఆర్కిటెక్ట్ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



సిద్దిపేటరూరల్: మండల పరిధిలోని సీతారాంపల్లి గ్రామ ప్రారంభంలో ఉన్న మలుపు చాలా ప్రమాదకరంగా ఉంది. గతంలో కొన్ని సార్లు ప్రమాదాలు జరిగిన సంఘటనలు ఉన్నాయి. కావున సంబంధిత అధికారులు పట్టించుకోని మూలమలుపును వద్ద ప్రమాదాలు జరగకుండా చూడాలని గ్రామస్తులు కోరుతున్నారు.

– ప్రభాకర్, సీతారాంపల్లి

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9866553321

బడులకు భద్రత కరువు

- పాఠశాల ఆవరణలో పశువుల సంచారం
- ప్రహరీల నిర్మాణానికి మోక్షం లభించేనా

సిద్దిపేటరూరల్:

పేద విద్యార్థులు చదువుకునే ప్రభుత్వ బడులకు ప్రహరీ గోడలు లేక పాఠశాలలకు భద్రత కరువవుతుంది. పాఠశాలల్లో కోత్తగా ప్రభుత్వాలు డిజిటల్ క్లాసుల రూపంలో కంప్యూటర్లు, పలు రకాల విలువైన ఆధునిక పరికరాలు అందిస్తున్న తరుణంలో వాటిని రక్షణలో మాత్రం ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుంది. మండలంలో మొత్తం 19 ప్రాథమిక పాఠశాలలు ఉండగా, 12 ఉన్నత పాఠశాలలు ఉన్నాయి, వీటిలో కొన్ని పాఠశాలల్లో ప్రహరీ గోడలు లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కోవాల్సివస్తుంది. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రహరీలు లేకపోవడంతో ప్రభుత్వం చేపట్టిన హరితహారం కార్యక్రమంలో భాగంగా పాఠశాల అవరణలో నాటిన మొక్కలుకు కూడా రక్షణలేకుండా పోతుంది. పాఠశాల తరగతుల నిర్వహిస్తున్న సమయంలో ఎన్నోరకాలుగా విద్యార్థులకు అంతరాయం ఏర్పడుతుంది. పాఠశాల ఆవరణలో పశువుల సంచారం విచ్చలవిడిగా ఉండడంతో అవరణలో మొక్కలను కాపాడడంలో విఫలమవుతున్నాము.



ప్రహరీ లేని బండ చేర్లపల్లి ప్రాథమిక పాఠశాల

ఇబ్బందిగా ఉంది..



పాఠశాలకు ప్రహరీ లేపోవడంతో పందులు, కుక్కలు, పశువులు స్వైర విహారం చేస్తున్నాయి. మధ్యాహ్న భోజనం సమయంలో కూడా రావడంతో విద్యార్థులు అనారోగ్యాని గురయ్యే ప్రమాదం ఉంది. కావునా అధికారులు ఈ సమస్యలను దృష్టిలో ఉంచుకోని పాఠశాలకు ప్రహరీని నిర్మించాలని కోరుతున్నాను.

– సాయిక్రిష్ణ.బండచెర్లపల్లి ప్రధానోపాధ్యాయులు

త్వరలో పూర్తిస్థాయిలో నిర్మిస్తాం..

మండలంలో ఇప్పటివరకు ఉన్నటువంటి అన్ని ఉన్నత, ప్రాథమిక పాఠశాలలకు సంబంధించి పూర్తి స్థాయిలో ప్రహరీ నిర్మాణాలు జరిగాయి. రెండు, మూడు పాఠశాలల్లో ఈ నిర్మాణాలు మిగిలున్నాయి. వాటిని కూడా మరికొన్ని రోజుల్లో పూర్తి స్థాయిలో నిర్మాణాలు జరుగుతాయి.

– ప్రసూనాదేవి, సిద్దిపేట మండల విద్యాధికారి.

పదిలో వందశాతం సాధించడం లక్ష్యం

చిన్నకోడూరు(సిద్దిపేట): తమ బిడ్డల భవిష్యత్ ముఖ్యం అనుకున్నారు. పదవతరగతిలో ఉత్తమ ఫలితాలతో పాటు ప్రభుత్వ పాఠశాలల్లో వంద శాతం ఉత్తీర్ణత లక్ష్యంగా తల్లిదండ్రులు సరికొత్త నిర్ణయానికి శ్రీకారం చుట్టారు. గ్రామ పాఠశాలలో బుధవారం సర్పంచ్ ఆంజనేయులు, పాఠశాల హెచ్ఎం నర్సింహ్మారెడ్డితో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సమావేశంలో పలు అంశాలపై తీర్మానం చేశారు. ప్రధానంగా విద్యార్థులను ప్రసార మాద్యాలైన టీవీలు, సినిమాలు, సెల్ ఫోన్‌లను తాత్కాలికంగా దూరం పెట్టాలని నిర్ణయించారు. విద్యార్థుల నివాస గృహాలకు డిష్‌ను పరీక్షల వరకు తొలగించుకోవాలని, పదవ తరగతి విద్యార్థులకు సెల్ ఫోన్‌లను అందుబాటులో లేకుండా చూసుకోవాలని పలు కీలక నిర్ణాయాలు గ్రామస్తులంతా కలిసి తీసుకున్నారు. ఒక దశలో ఏకగ్రీవ తీర్మాణాలు కూడ చేసుకున్నారు. చిన్నకోడూరు మండలంలోనే గుర్రాలగొంది ఉన్నత పాఠశాల విద్యార్థులు పదవ తరగతి ఫలితాల్లో వందశాతం ప్రతిభను కనబరిచేలా సమిష్టిగా కృషి చేయాలని నిర్ణయించుకున్నారు. గత ఏడాది ఉన్నత పాఠశాల సాధించిన వంద శాతం ఫలితాలను తిరిగి పునరావృతం చేసే విధంగా చొరవ చూపాలని నిర్ణయించుకున్నారు.



సమావేశంలో నిర్ణయాలు చేస్తున్న సర్పంచ్, హెచ్ఎం తదితరులు

ఎఐఎస్ఎఫ్ మండల కమిటీ ఎన్నిక

చేర్యాల(సిద్దిపేట): అఖిల భారత విద్యార్థి సమాఖ్య చేర్యాల మండల కమిటీ ఎన్నిక బుధవారం జరిగింది. స్థానిక సాధన జూనియర్ కళాశాలలో జిల్లా సహాయ కార్యదర్శి రామగల్ల నరేష్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో మండల అధ్యక్షుడిగా గోదల రాకేష్, ఉపాధ్యక్షుడిగా ముచ్చాల నరేష్, మండల మహిళా కమిటీ అధ్యక్ష కార్యదర్శులు అంజలి, శ్రావణి తదితరులు ఎన్నికయ్యారు. కార్యక్రమంలో నాయకులు కంతుల రాజు, ఈరి భూమయ్య, రాకేష్, వినయ్, సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్టీయూ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎంఈఓ

బెజ్జంకి(సిద్దిపేట): బెజ్జంకి మండల కేంద్రంలోని ఎంఆర్‌సీ కార్యాలయంలో బుధవారం ఎస్టీయూ క్యాలెండర్‌ను ఎంఈఓ పావని ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆ సంఘం మండలాధ్యక్షుడు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, జిల్లా బాధ్యులు శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

సిద్దిపేటజోన్: సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని ఈనెల 7న గజ్వేల్‌లో జరిగే దీక్షను జయప్రదం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఆయుత ధర్మదీక్ష పోస్టర్‌ను అవిష్కరించారు. సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్‌ను అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ నాయకులు వీరేశం, బాలు, కిష్టయ్య, ఎల్లం,తదితరులు పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

లోకల్ బస్సులు నడపాలి

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): సిద్దిపేట పట్టణంలో గల వివిధ కాలనీలకు లోకల్ బస్సులు నడపాలి. పట్టణంలో గల చివరి కాలనీలకు వెళ్లాలంటే చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. ఇందిరమ్మ కాలనీకి ప్రతి గంటకు ఒకటి చోప్పున బస్సు నడిపించాలి. ఆర్టీసీ అధికారులు స్పందించి లోకల్ బస్సులు నడపటం వలన పట్టణ ప్రజలతో పాటు, ఇతర ప్రాంతల నుండి వచ్చే ప్రజలకు కుడా చాలా ఉపయోగంగా ఉంటుంది.



–మహ్మద్ షబ్బీర్ అలీ, ఇందిరమ్మ కాలనీ.

న్యూస్ బాక్స్

ఏఐఎస్ఎఫ్ మండల కమిటీ ఎన్నిక

చేర్యాల(సిద్దిపేట): అఖిల భారత విద్యార్థి సమాఖ్య చేర్యాల మండల కమిటీ ఎన్నిక బుధవారం జరిగింది. స్థానిక సాధన జూనియర్ కళాశాలలో జిల్లా సహాయ కార్యదర్శి రామగల్ల నరేష్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో మండల అధ్యక్షుడిగా గోదల రాకేష్, ఉపాధ్యక్షుడిగా ముచ్చాల నరేష్, మండల మహిళా కమిటీ అధ్యక్ష కార్యదర్శులు అంజలి, శ్రావణి తదితరులు ఎన్నికయ్యారు. కార్యక్రమంలో నాయకులు కంతుల రాజు, ఈరి భూమయ్య, రాకేష్, వినయ్, సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాల బిగింపు..

సిద్దిపేటరూరల్: మండలంలోని లక్ష్మీదేవిపల్లి గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటు కోసం రూరల్ ఎస్సై శ్రీనివాస్‌రెడ్డి సందర్శించారు. ఆ సందర్భంగా గ్రామంలోని ప్రధాన కూడళ్లతో పాటు అనుమానాస్పద ప్రాంతాలను పరిశీలించారు. పోలీస్‌శాఖ చేపట్టిన నేను సైతం కార్యక్రమంలో భాగంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయనున్నట్లు ఎస్సై పేర్కొన్నారు. ఈ సందర్భంగా బుధవారం మండల పరిదిలోని లక్ష్మీదేవిపల్లి గ్రామంలో 10 సీసీ కెమెరాలు బిగించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎల్లవ్వ, ఎంపీటీసీ దండురాజు, టీఆర్ఎస్ నాయకులు పెద్ది భిక్షపతి, ప్రభాకర్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలను సందర్శించిన డీఈఓ

చిన్నకోడూరు(సిద్దిపేట): మండల పరిధిలోని అల్లీపూర్‌లోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను జిల్లా విద్యాధికారి విజయలక్ష్మి బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాలలో సరుకులు, బియ్యం పరిశీలించారు. బాలికల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పదో తరగతి పరీక్షలు సమీపిస్తుండటంతో విద్యార్థులు పట్టుదలతో చదివి మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. అనంతరం సావిత్రీబాయి పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. విద్యార్థినులకు కాస్మొటిక్ కిట్‌లను పంపిణీ చేశారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో..

వెండితెర



సిద్దిపేటలో..

హలో
వెంకటేశ్వరా కళామందిర్
11.15, 2.15, 6.00,9.00.

ఎంసీఏ
శ్రీనివాస్ డీలక్స్
11.15, 2.15, 6.00,9.00

2 కంట్రీస్
బాలాజీ డీలక్స్ 11.00, 2.00, 6.00, 9.15.

ఎంసీఏ
సీతారామాంజనేయ

షటిల్ బ్యాట్, నెట్ పంపిణీ

బెజ్జంకి(సిద్దిపేట): మండలంలోని చిలాపూర్ గ్రామానికి చెందిన శాలివాహన, జీపీ యూత్ సభ్యులకు ఆదే గ్రామానికి చెందిన టీఆర్ఎస్ యూత్ నాయకుడు రావుల రాజు బుధవారం షటిల్ బ్యాట్లు, నెట్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పంతం శ్రీనివాస్, కొంకటి రాములు, పర్శరాములు, కోటి, నర్సయ్య, మహేష్, శ్రీధర్, శేఖర్, బుగ్గయ్య, క్రిష్ణ, తదితరులు పాల్గొన్నారు.

వైద్య శిబిరానికి స్పందన

సిద్దిపేటరూరల్: గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి భారీ స్పందన లభించిందని సర్పంచ్ రాజమణిరంగాగౌడ్ తెలిపారు. బుధవారం మండల పరిధిలోని నారాయణరావుపేటలో గ్రామ పంచాయతీ, మాక్స్‌క్యూర్ హాస్పిటల్ వారి సంయుక్త ఆధ్వర్యంలో వైద్యశిబిరాన్ని నిర్వహించారు. మొత్తం 300 వరకు ప్రజలు హాజరయ్యారని తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ పూసాల కిషన్, ఎంపీటీసీ మునిగెల కిష్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఇవేం చేష్టలు?



సిద్దిపేట పట్టణంలోని కోమటి చెరువు ట్యాంక్‌బండ్‌పై కోతుల బెడదనుంచి సందర్శకులకు ఉపశమనం కోసం మున్సిపల్ అధికారులు కొండెంగను ఏర్పాటుచేశారు. నిత్యం ట్యాంక్‌బండ్‌పై ఉన్న చెట్టుకు గొలుసు కట్టి ఉంచేవారు. కొంత మంది సందర్శకులు వెకిలి చేష్టలతో కొండెంగను ఇబ్బందులకు గురి చేస్తుండటంతో అధికారులు దానిని బోన్‌లో ఉంచారు. అయినా కొంత మంది యువకులు, చిన్నపిల్లలు దాని ఆటపట్టిస్తూనే ఉన్నారు.

ఫొటోలు: స్టాఫ్ ఫొటోగ్రాఫర్, సిద్దిపేట

సావిత్రీబాయి సేవలు అజరామరం

కొమురవెల్లి(సిద్దిపేట)/ చిన్నకోడూరు(సిద్దిపేట)/చేర్యాల(సిద్దిపేట)/నంగునూరు(సిద్దిపేట): బుధవారం సావిత్రీబాయి పూలే 187వ జయంతిని పురస్కరించుకొని నియోజకవర్గంలోని అన్ని మండలలో సావిత్రీబాయికి నివాళులు అర్పించారు. ఆమే చేసిన సేవలను కొనియాడారు.



కొమురవెల్లి: ఐనాపూరు ఎంపీపీఎస్ పాఠశాలలో ఉపాధ్యాయురాలను సన్మానిస్తున్న దృశ్యం



చిన్నకోడూరులో ...

గీతకార్మికుడికి పరామర్శ

కొమురవెల్లి(సిద్దిపేట): కొమురవెల్లి మండలంలోని మరిముచ్చాలలో గత నెల 28న తాటి చెట్టుపై నుంచి పడి గాయపడిన పుల్లం తిరుపతిని గౌడ సంఘం నాయకులు పరామర్శించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు ముత్యం నర్సింహులు, గౌడ సంఘం మండల అధ్యక్షులు మెరుగు క్రిష్ణ, నాయకులు పాల్గొన్నారు.

ఉద్యమకారులకు సముచిత స్థానం

చేర్యాల(సిద్దిపేట): తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంలో టీఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యమకారులకు సముచిత స్థానం కల్పిస్తుందని టీఆర్ఎస్వీ మండల అధ్యక్షుడు మంగోలు చంటి అన్నారు. బుధవారం మండలానికి చెందిన పలువురు టీఆర్ఎస్వీ నాయకులు రాష్ట ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఆయన వెంట నాయకులు ఏర్పుల మహేష్, అజయ్, రాజశేఖర్, తదితరులు ఉన్నారు.

సిద్దిపేటజోన్: ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా శ్రీనివాస్ నియామకం హర్షణీయమని టీఆర్ఎస్వీ జిల్లా నాయకులు పేర్కొన్నారు. బుధవారం సిద్దిపేటలో మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమన్వయకర్త మేరుగు మహేష్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

మంద కృష్ణను విడుదల చేయాలి

చేర్యాల(సిద్దిపేట): ఎస్సీ రిజర్వేషన్ కోరుతూ చేపట్టిన దీక్షకు అనుమతి ఇవ్వాలని వెళ్లిన మంద కృష్ణను అరెస్టు చేసి నిర్బంధించడం అప్రజాస్వామికమని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు మల్లిగారి యాదగిరి అన్నారు. వెంటనే విడుదల చేయాలంటూ తహసీల్దార్ అరుణకు మండల అధ్యక్షుడు దర్శనం వెంకన్నతో కలిసి మెమోరాండం సమర్పించారు. కార్యక్రమంలో నాయకులు సనవాల ప్రసాద్, నవజీవన్, ఐలయ్య, తదితరులు పాల్గొన్నారు.

పట్టణంలో సమస్యల పరిశీలన

సిద్దిపేటజోన్: స్థానిక 8వ వార్డులో బుధవారం మున్సిపల్ చైర్మన్ రాజనర్సు, కమిషనర్ శ్రీనివాసరెడ్డిలు పర్యటించారు. ఈ సందర్భంగా వార్డులో నెలకొన్న సమస్యలను పరిశీలించారు. వెంటనే వాటిని పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నర్సయ్య, డీఈ లక్ష్మణ్, ఏఈలు రంజీత్, యాదగిరి, ఎస్సై సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

ఎస్సీ వర్గీకరణ బిల్లుకు సహకరించాలి

సిద్దిపేటటౌన్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ వర్గీకరణ బిల్లుకు సహకరించి న్యాయం చేయాలని ఎంఆర్‌పీఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్బంగా రాష్ట్ర అధికార ప్రతినిధి గుర్రాల శ్రీనివాస్ మాట్లాడారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి డప్పు శివరాజ్, జిల్లా అధికార ప్రతినిధి రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

నిరంతర విద్యుత్ సరఫరా ఘనత కేంద్రానిదే

నంగునూరు(సిద్దిపేట): దేశవ్యాప్తంగా 19 రాష్ట్రాల్లో 24 గంటల పాటు కరెంటు ఇస్తున్న ఘనత బీజేపీ ప్రభుత్వానిదే అని బీజేపీ మండలపార్టీ అధ్యక్షుడు తిరుపతిరావు అన్నారు. బుధవారం నంగునూరులో విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణలో వ్యవసాయానికి నిరంతరాయంగా విద్యుత్ అందిస్తున్నామని టీఆర్ఎస్ పార్టీ గొప్పలు చెప్పుకోవడం సరికాదన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు మహిపాల్‌రెడ్డి, రాజుగౌడ్, రాజమౌళి, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

గౌడ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

కొమురవెల్లి(సిద్దిపేట): గౌడ సంఘం ఆధ్వర్యంలో 2018 క్యాలెండర్, డైరీని మాజీ ఎమ్మెల్సీ నాగపూరి రాజలింగం ఆవిష్కరించారు. కొమురవెల్లి శ్రీమల్లికార్జునస్వామి ఆలయంలో గౌడ సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ నాగపూరి రాజలింగం మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ ముత్యం నర్సింహులు, గౌరవ అధ్యక్షులు భిక్షపతి, క్రిష్ణ, తదితరులు పాల్గొన్నారు.

తాగు నీటిని వృథా చేయొద్దు

నంగునూరు(సిద్దిపేట): మిషన్ భగీరథ పథకం ద్వారా సరఫరా అయ్యే తాగు నీరు వృథా చేయొద్దని జెడ్పీవైస్ చెర్మన్ రాగుల సారయ్య అన్నారు. పాలమాకులలో గ్రామ సభఖలో సారయ్య మాట్లాడుతూ మిషన్ భగీరథ పథకంలో భాగంగా ప్రతి ఇంటికి తాగునీరు సరఫరా చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ రవీందర్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

Zone Guide

నేడు గోదా రంగనాథస్వామి కల్యాణం

నంగునూరు(సిద్దిపేట): పాలమాకులలోని వేంకటేశ్వరాలయంలో గురువారం గోదా రంగనాథస్వామి కల్యాణం నిర్వహిస్తామని ఆలయకమిటీ చైర్మన్ కస్తూరి కాశీనాథం తెలిపారు. సిద్దిపేటలోని వికాస తరంగిణి సభ్యులచే ఉదయం 11 గంటలకు గోదా కళ్యాణం జరిపిస్తామన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొవాలని ఆయన కోరారు.

ప్రజాహిత కార్యక్రమాలకు ప్రాధాన్యత

బెజ్జంకి(సిద్దిపేట): రాష్ట్ర ప్రభుత్వం ప్రజాహితం కోరి సంక్షేమ, అభివృద్ధి పథకాలను అమలు చేస్తున్నట్లు ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పేర్కొన్నారు. మండలంలోని గూడెంలో బుధవారం శ్మశాన వాటిక, వీఓ భవనాల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ శరత్‌రావు, ఎంపీపీ ఒగ్గు దామోదర్, ఎంపీడీఓ శ్రీనివాస్, ఏఎంసీ చైర్మెన్ శ్రీనివాస్‌రెడ్డి, ఏపీఎం సుధాకర్, సర్పంచ్ లక్ష్మారెడ్డి, నాయకులు శ్రీనివాస్‌గుప్త, రామక్రిష్టారెడ్డి, వీఓ సుజాత తదితరులు పాల్గొన్నారు.

టీఆర్ఎస్‌లో చేరికలు

బెజ్జంకి(సిద్దిపేట): మండలంలోని గూడెం గ్రామానికి చెందిన పలువురు కార్యకర్తలు బుధవారం మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ సమక్షంలో టీఆర్ఎస్‌లో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు శరత్‌రావు, ఎంపీపీ ఒగ్గు దామోదర్, ఏఎంసీ చైర్మెన్ శ్రీనివాస్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు రామక్రిష్టారెడ్డి, శ్రీనివాస్‌గుప్త, నాయకులు పాల్గొన్నారు.

దళితులపై దాడులు చేస్తే ఊరుకోం

నంగునూరు(సిద్దిపేట): అగ్రవర్ణాల వారు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అండతో దళితులపై దాడులకు పాల్పడుతున్నారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దేవులపల్లి యాదగిరి ఆరోపించారు. నంగునూరులో విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణతో పాటు బీజేపీ పాలిత రాష్ట్రాల్లో దళితులపై దాడులు పెరిగాయన్నారు.. దళితుల అభ్యున్నతికి కృషి చేస్తున్నామని చెబుతూనే అనగారిన ప్రజలను అనగదొక్కాలను చూస్తున్నారన్నారు. నాయకులు శ్రీనివాస్, యాదగిరి, సంపత్‌కుమార్, కిషన్, రాజు పాల్గొన్నారు.

బక్రిచెప్యాలలో మాక్ పోలింగ్

సిద్దిపేటఅర్బన్: మండలంలోని బక్రిచెప్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సాంఘికశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో బుధవారం మాక్ పోలింగ్ నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు నరేందర్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ

రాజేశం
అంశం: భూ రికార్డుల ప్రక్షాళన
ఆర్ఐ, సిద్దిపేట అర్బన్



సిద్దిపేటఅర్బన్:

సాక్షి: మండలంలో భూ రికార్డుల ప్రక్షాళన ఎంత వరకు పూర్తయింది?

అధికారి: మండలంలోని అన్ని గ్రామాల్లో రికార్డుల ప్రక్షాళన కార్యక్రమాలను నిర్వహించాం.

సాక్షి: కొన్ని గ్రామాల్లోని రికార్డుల్లో సమస్యలున్నట్లు తెలుస్తోంది?

అధికారి: ఏదైనా గ్రామంలో భూ సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలి.

సాక్షి: సదస్సులు పూర్తి చేశారు కదా? సమస్యలుంటే ఎలా?

అధికారి: కొన్ని గ్రామాల్లో సమస్యలున్నాయి. అలాంటి వాటిని పరిశీలిస్తున్నాం. ఇంకా ఏవరైనా భూ సమస్యలుంటే వెంటనే తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలి.

సాక్షి: రికార్డులను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నారా?

అధికారి: మొదటి విడతలో స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించి, వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నాం.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో...



దుబ్బాకరూరల్: దుబ్బాక నగర పంచాయతీ పరిధిలోని ఎస్సీ కాలనీ నుంచి ప్రభుత్వ జూనియర్ కళాశాలకు వెళ్లే దారిలో రోడ్డుపై ప్రమాదకరంగా గుంతలు ఉన్నాయి. రోడ్డు మూలమలుపు ఉండడం వల్ల ప్రయాణికులు అందులో పడే ప్రమాదం ఉంది. రాత్రి వేళలో ప్రయాణికులు గుంతలో పడి ప్రమాదానికి గురైన సంఘటనలు ఉన్నాయి.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9989066762

సమస్యల సంత

- మార్కెట్‌లో కనీస వసతులు కరువు
- ఇబ్బందులు పడుతున్న జనం



మిరుదొడ్డి అంగడి

మిరుదొడ్డి(దుబ్బాక):అంగట్లో కనీస వసతులు లేక విక్రయదారులు, వినియోగదారులు అవస్థలు పడుతున్నారు. మండల కేంద్రమైన మిరుదొడ్డిలో ప్రతి ఆదివారం నిర్వహించే అంగడి (సంత) ఎంతో అనుకూలంగా ఉన్నప్పటికీ కనీస వసతులైన తాగునీరు, మూత్రశాలలు, మరుగుదొడ్లు లేక సమస్యగా పరిణమిస్తోంది. సుదూర ప్రాంతాల నుంచి కూరగాయలను విక్రయించడానికి వచ్చిన వ్యాపారులకు అంగట్లో కనీస వసతులు లేక నానా అగచాట్లు పడాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. ప్రతి వారం జరిగే అంగడికి కూరగాయలు, వస్త్రాలు, ఎండుమిర్చి, మాంసం, చేపలు, నిత్యావసర సరుకులను విక్రయించడానికి మండల పరిధిలోని వివిధ గ్రామాల నుంచే కాకుండా దుబ్బాక, సిద్దిపేట, గజ్వేల్ మండలాలకు చెందిన వ్యాపారులు వందల సంఖ్యలో మిరుదొడ్డి సంతకు తరలివస్తుంటారు. వివిధ నిత్యావసర సరుకులను విక్రయించే వ్యాపారులకు, అందునా మహిళలకు కనీస అవసరాలు తీర్చే మరుగుదొడ్లు, మూత్రశాలలు లేక పోవడంతో నానా అవస్థల పాలవుతున్నారు. పురుషులు ఎలాగో అగ్రామాన్ని దాటి తమ అవసరాలు తీర్చుకుంటుండగా మహిళా వ్యాపారస్తుల పరిస్థితి మరి దారుణంగా మారుతుంది. ఎవరికీ చెప్పుకోలేక తమ బాధలు భరించాల్సిన పరిస్థితులు నెలకొంటున్నాయి. ఇది ఇలా ఉంటే ప్రతివారం జరిగే మిరుదొడ్డి అంగట్లో విక్రయించే కూరగాయల కొనుగోలు చేయడానికి మండల పరిధిలోని అందె, అల్వాల, చెప్యాల, మల్లుపల్లి, లింగుపల్లి, కాసులాబాద్, మోతె, లక్ష్మీనగర్, ఆరెపల్లి, ధర్మారం, కొండాపూర్ వంటి తదితర గ్రామాల నుంచి వినియోగదారులు తరలి వస్తుంటారు.

కనీస వసతులు లేక తిప్పలు..

కొనుగోలు కోసం వచ్చిన వారికి సైతం కనీస వసతులు కూడా కరువవడంతో తిప్పలు తప్పడం లేదు. అంగట్లో కనీస వసతులు కల్పించాల్సిన గ్రామ పంచాయతీ పాలకులు, అధికారులు పట్టి పట్టనట్లు వ్యవహరిస్తుండటంతో కనీస వసతులు సమకూరడం లేదని విక్రయదారులు, వినియోగదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రతివారం జరిగే అంగడిలో తై బజారు పేరుతో వివిధ వ్యాపారుల దగ్గర రూ. 10 నుంచి, రూ. 15లు గ్రామ పంచాయతీ పాలకులు, అధికారులు పన్ను వసూలు చేస్తున్నప్పటికీ, కనీస వసతులు సమకూర్చడం లేదన్న విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి. వివిధ గ్రామాల నుంచి వ్యాపార నిమిత్తం తరలి వచ్చే వారి కనీస వసతులు తీర్చాల్సిన అవసరం ఉందని మండల ప్రజలు, విక్రయదారులు, వినియోగదారులు డిమాండ్ చేస్తున్నారు. తై బజారు పేరుతో అంగట్లో వసూలు చేస్తున్న అధికారులు తాగు నీరు, మూత్రశాలలు, మరుగుదొడ్లు నిర్మించేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

తాగునీటి సౌకర్యం లేదు..



కూరగాయలు అమ్మడానికి ప్రతి వారం మిరుదొడ్డికి వస్తుంటాను. కానీ ఇక్కడ గ్రామ పంచాయతీ పాలకులు, అధికారులు కనీస సౌకర్యాలు కల్పించడం లేదు. తాగడానికి కూడా మంచి నీళ్లు ఉండవు. బయటకు వెళ్లి నీటిని కొనుక్కుని తాగాల్సి వస్తోంది. అధికారులు కనీస వసతులు కల్పించాలి.

– యాదగిరి, వెంకట్రావుపేట

రూ. 15 వసూలు చేస్తున్నారు..



అంగట్ల కూరగాయలు పెట్టుకోవడానికి ప్రతివారం తై బజారు కింద రూ. 15లు కడుతున్నాం. చిన్న చిన్న దుకాణాలకు రూ. 10లు, మరికొంత పెద్ద దుకాణం పేరుతో రూ. 15లు వసూలు చేస్తున్నారు. ప్రతి వారం వందల దుకాణాల వద్ద నుంచి పన్ను వసూలు చేస్తున్నప్పుడు కనీస వసతులు కల్పిస్తే మంచిగుంటది.

– విజయ, చెప్యాల

మస్తు ఇబ్బంది..



అంగట్ల తాగు నీరు, మరుగుదొడ్లు, మూత్రశాలలు లేక మస్తు ఇబ్బంది పడుతున్నం. మధ్యాహ్నం నుంచి రాత్రి వరకు కనీస వసతులు లేక చాలా అగచాట్లు పడాల్సి వస్తోంది. అంగట్లో మూత్రశాలలు, మరుగుదొడ్లు నిర్మిస్తే మా లాంటి మహిళలకు ఎంతో సౌకర్యం.

– రాణి, చెప్యాల

న్యూస్ బాక్స్

భూంపల్లి ఎస్‌ఐకు సన్మానం



భూంపల్లి(దుబ్బాక): సీఐగా పదోన్నతి పొందిన భూంపల్లి ఎస్‌ఐ శ్రీనివాస్‌గౌడ్‌ను టీఆర్‌ఎస్వీ నియోజకవర్గ కన్వీనర్ పాపని సురేశ్ గౌడ్ శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా సురేశ్‌గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగికి బదిలీ తప్పదన్నారు. విధి నిర్వహణలో ఎస్‌ఐ శ్రీనివాస్ మంచి పేరు ప్రతిష్ఠలు సంపాదించాడని సీఐగా పదోన్నతి పొందడం చాలా సంతోషకరమన్నారు.

నాయీ బ్రాహ్మణులకు ఖ్యాతి తెచ్చిన జ్యోతి



దుబ్బాక: ఆఫ్రికా దేశంలోని కిలిమంజారో పర్వతాన్ని ఇటీవల అధిరోహించిన దుబ్బాక నగర పంచాయతీ పరిధిలోని ధర్మాజీపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న పీఈటీ ఎల్ది జ్యోతి నాయీ బ్రాహ్మణులకు ఖ్యాతి తీసుకొచ్చిందని జెడ్పీటీసీ ఏల్పుల గౌతమి మహేశ్ అన్నారు. బుధవారం కిలిమంజారో పర్వతాన్ని అధిరోహించిన జ్యోతిని జెడ్పీటీసీ శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కిలిమంజారో పర్వతాన్ని అధిరోహించడం మామూలు విషయం కాదని, సమాజంలో అణిచివేయబడ్డ మహిళలు పర్వతాన్ని అధిరోహించడం గొప్పవిషయమన్నారు. గడ్డకట్టిన మంచు కొండల్లో కార్యదీక్షతో నడిచి విజయం సాధించిదన్నారు. జ్యోతితో వెనుకబడ్డ నాయీ బ్రహ్మణులకు దేశంలోనే గుర్తింపు, మంచి గౌరవం దక్కిందన్నారు. ఈ సందర్భంగా జ్యోతికి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో పీఆర్టీయూ మండల సభ్యురాలు ఆకులమంజుల పాల్గొన్నారు.

'పది'లో వందశాతం ఉత్తీర్ణత సాధిద్దాం

దుబ్బాక టౌన్: పదోతరగతి వార్షిక పరీక్షల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించేందుకు ప్రణాళిక బద్దంగా విద్యార్థులు చదవాలని, ఇందులో విద్యార్థుల తల్లిదండ్రుల పాత్ర కీలకమని లచ్చపేట జెడ్పీహెచ్‌ఎస్ ప్రధానోపాధ్యాయులు రవీంద్రకుమార్ అన్నారు. బుధవారం దుబ్బాక నగర పంచాయతీ పరిధిలోని లచ్చపేట ఉన్నత పాఠశాలలో పదోతరగతి విద్యార్థుల తల్లిదండ్రులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హెడ్మాస్టర్ మాట్లాడుతూ పదోతరగతిలో విద్యార్థులు మంచి ప్రావీణ్యం కలిగేలా పాఠశాలలో ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారన్నారు.మార్చిలో జరిగే వార్షిక పరీక్షలకు విద్యార్థులు ఎలా సిద్ధం కావాలో, విద్యార్థులకు, తల్లిదండ్రులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఎస్‌ఎంసీ చైర్మన్ గాజుల ప్రభాకర్, సీఆర్పీ నవీన్, టీచర్లు గోపాలకృష్ణ, రవీందర్, ముజిబ్ అలీ, నాగేశ్వర్, వీధుమౌళి, రమేశ్, మాధవి, నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వైకుంఠధామ నిర్మాణానికి స్థల పరిశీలన



మిరుదొడ్డి(దుబ్బాక): మండల కేంద్రమైన మిరుదొడ్డిలో నిర్మించే వైకుంఠధామానికి తహసీల్దార్ శ్రీనివాసరావు బుధవారం మిరుదొడ్డి కొండాపూర్ శివారులో స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థల పరిశీలన అనంతరం ఉన్నతాధికారులకు నివేదికలు అందిజేస్తానన్నారు. ఆయన వెంట వీఆర్వో శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

గ్రామాభివృద్ధికి ఎమ్మెల్యే కృషి



దుబ్బాకరూరల్: ఎమ్మెల్యే రామలింగారెడ్డి కృషితో మాగ్రామం అభివృద్ధిలో ముందుకు దూసుకెళ్తోంది. గ్రామంలో ప్రతి వీధికి సీసీ రోడ్లు వేశాం. మంచినీళ్ల కొరత లేకుండా మిషన్ భగీరథ పథకం ద్వారా ప్రతి ఇంటికి నల్లా కలెక్షన్లు ఇచ్చాం. ఇంటింటింకి మంచినీళ్లు వస్తున్నా యి. మిషన్ కాకతీయ పథకం ద్వారా చె ర్వులు అభివృద్ధి చెందాయి. గ్రామాభివృద్ధికి సహకరిస్తున్నఎమ్మెల్యేకుకృతజ్ఞతలు

–బత్తుల ఎల్లం, అచ్చుమాయిపల్లి, సర్పంచ్

మన దుబ్బాక
సాక్షి సిద్దిపేట
గురువారం | జనవరి | 4 | 2018



వెండితెర



దుబ్బాక:హలో
(శ్రీనివాస)-11.00,2.00,6.009.00
గజ్వేల్:MCA (సంతోష్) -
11.00,2.00,6.009.00
గజ్వేల్:హలో
(యాదగిరి)-11.00,2.00,6.009.00

న్యూస్ బాక్స్

విద్యార్థులకు ప్లేట్ల పంపిణీ



రాయపోలు(దుబ్బాక):

మండల కేంద్రం దౌల్తాబాద్‌లోని ఎస్సీ వసతి గృహంలోని విద్యార్థులకు ఉచితంగా ప్లేట్లు పంపిణీ చేశారు. హైదరాబాద్‌కు చెందిన బైంసా మాత ఆశ్రమ నిర్వాహకులు వసతిగృహంలోని 80 మంది విద్యార్థులకు ప్లేట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు మీనునీరాల ప్రతినిధులు జీపీ నీరాల, దౌల్తాబాద్ తహసీల్దార్ నరేందర్, ఎస్ఐ స్వామి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రుక్మిణి, ఎంపీటీసీ ఉమాదేవి, వార్డెన్ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

డీఈఓ ఆకస్మిక తనిఖీ

మిరుదొడ్డి(దుబ్బాక): తెలంగాణ మోడల్ జూనియర్ కళాశాలను డీఈఈఓ నర్సింహులు బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. విద్యాబోధనపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. కళాశాలలో విద్యార్థులకు కల్పిస్తున్న మౌలిక వసతులను పరిశీలించారు. వార్షిక పరీక్షలకు విద్యార్థులు సమాయత్తం కావాలని కోరారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ



రాయపోలు(దుబ్బాక): మండలంలోని అనాజీపూర్‌లో ఇటీవల మృతిచెందిన యువరైతు జగ్గ రాజయ్య కుటుంబాన్ని బుధవారం మాజీ మంత్రి చెరుకు ముత్యంరెడ్డి పరామర్శించారు. మృతుడి కుటుంబసభ్యులను ఓదార్చి రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట కాంగ్రెస్ మండల శాఖ అధ్యక్షుడు రాజిరెడ్డి, నాయకులు కనకయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీఓకు వినతిపత్రం



మిరుదొడ్డి(దుబ్బాక): మండల కేంద్రమైన మిరుదొడ్డిలోని బీసీ కాలనీలో అసంపూర్తిగా నిర్మించి వదిలేసిన అంగన్‌వాడీ భవనాన్ని పూర్తి చేయాలని ఛత్రపతి యూత్ అధ్యక్షుడు చింతమడ్క యాదగిరి డిమాండ్ చేశారు. భవనాన్ని త్వరగా పూర్తిచేసి సమస్యను పరిష్కరించాలని కోరుతూ బుధవారం ఎంపీడీఓకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో యూత్ సభ్యులు చల్లూరి గోపి, గొట్టం సంజీవ్, మల్యాల రామాచారి, యాదలింగం, మల్లేశం, రాము, ఎల్లం, నాంపల్లి ఉన్నారు.

నియోజకవర్గ అభివృద్ధిపై చర్చ

- సీఎం కేసీఆర్‌తో చర్చించిన ఎమ్మెల్యే రామలింగారెడ్డి
- అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశం
- త్వరలోనే కార్యక్రమాలను ప్రారంభించన్ను సీఎం



సీఎం కేసీఆర్‌కు బొకే ఇస్తున్న ఎమ్మెల్యే రామలింగారెడ్డి

దుబ్బాక టౌన్: దుబ్బాక నియోజక వర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనుల తీరు తెన్నులు, అమలవుతున్న సంక్షేమ పథకాలపై సీఎం కేసీఆర్‌తో రాష్ట్ర శాసనసభ అంచనాల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డి చర్చించారు. బుధవారం ఎమ్మెల్యే రామలింగారెడ్డి సాక్షితో మాట్లాడారు. సీఎం కేసీఆర్‌ను కలిసి నియోజక వర్గంలోని సమస్యలను వివరించినట్లు తెలిపారు. నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని కోరగా సీఎం సానుకూలంగా స్పందించారన్నారు. నియోజకవర్గంలో కొత్తగా ఏర్పడిన నార్సింగ్, రాయపోల్ మండలాలకు రూ. 50 లక్షల చొప్పున, దుబ్బాక మండలం పెద్దగుండవెల్లికి రూ. 50 లక్షలు, చిట్టాపూర్‌కి రూ. 25 లక్షలు కేటాయించాలని విన్నవించానని అన్నారు. చేగుంట మండలంలో నార్సింగ్, నర్సంపల్లి, నార్సింగ్, చిన్న శంకరంపేట వయా మీర్జాపల్లి వరకు, దుబ్బాక మండలం దుంపలపల్లి–ధర్మారం వరకు బీటీ రోడ్డుకు రూ. 2.39 కోట్లు, లింగుపల్లి–శేరిపల్లి బందారం రోడ్డుకు రూ. 18.50 కోట్లు, తొగుట మండలం మెట్టు–బండారిపల్లి రోడ్డుకు రూ. 18.50 కోట్లు, బంజేరుపల్లి–దౌల్తాబాద్ మండలం దొమ్మాట రోడ్డుకు రూ. 13.50 కోట్లు, తుక్కాపూర్ నుంచి ఘన్‌పూర్ వరకు రూ. 40 లక్షలు, దుబ్బాక మండలం అప్పనపల్లి–హసన్‌మీరాపూర్ రోడ్డుకు రూ. 13.50 కోట్లు, బల్వంతాపూర్ నర్లేంగడ్డ–దుంపలపల్లి రోడ్డుకు రూ. 13.50 కోట్లు, రాజక్కపేట నుంచి సిరిసిల్ల రాజన్న జిల్లా ముస్తాబాద్ మండలం బదనకంటి రోడ్డుకు రూ. 30 కోట్లు, బొప్పాపూర్ నుంచి లచ్చపేట వరకు రూ. 18.50 కోట్లు, ఆకారం నుంచి రఘోత్తంపల్లి వరకు రూ. 15 కోట్లు మంజూరు చేయాలని విన్నవించినట్లు వెల్లడించారు. దుబ్బాక నియోజకవర్గంలో డబుల్ బెడ్రూం పనులు చురుగ్గా సాగుతున్నాయని, మరో వేయి ఇళ్లు మంజూరు చేస్తే ఇళ్లులేని పేదలందరికీ సొంతింటి కళ నెరవేరుతుందని సీఎం దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. నియోజకవర్గంలో అసంపూర్తిగా ఉన్న కమ్యూనిటీ హాల్స్, అంగన్‌వాడీ కేంద్రాలు, షాదీఖానాలు, ప్రహరీల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని సీఎంకు విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. దుబ్బాకలో జరుగుతున్న అభివృద్ధి పనుల తీరుతెన్నులు ముఖ్యంగా సీఎం కేసీఆర్ చిన్ననాడు చదివిన బడి నిర్మాణపు పనులు, రామసముద్రం చెరువు అభివృద్ధిపై ప్రత్యేకంగా అడిగి తెలుసుకున్నారని తెలిపారు. నియోజకవర్గంలో అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని తానే స్వయంగా వచ్చి ప్రారంభిస్తానని సీఎం చెప్పినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.

ఘనంగా పూలే జయంతి

దుబ్బాక/ రాయపోలు/తొగుట: భారతదేశపు మొట్టమొదటి ఉపాధ్యాయురాలు సావిత్రీబాయి పూలే 187వ జయంతి వేడుకలను దుబ్బాక నియోజకవర్గంలో బుధవారం ఘనంగా నిర్వహించారు.సావిత్రి బాయి పూలే జయంతిని పురస్కరించుకోని పలు సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.



దుబ్బాక: రామక్కపేట గురుకుల పాఠశాలలో నివాళులు అర్పిస్తున్న టీచర్లు



తొగుట: ఘనపురంలో వేడుకల్లో ఉపాధ్యాయులు

డిగ్రీ కళాశాల ఏర్పాటుకు ఉద్యమం

మిరుదొడ్డి(దుబ్బాక): మండల కేంద్రమైన మిరుదొడ్డిలో డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేసే వరకు ఉద్యమిస్తామని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు తోట కమలాకర్‌రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం మిరుదొడ్డిలో అసంపూర్తిగా ఉన్న డిగ్రీ కళాశాల భవనం వద్ద విద్యార్థులతో కలిసి ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మిరుదొడ్డిలో అసంపూర్తిగా ఉన్న కళాశాల భవనాన్ని పూర్తి చేసి 2018–19 విద్యా సంవత్సరానికి డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. అందుకు ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డి ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు మొగుళ్ల ఐలయ్య, వసులకాడి రమేశ్, ముక్కపల్లి రాజు, నక్క సాయి తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల పరిశీలన

రాయపోలు(దుబ్బాక): ప్రభుత్వ పాఠశాలల పనితీరు, విద్యార్థుల సామర్థ్యంపై మానిటరింగ్ బృందం అధ్యయనం చేసింది. దౌల్తాబాద్, రాయపోలు మండలాల్లో బుధవారం బృందం సభ్యులు పర్యటించారు. దౌల్తాబాద్, రాయపోలు మండల కేంద్రాలలోని ప్రాథమిక పాఠశాలలను, అనాజీపూర్‌లోని ఉన్నత పాఠశాలలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అలాగే విద్యార్థుల సామర్థ్యంపై ఆరా తీశారు. బృందం సభ్యుడు శ్రీనివాస్‌తో పాటు స్థానిక ఎంఈఓ నర్సమ్మ ఉన్నారు.

టీపీటీఎఫ్ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

తొగుట(దుబ్బాక):

తెలంగాణ ప్రాంత టీచర్స్ ఫెడరేషన్ నూతన క్యాలెండర్‌ను ఎంఈఓ సత్తు యాదవరెడ్డి బుధవారం మండల వనరుల కేంద్రం వద్ద ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదోతరగతి ఫలితాల్లో మండలాన్ని జిల్లాకు ఆదర్శంగా నిలపాలని కోరారు. కొత్త ఏడాదిలో ఉపాధ్యాయులకు మేలు జరగాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం జిల్లా ఉపాధ్యక్షుడు జనార్దన్‌రెడ్డి మాట్లాడుతూ సీపీఎస్ విధానాన్ని రద్దుచేసి పాత విధానాన్ని అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షకార్యదర్శులు రాములు, రవీందర్ రెడ్డి, జిల్లా కౌన్సిలర్లు పృథ్వీధర్‌రావు, పరమేశ్వర్‌రెడ్డి, కృష్ణమోహన్, శ్రీనివాస్, బ్రంహ్మచారి, షేక్ మదార్ పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ



రాజునాయక్
అంశం : విద్య
డిగ్రీకాలేజీ ప్రిన్సిపాల్,దుబ్బాక
దుబ్బాకరూరల్(దుబ్బాక):



సాక్షి:కాలేజీలో విద్యార్థులు ఎంతమంది?
జవాబు:190 మంది విద్యార్థులున్నారు.
సాక్షి:తరగతులు ఏ సమయం నుంచి ప్రారంభమవుతాయి?
జవాబు:ఉదయం9:30 నుంచి 3:30 వరకు నిర్వహిస్తున్నాం.
సాక్షి:ఏఏ గ్రూపులు ఉన్నాయి?
జవాబు:బీఏ,బీజెడ్సీ,ఎంపీసీ, బీకామ్‌జనరల్‌గ్రూపులు ఉన్నాయి.
సాక్షి:బీఏలో ఎంతమంది విద్యార్థులు ఉన్నారు?
జవాబు:బీఏ–హెచ్‌ఈపీ, ఈఈపీ ప్రథమ సంవత్సరంలో–54 బీకామ్ జనరల్–23, బీజెడ్సీ –30, ఎంపీసీ–22 మంది ఉన్నారు.
సాక్షి:ద్వితీయ సంవత్సరంలో ఎంతమంది విద్యార్థులు ఉన్నారు
జవాబు:బీఏ–హెచ్‌ఈపీ, ఈఈపీ ద్వితీయ సంవత్సరంలో–24,బీజెడ్సీ–08, ఎంపీసీ–02 మంది ఉన్నారు.
సాక్షి:తృతీయ సంవత్సరంలో ఎంతమంది విద్యార్థులు ఉన్నారు?
జవాబు:బీఏ–హెచ్‌ఈపీ, ఈఈపీ తృతీయ సంవత్సరంలో–15, బీజెడ్సీ–11, ఎంపీసీ–03,బీకామ్ జనరల్–03 మంది ఉన్నారు.
సాక్షి:ఫైనల్ పరీక్షలను ఎప్పటి నుంచి నిర్వహిస్తారు?
జవాబు:మార్చి నెలలో ఫైనల్ పరీక్షలను నిర్వహిస్తారు.
సాక్షి:విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారా?
జవాబు:ఉపాధి అవకాశాలపై కెరీర్ గైడెన్స్ నిర్వహిస్తున్నాం.





జగదేవ్‌పూర్(గజ్వేల్): టీఆర్‌ఎస్ పోలీట్‌బ్యూరో సభ్యుడు ఎర్రోల్ల శ్రీనివాస్‌కు మంగళవారం ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా ప్రభుత్వం నియమించింది. బుధవారం జగదేవ్‌పూర్ మండల టీఆర్‌ఎస్ అధ్యక్షుడు గుండా రంగారెడ్డి హైదరాబాద్‌లోని శ్రీనివాస్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందించి కృతజ్ఞతలు తెలిపారు.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9010144459

డంపింగ్ యార్డులు పూర్తయ్యేనా?

- ప్రారంభం కానీ డంపింగ్ యార్డు నిర్మాణ పనులు
- ఇబ్బందులు పడుతున్న ప్రజలు
- స్థల సమస్యతో ప్రారంభం కాని పనులు

జగదేవ్‌పూర్(గజ్వేల్):

మండలంలో డంపు యార్డుల నిర్మాణాలు కళగానే మిగిలిపోతున్నాయి. పట్టించుకోవాల్సిన అధికారులు ఆదిశగా చర్యలు తీసుకోవడం లేదు. ఫలితంగా నిర్మాణాలు పూర్తికాకపోవడంతో ప్రజలు తిప్పలు పడాల్సిన పరిస్థితి. జగదేవ్‌పూర్ పాత మండలంలో మొత్తం 23 గ్రామ పంచాయతీలు. 17 మధిర గ్రామాలు ఉన్నాయి. అయితే గతేడాది అన్ని గ్రామాల్లో డంపుయార్డుల నిర్మాణ పనులు చేపట్టాలని ఈజీఎస్ నుంచి నిధులు మంజూరు చేశారు. గ్రామ జనాభాను బట్టి డంపుయార్డులను నిర్మించుకోవాలి. గతేడాది 'గడా' అధికారి హన్మంతరావు పలుమార్లు మండల కార్యాలయంలోని డంపుయార్డు నిర్మాణలపై సమీక్ష నిర్వహించారు. సమీక్ష అధికారులతో మాట్లాడుతూ ఆయా గ్రామాల్లో ప్రభుత్వ స్థలాలను గుర్తించి వెంటనే పనులు ప్రారంభించాలని అధికారులకు ఆదేశించారు. అయినా అడుగు ముందుకు పడలేదు. స్థలాల సేకరణే నెలల తరబడి చేపట్టారు. అయినా ఇంత వరకు డంపుయార్డు కోసం స్థలాలను గుర్తించకపోవడం గమనార్హం. కొన్ని గ్రామాల్లో వైకుంఠధామాల ప్రక్కన స్థలాన్ని కేటాయించగా చెత్తతో పొల్యూషన్ ఉంటుందన్నా ముందస్తు ఆలోచనతో వైకుంఠధామాల ప్రక్కన గుర్తించి స్థలాల్లో డంపుయార్డు నిర్మాణలను విరమించుకున్నారు. అయినప్పటికి ఇప్పటి వరకు రెండు గ్రామాలు తిమ్మాపూర్, చిన్నకిష్టాపూర్ గ్రామాల్లో తప్పా మిగతా గ్రామాల్లో నిర్మాణాలు చేపట్టలేదు. దీంతో ఆయా గ్రామాల్లో చెత్త చెదారం రోడ్డు పక్కన దర్శనమిస్తుంది.



జగదేవ్‌పూర్‌లో రోడ్డు పక్కన చెత్తచెదారం

స్థలాల కొరతతో.. ఇళ్ల పక్కన్నే చెత్త...

డంపుయార్డు నిర్మాణాలకు ముఖ్యంగా స్థలాల సమస్య ఏర్పడుతోంది. చాలా గ్రామాల్లో ఊరికి దూరంగా ప్రభుత్వ స్థలాలు లేకపోవడంతో నిర్మాణ పనులు ముందుకు సాగడం లేదు. దీంతో గ్రామాల్లో సేకరించిన చెత్తను ఊరి దగ్గరలోనే పడేస్తున్నారు. దీంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కొన్ని గ్రామాల్లో అయితే చెత్తను ఎక్కడ పడితే అక్కడే వేస్తున్నారు. దీంతో దోమలు, ఈగలు వృద్ధి చెంది ప్రజలు రోగాల బారీన పడుతున్నారు.

త్వరలోనే ప్రారంభిస్తాం..



మండలంలోని రెండు గ్రామాల్లో తప్పా మిగతా గ్రామాల్లో డంపుయా ర్డు నిర్మాణ పనులు ప్రారంభం కాలేదన్న మాట వాస్తవమే. అయితే చాలా గ్రామాల్లో స్థల సమస్యతో పనులను ప్రారంభించలేదు. కొన్ని గ్రామాల్లో వైకుంఠదామాల పక్కన స్థలాలు ఉండగా అక్కడ నిర్మాణ పనులు చేపడితే పొల్యూషన్ ప్రభావం ఉంటుందని పై అధికారుల సూచనల మేరకు నిర్మాణ పనులు ప్రారంభించలేదు. వెంటనే స్థలాలను గుర్తించి పనులు ప్రారంభిస్తాం.

–ఎంపీడీఓ పట్టాభి రామారావు

న్యూస్ బాక్స్

సీఎంను కలిసిన నరేంద్రనాథ్



గజ్వేల్‌రూరల్: ముఖ్యమంత్రి కేసీఆర్‌ను టీఆర్‌ఎస్ ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్‌చార్జి చాగన్ల నరేంద్రనాథ్ హైదరాబాద్‌లోని ప్రగతిభవన్‌లో కలిశారు. నూతన సంవత్సరం సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

'డబుల్'ను పరిశీలించిన కలెక్టర్



ములుగు(గజ్వేల్): కొండపోచమ్మ ప్రాజెక్ట్ కింద ముంపుకు గురవుతున్న ములుగు మండలంలోని మామిడ్యాల, బహిలంపూర్, తానెదార్‌పల్లి గ్రామస్తులకు తున్కిబొల్లారంలో కేటాయించిన డబుల్ బెడ్ రూం ఇళ్ల స్థలాన్ని, లేఅవుట్ల పురోగతిని జిల్లా కలెక్టర్ వెంకట్రామరెడ్డి బుధవారం సాయంత్రం పరిశీలించారు. కార్యక్రమంలో కలెక్టర్‌తో జాయింట్ కలెక్టర్ పద్మాకర్,ఆర్డీఓవిజయేందర్‌రెడ్డి,ప్రజలు పాల్గొన్నారు.

శుభాకాంక్షలు తెలిపిన ఎస్సీసెల్ నాయకులు



గజ్వేల్‌రూరల్: ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా కాంగ్రెస్ మాజీ మంత్రి గీతారెడ్డి, ఉమ్మడి జిల్లా అధ్యక్షురాలు సునీతాలక్ష్మారెడ్డిలకు కాంగ్రెస్ ఎస్సీసెల్ ఉమ్మడిజిల్లా అధ్యక్షుడు గాలెంక నర్సింలు శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం గీతారెడ్డి, సునీతాలక్ష్మారెడ్డిల నివాసాలకు వెళ్లి వారికి పుష్పగుచ్ఛాలు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు మోహన్, శివకుమార్, వెంకటస్వామి, యాదగిరి, అయిలయ్య, సత్తయ్య, యాదగిరి, పోచయ్య తదితరులు ఉన్నారు.

అభివృద్ధికి సహకరించాలి



మాట్లాడుతున్న 'గడా' ఓఎస్డీ హన్మంతరావు

గజ్వేల్: ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులకు భూసేకరణ పెద్ద ఎత్తున జరుగుతున్న నేపథ్యంలో నిర్వాసితులు సహకరించాలని గడా' ఓఎస్‌డీ హన్మంతరావు అన్నారు. బుధవారం గజ్వేల్‌లోని ఆర్డీఓ కార్యాలయంలో నగర పంచాయతీ పరిధిలోని ముట్రాజ్‌పల్లిలో అసైన్డ్ పట్టాదారులతో సమావేశం నిర్వహించారు. ముట్రాజ్‌పల్లిలోని ప్రభుత్వ స్థలాల్లో మల్లన్నసాగర్ రిజర్వాయర్ నిర్వాసితులకు ఇళ్లు నిర్మించే ఆలోచనతో ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. అసైన్డ్‌దారులకు పరిహారమిచ్చి ఈ ప్రక్రియను చేపడుతామన్నారు. అందరు అభివృద్ధికి సహకరించాలని కోరారు. సమావేశంలో గజ్వేల్ ఆర్డీఓ విజయేందర్‌రెడ్డి, తహసీల్దార్ నిర్మల, గజ్వేల్–ప్రజ్ఞాపూర్ నగర పంచాయతీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, వైస్‌చైర్మన్ దుంబాల అరుణ తదితరులు పాల్గొన్నారు.

వాటర్‌షెడ్ పనుల పరిశీలన

జగదేవ్‌పూర్(గజ్వేల్): మండలంలోని మందాపూర్‌లో పీస్ సంస్థ ఆధ్వర్యంలో కొనసాగుతున్న వాటర్‌షెడ్ పనులను బుధవారం సాయంత్రం నాబార్డు ఏజీఎం రమేశ్‌కుమార్ పరిశీలించారు. అనంతరం గ్రామసభ ఏర్పాటు చేసి పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాబార్డు, గొద్రెజ్ ఆధ్వర్యంలో గ్రామంలోని రూ. 4 కోట్ల నిధులతో వాటర్‌షెడ్ పనులు జరుగుతున్నాయని చెప్పారు. వాటర్‌షెడ్ పనులతో వాన నీరు భూమిలోకి ఇంకి భూగర్భజాలాలు పెరుగుతాయని తెలిపారు. కార్యక్రమంలో గోద్రెజ్ కంపెనీ ప్రతినిధి కరుణాకర్, పీస్ సంస్థ డైరెక్టర్ నిమ్మయ్య, సిబ్బంది మురళి, రాంచంద్రం, మల్లేశం రైతులు పాల్గొన్నారు.

మందకృష్ణ అరెస్టు సరైంది కాదు

గజ్వేల్‌రూరల్: ఎస్సీ వర్గీకరణ కోసం అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకువెళ్లాలని డిమాండ్ చేస్తూ దీక్ష చేస్తున్న మందకృష్ణ మాదిగను పోలీసులు అరెస్టు చేయడం సరైంది కాదని ఎంఎస్‌ఎఫ్, ఎమ్మార్పీఎస్ నాయకులు అన్నారు. ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ బుధవారం మండల పరిధిలోని కొడకండ్ల వద్ద ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు.కార్యక్రమంలో ఎంఎస్‌ఎఫ్ నాయకులు ముంద్రాతి కృష్ణ, ఎమ్మార్పీఎస్ నాయకులు గిరిబాబు, మహేశ్, శైలేశ్, శ్రీకాంత్, భాను, ప్రశాంత్, కనకయ్య, నాగరాజు, నాయకులు ఆంజనేయులు ఉన్నారు.

లోకల్ వాయిస్

సూచికల బోర్డులను సరిచేయాలి



ములుగు(గజ్వేల్): మండలంలోని కొట్యాల్, అల్లీనగర్, భవానందపూర్ వెళ్లే రోడ్డులో మూల మలుపుల వద్ద కొన్నిచోట్ల వంగిపోయి ఉన్న ప్రమాద సూచికల బోర్డులను సరిచేయడంతో పాటు లేనిచోట్ల కొత్తగా బోర్డులు ఏర్పాటు చేయాలి. బోర్డుల ఏర్పాటుతో ప్రయాణికులు మలుపులను గమనించి వెళ్లడంతో ప్రమాదాలు చోటుచేసుకునే అవకాశం ఉండదు.

–సత్యనారాయణ, భవానందపూర్

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో...



వెండితెర



గజ్వేల్:హలో
(యాదగిరి)-11.00,2.00,6.009.00
గజ్వేల్:MCA (సంతోష్) -
11.00,2.00,6.009.00
దుబ్బాక:హలో
(శ్రీనివాస)-11.00,2.00,6.009.00

న్యూస్ బాక్స్

'స్వచ్ఛ' నగర పంచాయతీకి సహకరించాలి

గజ్వేల్‌రూరల్: స్వచ్ఛ నగర పంచాయతీకి ప్రతి ఒక్కరూ సహకరించాలని గజ్వేల్–ప్రజ్ఞాపూర్ నగర పంచాయతీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ పిలుపునిచ్చారు. బుధవారం పట్టణంలోని స్థానిక నగర పంచాయతీ కార్యాలయంలో టీస్టాల్, మిర్చీబండి, పానీపూరి తదితర చిరువ్యాపారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ నగర పంచాయతీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారన్నారు. ఇందులో భాగంగా ముఖ్యంగా నగర పంచాయతీలో అపరిశుభ్రత లేకుండా తీర్చిదిద్దాలనే ధృడ సంకల్పంతో ముందుకు సాగుతున్నామన్నారు. సమావేశంలో నగర పంచాయతీ కమిషనర్ కృష్ణారెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ లక్ష్మయ్య, చిరువ్యాపారులు పాల్గొన్నారు.

రుణాలు లబ్ధిదారులకు చేరేలా చూడాలి

గజ్వేల్‌రూరల్:

లబ్ధిదారులకు రుణాలు చేరడంతో పాటు వాటిని సద్వినియోగం చేసుకునేలా అధికారులు చూడాలని ఎల్డీఎం, లక్ష్మీప్రసాద్, నాబార్డు ఏజీఎం రమేశ్ సూచించారు. బుధవారం గజ్వేల్ పట్టణంలోని మండల పరిషత్ సమావేశమందిరంలో జరిగిన మండల స్థాయి బ్యాంకర్ల సమావేశం(జేఎల్ ఎంబీసీ)లో వారు మాట్లాడుతూ బ్యాంకుల ద్వారా అందిస్తున్న రబీ రుణాలు, పంటల బీమా, స్వయం సహాయక సంఘాలకు రుణాలు, స్త్రీనిధి ద్వారా స్వయం ఉపాధి పథకాలకు సంబంధించిన రుణాలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ కార్పొరేషన్ రుణాలపై అవగాహన కల్పించడంతో పాటు అర్హులైన వారికి అందేలా చూడాలన్నారు. రైతులు, స్వయం సహాయక సంఘాల మహిళలకు అందిస్తున్న రుణాలు క్షేత్రస్థాయిలో అమలు జరిగేలా చూడాలన్నారు. కార్యక్రమంలో నాబార్డు డైరెక్టర్ శెట్టిరాజు, డీఆర్డీఏ ఏపీడీ శ్రీనివాస్, ఎస్‌బీఐ ఏడీబీ బ్యాంకు మేనేజర్ కృష్ణ సముద్రాల, గజ్వేల్, జగదేవ్‌పూర్, రాయపోల్ మండలాల ఎస్‌బీఐ, ఏపీజీవీబీ, ఆంధ్రాబ్యాంక్, కెనరాబ్యాంక్ శాఖల మేనేజర్లు, దౌల్తాబాద్ ఎంపీడీఓ వెంకటేశ్వర్‌రెడ్డి, గజ్వేల్ వ్యవసాయాధికారి ప్రవీణ్, గజ్వేల్ ఈఓపీఆర్డీ యాదయ్య, దౌల్తాబాద్ ఈఓపీఆర్డీ మహేందర్, ఐకేపీ ఏపీఎంలు, సీసీలు తదితరులు పాల్గొన్నారు.

శుభాకాంక్షలు



జగదేవ్‌పూర్(గజ్వేల్): మేజర్ గ్రామ పంచాయతీ జగదేవ్‌పూర్ సర్పంచ్ కొంపల్లి కరుణాకర్ బుధవారం హైదరాబాద్‌లోని రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావును మంత్రి నివాసంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. బొకే అందించి హ్యాపీ న్యూ ఇయర్ అంటూ తెలపగా మంత్రి హరీశ్‌రావు శుభాకాంక్షలు చెప్పినట్లు సర్పంచ్ కరుణాకర్ తెలిపారు. ఆయన వెంట టీఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

ఘనంగా సీతారాముల కల్యాణం

వర్గల్(గజ్వేల్): పునర్వసు మహోత్సవ వేడుకలతో వర్గల్ మండలం పాములపర్తి కోదండరామ క్షేత్రం అలరారింది. బుధవారం శ్రీరామ చంద్రమూర్తి జన్మ నక్షత్రమైన పునర్వసును పురస్కరించుకుని సీతారాముల కల్యాణం నేత్రపర్వం చేసింది. ఈ మహోత్సవం సందర్భంగా ఆలయాన్ని పూలతో అలంకరించారు. తెల్లవారు జామున ఆలయ వ్యవస్థాపక సభ్యుడు ఎస్ హన్మంతరావు నేతృత్వంలో భక్తజన పరివారం నగర సంకీర్తన జరిపారు. అనంతరం ఆలయంలో కొలువుదీరిన లక్ష్మణ సమేత శ్రీసీతారామచంద్ర మూర్తులకు వేదపండితులు అభిషేక పూజలు జరిపారు. వివిధ రకాల పూలమాలలతో మూల విరాట్టులను సర్వాలంకార శోభితులను చేశారు. పారాయణాది పూజలు చేశారు. కల్యాణోత్సవంలో భాగంగా ఉదయం 11 గంటలకు ఆలయ మండపంలో ప్రత్యేకంగా అలంకరించిన కల్యాణ వేదికపై సీతమ్మవారిని, రామచంద్రమూర్తిని ఆసీనులు చేశారు. లక్ష్మణమూర్తి సాక్షిగా భక్తజన సమక్షంలో ఎదుర్కోలు, యజ్ఞోపవిత ధారణ, జిలకర బెల్లం ధారణ తదితర వివాహ తంతు నిర్వహించారు. సుముహూర్త వేళ స్వామి వారు సీతమ్మ మెడలో మంగళ సూత్ర ధారణ చేశారు. కల్యాణ దాతలు తూంకుంట శ్రీనివాస్‌రెడ్డి దంపతులతో అంగరంగ వైభవంగా కల్యాణ మహోత్సవం కొనసాగింది. అనంతరం నవదంపతులైన శ్రీసీతారామచంద్ర మూర్తులకు భక్తజనం ఒడిబియ్యం సమర్పించుకున్నారు. తీర్థప్రసాదాలు స్వీకరించి తరించారు. సాయంత్రం నవదంపతుల పల్లకిసేవ నిర్వహించారు.



తలంబ్రాలు సమర్పిస్తున్న కల్యాణ దాతలు

లిఖిత రామనామాలతో అభిషేకం



గజ్వేల్‌రూరల్: కోటి లిఖిత అమృత రామనాలతో శ్రీరామునికి బుధవారం అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా రామకోటి భక్తసమాజం వ్యవస్థాపకుడు రామకోటి రామరాజు మాట్లాడుతూ బుధవారం ధనుర్మాసం మరియు పునర్వసు నక్షత్రం(శ్రీ రాముడి జన్మనక్షత్రం)ను పురస్కరించుకొని గజ్వేల్ పట్టణంలోని 'శ్రీ రామకోటి భక్తసమాజం' ఆధ్వర్యంలో అద్దాల మందిరంలో కోటి లిఖిత రామనామాలతో శ్రీ సీతారామచంద్రుల వారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించడం జరిగిందన్నారు. శ్రీరామ అంటే సమస్త శుభాలు కలుగుతాయన్నారు. ప్రతి ఒక్కరూ రామనామాన్ని లిఖించి తరలించాలని, భగవన్నామ స్మరణనే ఉత్తమ మార్గమమన్నారు. కార్యక్రమంలో రామకోటి భక్తసమాజం సభ్యులు సత్యనారాయణ, లక్ష్మయ్య, రాములు, స్వామి,బాలకృష్ణపాల్గొన్నారు.

అందరి సహకారంతో అభివృద్ధి

కొండపాక (గజ్వేల్): ప్రజల, పంచాయతీ పాలకవర్గం సహకారంతో గ్రామాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తానని దుద్దెడ సర్పంచ్ (సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు) పెద్దంకుల శ్రీనివాస్ అన్నారు. మండల పరిధిలోని దుద్దెడలో బుధవారం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో పందులతో పారిశుధ్య లోపం ఏర్పడడంతో పాటు కోతులు ఇంటి పెకప్పులను నష్టం చేస్తున్నాయంటూ గ్రామస్తులు గ్రామసభ దృష్టికి తెచ్చారు. గ్రామంలోని మురుగు నిలవ్వకుండా గ్రామ శివారులో గల వాగు వరకు ప్రత్యేకంగా కాల్వ నిర్మాణం చేయించాలని ప్రజలు అన్నారు. అక్కడక్కడా అసంపూర్తిగా మిగిలిపోయిన సీసీరోడ్లు, మురుగు కాల్వల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. మురుగును గ్రామ శివారులో గల వాగు వరకు తీసుకెళ్లేందుకు కాల్వ నిర్మాణం, ఇటీవల నిర్మించిన శ్మశాన వాటికలోనే మృతదేహాలను దహనం చేయాలని, పందుల బెడదను నివారించేందుకు ప్రత్యేక చర్యలు చేపడతామని తీర్మానాలు చేశారు.కార్యక్రమంలో ఉపసర్పంచ్ బాల్‌నర్సు, పంచాయతీ కార్యదర్శి మల్లేశం, నాయకులు గోనె శ్రీనివాస్, దేశాయిరెడ్డి, రఘు, రామస్వామి, ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం మండల అధ్యక్షుడు పంజ కిష్టయ్య, వార్డు సభ్యులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పూలే జయంతి

గజ్వేల్‌రూరల్/ జగదేవ్‌పూర్,కొండపాక: భారతదేశపు మొట్టమొదటి ఉపాధ్యాయురాలు సావిత్రీబాయి పూలే 187వ జయంతి వేడుకలను గజ్వేల్ నియోజకవర్గంలో బుధవారం ఘనంగా నిర్వహించారు.సావిత్రి బాయి పూలే జయంతిని పురస్కరించుకోని పలు సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.




జగదేవ్‌పూర్‌లో విద్యార్థులు



జగదేవ్‌పూర్‌లో..



గజ్వేల్‌లో..



కొండపాకలో..

స్వచ్ఛ పోలీస్‌స్టేషన్ లక్ష్యం

జగదేవ్‌పూర్(గజ్వేల్): స్వచ్ఛ పోలీస్‌స్టేషన్‌గా మార్చడమే తమ లక్ష్యమని ఎస్ఐ శ్రీశైలం అన్నారు. రెండు రోజులుగా పోలీస్‌స్టేషన్‌లో పోలీస్ సిబ్బందితో కలిసి పోలీస్‌స్టేషన్ ఆవరణలో స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. అవరణలోని ఉన్నా చెత్తను, పిచ్చిగడ్డిని తొలగించి చీపుర్లతో ఊడ్చిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగదేవ్‌పూర్ పోలీస్‌స్టేషన్‌ను జిల్లాలోనే పచ్చదానం ఆహ్లదకరమైన పీఎస్‌గా మార్చడమే తన లక్ష్యమన్నారు. అందులో భాగంగానే రెండు రోజుల నుంచి స్వచ్ఛభారత్..స్వచ్ఛ తెలంగాణ..స్వచ్ఛ పోలీస్‌స్టేషన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది రమణరెడ్డి, అశోక్, స్వామి, ఉపేందర్, శ్రీనివాస్, భాస్కర్, శ్రీను, పరశురాం పాల్గొన్నారు.

డీసీసీబీ చైర్మన్‌పై దుష్ప్రచారం వద్దు

కొండపాక (గజ్వేల్): కొండపాకలో చోటు చేసుకున్న కులాల మధ్య గొడవల్లో డీసీసీబీ చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డికి ఎలాంటి సంబంధం లేదని స్థానిక సర్పంచ్ ఏర్పుల భూలక్ష్మి, ఎంపీటీసీలు ఆరుట్ల లక్ష్మి, కోరమైన బాలమణీ (ఎస్సీలు) కొట్టి పారేశారు. . మండల కేంద్రమైన కొండపాకలో బుధవారం వారు మాట్లాడుతూ ఏ కులం వారితోనైనా ప్రేమగా ఆప్యాయంగా ఉండే డీసీసీబీ చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డిపై కొందరు రాజకీయ కక్షతో కులాల మధ్య గొడవలకు లాగుతుండటం బాధాకరమన్నారు.

ఇంటర్వ్యూ



సింగం సత్తయ్య
అంశం : గ్రామాభివృద్ధి
జెడ్పీటీసీ



ములుగు(గజ్వేల్):

సాక్షి: జెడ్పీటీసీ పదవి ఎప్పుడు చేపట్టారు?
జవాబు: మూడున్నర ఏళ్లు పూర్తయింది.
సాక్షి: మీ స్వగ్రామం ఎక్కడ?
జవాబు: ములుగు మండలంలోని కాశిరెడ్డిపల్లి గ్రామం.
సాక్షి: మీరు రాజకీయంలో చేరి ఎన్నేళ్లవుతుంది?
జవాబు: నేను రాజకీయ ప్రవేశం చేసి 13 ఏళ్లవుతుంది.
సాక్షి: జెడ్పీటీసీగా ఎన్నిక కాకముంద ఏమైన పదవులు చేపట్టారా?
జవాబు: మా సొంత గ్రామమైన కాశిరెడ్డిపల్లిలో 2006లో ప్రజలు నన్ను సర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.
సాక్షి: సర్పంచ్ పదవిలో కొనసాగినప్పుడు గ్రామాన్ని ఏవిధంగా అభివృద్ధి చేశారు?
జవాబు: నేను సర్పంచ్‌గా ఎన్నిక కాకముందూ మాగ్రామం అభివృద్ధికి దూరంగా ఉండేది. నేను గ్రామాన్ని అభివృద్ధి చేస్తానన్న నమ్మకంతోనే ఎన్నుకున్నారు. వారి సహాయ సహకారాలతో గ్రామాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి పరచడం జరిగింది.
సాక్షి: జెడ్పీటీసీగా గ్రామాల్లో ప్రధానంగా ఎలాంటి సమస్యలపై దృష్టి సారించారు?
జవాబు: ప్రజలకు తాగనీటి ఎద్దడి తలెత్తకుండా మండలంలోని అన్ని గ్రామాల్లో రూ. 22 లక్షల నిధులను వెచ్చించి బోరుబావులు తవ్వించడం జరింగింది.
సాక్షి: జెడ్పీటీసీగా ఏయే అభివృద్ధి పనులు చేపట్టారు?
జవాబు: మురుగు కాల్వలు, సీసీరోడ్లు పూర్తి చేయడం జరిగింది.

హలో సాక్షి..
హుస్నాబాద్ : 94909 77500
హుస్నాబాద్ రూరల్ : 94409 45276
కోహెడ : 94415 70891
కోహెడ రూరల్: 99496 57888
అక్కన్నపేట : 96664 97071
మద్దూరు: 78937 87844

సాక్షి సిద్దిపేట
మన హుస్నాబాద్
గురువారం | జనవరి | 4 | 2018



ముర్రికి కాల్వను పూడ్చిన 'మిషన్'



హుస్నాబాద్‌రూరల్: మండలంలోని తోటపల్లిలో మిషన్ భగీరథ పైపులైన్ ఏర్పాటులో నిర్లక్ష్యం కారణంగా మురుగు కాల్వల్లో మట్టి పడి పూడుకు పోయాయి. దీంతో నీరు పోక ప్రజలు అవస్థలు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9490977500

ఇంకెన్నాళ్లు..?

- నత్తనడకన మార్కెట్ కమిటీ కార్యాలయ నిర్మాణం
- అద్దెభవనంతో అవస్థలు
- బిల్లులు రాలేదని రెండు నెలల క్రితం పనులు ఆపిన కాంట్రాక్టర్
- అద్దె భవనంలో కొనసాగలేక అవస్థలు
- త్వరగా నిర్మాణం పూర్తి చేయాలని రైతుల వినతి



అద్దె భవనంలో కొనసాగుతున్న వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం



గిద్దెబండ వద్ద నిలిచిపోయిన మార్కెట్ కమిటీ కార్యాలయ నిర్మాణం

కోహెడ(హుస్నాబాద్): మండలంలోని వెంకటేశ్వర్లపల్లిలో నిర్మిస్తున్న కోహెడ వ్యవసాయ మార్కెట్ కార్యాలయ నిర్మాణ పనులు నత్తనడకన సా..గుతున్నాయి. బిల్లు మంజూరు కాలేదని రెండు నెలల క్రితం నిర్మాణ పనులను కాంట్రాక్టర్ నిలిపివేశారు. కార్యాలయం నిర్వహణ అద్దె భవనంలో సాగుతుండడంతో రైతులు, పాలకవర్గ సభ్యులు అవస్థలు పడుతున్నారు.

రూ.28లక్షలు మంజూరు..

కోహెడ మార్కెట్ కార్యాలయ భవన నిర్మాణానికి మార్కెటింగ్ శాఖ నుంచి రూ.28 లక్షలు మంజూరయ్యాయి. నిర్మాణం పనులకు ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ గత సంవత్సరం జూలై 25న శంకుస్థాపన చేశారు. కానీ కాంట్రాక్టర్ అలసత్వంతో పనులు ఆశించిన మేర ముందుకు సాగడం లేదన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఇప్పటి వరకు నిర్మాణ పనులు కేవలం స్లాబ్ లెవల్ పిల్లర్ల వరకు మాత్రమే పూర్తయింది. దీంతో భవన నిర్మాణం ఇంకా ఎప్పుడు పూర్తవుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. పనుల జాప్యంపై రైతులు ఆగ్రహం వ్యక్తం అవుతోంది. పనులు త్వరగా పూర్తి చేసేలా అధికారులు, ప్రజాప్రతినిధులు చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

నిర్మాణం త్వరగా పూర్తి చేయాలి..



గుత్తదారు మార్కెట్ కార్యాలయం భవన నిర్మణ పనులు త్వరగా పూర్తి చేయాలి. నెలల కొద్ది పనులు అపడం సరికాదు. మార్కెట్ పనుల కోసం కోహెడ వరకు పోవాల్సి వస్తుంది. పనులు వేగంగా పూర్తి అయ్యేలా చూడాలి.
– దనబోయిన వెంకటయ్య, రైతు వెంకటేశ్వర్లపల్లి

రెండు రోజుల్లో పనులు ప్రారంభం అవుతాయి..



కార్యాలయ నిర్మాణ పనులు రెండు రోజుల్లో ప్రారంభం చేస్తామని కాంట్రాక్టర్ తెలిపారు. బిల్లు మంజూరు కోసం కాంట్రాక్టర్ పనులు నిలిపివేసిన విషయం వస్తావమే. నిర్మణ పనులు మార్చిలోగా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటాం.
– తైదాల రవి, చైర్మన్, కోహెడ వ్యవసాయ మార్కెట్ కమిటీ

న్యూస్ బాక్స్

వృత్తి పనుల వారికి పరిహారం అందించాలి

హుస్నాబాద్: గౌరవెల్లి ప్రాజెక్టు నిర్వాసితులవుతున్న వివిధ వృత్తి పనుల వారికి 2013 భూ సేకరణ చట్టం ప్రకారం పరిహారం అందించాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు కొయ్యాడ కొమురయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాడు. బుధవారం ఆయన మాట్లాడుతూ..ప్రభుత్వం మానవీయ కోణంలో ఆలోచించి కుల వృత్తుల ఆధారంగా జీవించేవారికి అండగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. గౌరవెల్లి ప్రాజెక్టుతో వేలాది తాటి, ఈత చెట్లు మునిగిపోనున్నాయన్నారు. దీంతో అనేక మంది కల్లుగీత కార్మికుల ఉపాధి కోల్పోనున్నారని కొమురయ్య ఆవేదన వ్యక్తం చేశారు.

అనుమతి లేని బోరు బావులు సీజ్

హుస్నాబాద్‌రూరల్: మండలంలోని పొట్లపల్లిలో అనుమతులు లేకుండా వాల్టా చట్టానికి విరుద్ధంగా వేసిన రెండు బోరు బావులను బుధవారం రెవెన్యూ అధికారులు సీజ్ చేశారు. హుస్నాబాద్‌కు చెందిన పోలు కొంరయ్య పొట్లపల్లి చెరువులో వ్యవసాయ భూమి కొనుగోలు చేసి సాగు చేస్తున్నాడు. సాగు నీరు లేకపోవడంతో ఆ భూమిలో 15 రోజు కిందట రెండు బోర్లు వేశాడు. పక్క రైతుల ఫిర్యాదు మేరకు ఆర్ఐ రత్నాకర్‌రెడ్డి విచారణ చేసి బోర్లను సీజ్ చేశారు.

గుండారెడ్డిపల్లిలో గ్రామసభ



మాట్లాడుతున్న సర్పంచ్ కనకయ్య

కోహెడరూరల్(హుస్నాబాద్): మండలంలోని గుండారెడ్డిపల్లిలో సర్పంచ్ సూతారి కనకయ్య ఆధ్వర్యంలో బుధవారం గ్రామసభ నిర్వహించారు. గ్రామంలోని సమస్యలపై చర్చించారు. గ్రామ అభివృద్ధికి సహకరించాలని సర్పంచ్ కనకయ్య గ్రామస్తులకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు రజిత, కార్యదర్శి రమేశ్, రాజు, సత్యనారయణ పాల్గొన్నారు.


రాజిరెడ్డి సేవలు మరువలేనివి

- సంస్మరణ సభలో వక్తలు
- భారీగా హాజరైన వివిధ పార్టీల నేతలు, అభిమానుల

హుస్నాబాద్‌రూరల్: పొట్లపల్లి మాజీ సర్పంచ్ గా, వింగిలింవిడోగా చైర్మన్ కొమ్మెర రాజిరెడ్డి అందించిన సేవలు మరవలేనివని రాష్ట్ర హౌజ్‌ఫెడ్ మాజీ చైర్మన్ బొమ్మ శ్రీరాంచక్రవర్తి కొనియాడారు. ఇటీవల అనారోగ్యంతో మరణించిన రాజిరెడ్డి సంస్మరణ సభను బుధవారం పొట్లపల్లిలో నిర్వహించారు. సమావేశానికి ఉపాధ్యాయులు, ఉద్యోగులు, పలు పార్టీల నాయకులు భారీగా తరలివచ్చారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ..పీఏసీఎస్ చైర్మన్‌గా రైతుల సంక్షేమానికి పాటు పడ్డాడని గుర్తు చేశారు. సర్పంచ్‌గా గ్రామాభివృద్ధికి నిరంతరం కృషి చేశాడని కొనియాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కేడం లింగమూర్తి, అక్కు శ్రీనివాస్, సర్పంచ్ చుక్క శ్రీనివాస్, ఎంపీటీసీ గడ్డం మల్లవ్వ మల్లయ్య, దేవసాని రాజిరెడ్డి, బీజేపీ మండలాధ్యక్షుడు వేముల ప్రభాకర్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ కొమ్మెర నర్సింహారెడ్డి, కర్ర రవీందర్‌రెడ్డి, చిట్టి గోపాల్‌రెడ్డి, సీపీఐ నాయకుడు మాడిశెట్టి శ్రీధర్, గాలిపెల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



సభకు హాజరైన వివిధ పార్టీల నేతలు, అభిమానులు



మాట్లాడుతున్న పీసీసీ కార్యదర్శి శ్రీరాం చక్రవర్తి

లోకల్ వాయిస్

సిబ్బంది కొరత తీర్చాలి..



కోహెడ(హుస్నాబాద్): తహసీల్దార్ కార్యాలయంలో సిబ్బంది కొరతతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. ప్రజలు నిత్యం కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా పట్టించుకునే వారు కరువయ్యారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కార్యాలయంలో పూర్తి స్థాయి సిబ్బందిని నియమించి ప్రజల ఇబ్బందులు తొలగించాలి.
– ఖమ్మం వెంకటేశం, బీజేపీ మండలాధ్యక్షుడు కోహెడ

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో...


12
మన హుస్నాబాద్
సాక్షి సిద్దిపేట
గురువారం I జనవరి I 4 I 2018



వెండితెర



వెంకటేశ్వర థియేటర్:
హలో!
(ముల్కనూర్)
అన్నపూర్ణ టాకీస్:
ఎంసీఏ(మిడిల్ క్లాస్ అబ్బాయి)



మండల పరిషత్ కార్యాలయంలో..

కోహెడరూరల్(హుస్నాబాద్): ఆరు బయట మలవిసర్జనతో వ్యాధులు వస్తాయని నీతులు చెప్పే అధికారుల మాటలు వారి కార్యాలయంలో మాత్రం వర్తించవు కాబోలు..! కోహెడ మండల పరిషత్ కార్యాలయంలో మూత్రశాలల నిర్వహణను పట్టించుకునే వారు లేక ఇలా తయారయ్యాయి. దీంతో కార్యాలయానికి వచ్చే ప్రజలు తప్పని పరిస్థితిలో 'ఆరుబయట'కే వెళ్లాల్సి వస్తోంది.

నిధుల దుర్వినియోగంపై విచారణ



విచారణ చేస్తున్న ఎంపీడీఓ శ్రీనివాస్ వర్మ

మద్దూరు(హుస్నాబాద్): మండలంలోని వల్లంపట్ల గ్రామ పంచాయతీ నిధుల దుర్వినియోగంపై ఇన్‌చార్జి ఎంపీడీఓ శ్రీనివాస్ వర్మ బుధవారం విచారణ చేశారు. గతంలో ఉప సర్పంచ్ వేల్పుల రమేశ్, వార్డ్ సభ్యులు డీపీఓకు నిధుల దుర్వినియోగంపై ఫిర్యాదు చేశారు. ఉప సర్పంచ్, వార్డు సభ్యుల వాంగ్మూలాన్ని రికార్డ్ చేసుకొని పలు రికార్డులను స్వాధీనం చేసుకున్నారు. 15 రోజుల్లో నివేదికను డీపీఓకు అందించను న్నట్లు చెప్పారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీధర్ పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి భూమి పూజ

అక్కన్నపేట(హుస్నాబాద్): మండలంలోని నందారంలో బుధవారం దుర్గమ్మ ఆలయ నిర్మాణానికి ఎంపీటీసీ సభ్యుడు బానోతు భాస్కర్‌నాయక్ బుధవారం భూమి పూజ చేశారు. కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి కో ఆర్డినేటర్ అజ్మీర తిరుపతినాయక్, ఉప సర్పంచ్ లక్ష్మి, జెమలాల్, వార్డు సభ్యుడు బొమ్మ కనకయ్య, బానోతు మోతిలాల్, అజ్మీర అనిల్, బానోతు రాములు, మాలోతు విఠాల్, హట్టియ్య, బదావత్ శివయ్య, మాలోతు కనకయ్య, అజ్మీర హరియ్య, బలరాం పాల్గొన్నారు.

ఎస్టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ

కోహెడ(హుస్నాబాద్): ఎస్టీయూ ఉపాధ్యాయ ఆధ్వర్యంలో రుపొందించిన 2018 సంవత్సరం క్యాలెండర్‌ను బుధవారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సంఘం రాష్ట్ర మానిటరింగ్ నోడల్ అధికారి కోట లక్ష్మారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ..ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ఎస్టీయూ 70 సంవత్సరాలుగా పోరాటం చేస్తుందన్నారు. కార్యక్రమంలో సంఘం మండలాధ్యక్షుడు గుండ రాము, గాజుల రమేశ్, గజ్జెల రాజమౌళి, రవిందర్, రాజేందర్, కనకయ్య, సాజిద్, బిక్షపతి, లక్ష్మారెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఘనంగా సావిత్రీ బాయి జయంతి



హుస్నాబాద్: సావిత్రిబాయి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బీఎస్పీ నేతలు



సాంఘిక సంక్షేమ పాఠశాల విద్యార్థుల కొవ్వొత్తుల ర్యాలీ



తహసీల్దార్ కార్యాలయం ఎదుట..



హుస్నాబాద్‌రూరల్: పూలే సేవా సమితి ఆధ్వర్యంలో మహిళా ఉపాధ్యాయులకు సన్మానం

హుస్నాబాద్: సావిత్రిబాయి పూలే 187వ జయంతి వేడుకలను బీఎస్పీ ఆధ్వర్యంలో పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పిచారు. అనంతరం స్వీట్లు పంచి పెట్టారు. ఈ సందర్భంగా బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు దబ్బెడ యాదయ్య మాట్లాడుతూ.. మహిళల అభివృద్ధికి సావిత్రిబాయి పూలే చేసిన సేవలు మరువలేనివన్నారు. కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు తొందూరి ఎల్లయ్య, డ్యాగల వెంకటేశ్, జెరిపోతుల రవీందర్, గడిపె చందు, వెంకటయ్య, సుంకె రాజు, రాంబాబు, అనిల్ పాల్గొన్నారు.

బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో..

పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సావిత్రబాయిపూలే జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నగర పంచాయతీ కౌన్సిలర్ దండి లక్ష్మి మాట్లాడుతూ.. ప్రతీ మహిళా సావిత్రిబాయిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పిడిశెట్టి రాజు, డిప్యూటీ తహసీల్దార్ దేవేంద్ర, పర్వీన్, ఉదయశ్రీ, రమ, డీఈఓ భూపతి, రమ, దండి కొమురయ్య, ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

హుస్నాబాద్‌రూరల్: భారత తొలి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే 187వ జయంతి వేడుకలను పొట్లపల్లిలో తెలంగాణ యువజన విజ్ఞాన వికాస సమితి అధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు చుక్క రమేశ్ మాట్లాడుతూ..మహిళలకు అక్షరాలు నేర్పి జ్ఞానోదయం కలిగించిన మహానుబావురాలు సావిత్రి బాయి పూలే అని కొనియడారు. కార్యక్రమంలో సీపీఐ నాయకుడు మాడిశెట్టి శ్రీధర్, సదానందం, తదితరులు పాల్గొన్నారు.

మహిళా ఉపాధ్యాయులకు సన్మానం....

హుస్నాబాద్‌రూరల్: సావిత్రీ బాయి పూలే 187 జయంతిని పురష్కరించుకోని పూలే సేవా సమితి ఆధ్వర్యంలో బుధవారం పోతారం(ఎస్) ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు వీణరాణి, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయురాలు ఉమారాణిని ఘనంగా సన్మానం చేశారు. కార్యక్రమంలో పూలే సేవా సమితి నియోజకవర్గ కన్వీనర్ ఎలగందుల శంకర్ నగర పంచాయతీ కౌన్సిలర్ జీ. రవీందర్, హెచ్ఎంలు శ్రీనివాస్, సరోజిని, ఉపాధ్యాయులు కత్తి స్వరూప, శంకర్‌నాయక్, రాజిరెడ్డి తదితరులు ఉన్నారు.

కోహెడరూరల్(హుస్నాబాద్): మండలంలోని తంగళ్లపల్లి ప్రభుత్వ పాఠశాలలో సావిత్రీబాయిపూలే జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమే చిత్రపటనికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు భాస్కర్‌రెడ్డి, పాల్గొన్నారు.

Zone Guide

నేడు ఉచిత వైద్య శిబిరం

కోహెడ(హుస్నాబాద్): కోహెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో గురువారం కోహెడ, కురెల్లలో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు హెల్త్ సూపర్‌వైజార్ నరేంద్రనాయక్ తెలిపారు. శిబిరంలో గుండె సంబందిత, నోటి క్యాన్సర్, మధుమేహం, పక్షవాతం తదితర వ్యాధుల పరీక్షలు నిర్వహిస్తామన్నారు. వ్యాధుల నివారణ, నియంత్రణకు తగిన మందులు అందిస్తున్నట్లు చెప్పారు. 30 సంవత్సరాలు వయస్సు కలిగిన వారు మాత్రమే శిబిరానికి హాజరు కావాలని సూచించారు. ఆధార్ కార్డు జిరాక్స్‌ను వెంట తీసుకురావాలన్నారు.

మంత్రి హామీలకు మోక్షమెప్పుడు?



మాట్లాడుతున్న ముస్లిం నాయకులు

హుస్నాబాద్: రంజాన్ సమయంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ముస్లీంల సంక్షేమం కోసం మంత్రి హరీశ్‌రావు చేసిన వాగ్దానాలు నేటికీ నెరవేరలేదని మండల కాంగ్రెస్ మైనార్టీ సెల్ నాయకులు అసహనం వ్యక్తం చేశారు. బుధవారం పలువురు ముస్లిం నేతలు మాట్లాడుతూ..పట్టణంలోని ఇఫ్తార్ విందులో పాల్గొన్న మంత్రి హరీశ్‌రావు దేశంలోనే ఎక్కడ లేని విధంగా రాష్ట్రంలో విధంగా ముస్లింలకు రూ.1300 సంక్షేమ బడ్జెట్ ఏర్పాటు చేస్తున్నామని, అసెంబ్లీలో 12శాతం రిజర్వేషన్లు కల్పిస్తున్నామని చెప్పారని గుర్తు చేశారు. స్థానికంగా షాదీఖానా నిర్మాణం కోసం రూ. కోటి మంజూరు మంజూరు చేస్తామని, నిరుపేద ముస్లిం మహిళలకు 200 కుట్టు మిషన్లు ఇస్తామన్న మంత్రి మాటలు నేటికీ నెరవేరలేదన్నారు. ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని మంత్రిని డిమాండ్ చేశారు. సమావేశంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎండీ హస్సెన్, జామా మజీద్ అధ్యక్షుడు ఎండీ ఖాసీమియా, కాంగ్రెస్ మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు షబ్బీర్, ఇంతియాజ్, అయూబ్, కమాల్‌సాబ్, దస్తగిరీ, ఫసీ, పాషా పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ



శ్రీనివాస్
అంశం : భూ రికార్డుల ప్రక్షాళన
తహసీల్దార్, కోహెడ



కోహెడ(హుస్నాబాద్):

ప్రశ్న: మండలంలోని ఎన్ని గ్రామాల్లో భూరికార్డుల ప్రక్షళన కార్యక్రమం పూర్తయింది?

జవాబు: మండలంలోని 16 రెవెన్యూ గ్రామాలు ఉన్నాయి. ఇందులో 14 గ్రామాల్లో ప్రక్షాళన పూర్తయింది. మిగిలిన గ్రామాలు కోహెడ, బస్వాపూర్‌లో ఇంకా రెండు రోజుల్లో భూ రికార్డుల ప్రక్షాళన పూర్తి చేస్తాం.

ప్రశ్న: కార్యాలయంలో సిబ్బంది కొరత ఉందా ..?

జవాబు: కార్యాలయంలో 6 మంది వీఆర్వోలు విధుల్లో ఉన్నారు. ఇందులో ముగ్గరు విధులకు హజరు కావడంలేదు. 16 రెవెన్యూ గ్రామాలలో ముగ్గరు వీఆర్వోలతో పనులు కొనసాతున్నాయి. అలాగే కంప్యూటర్ ఆపరేటర్, ఆర్ఐ, డీటీ పోస్టులు భర్తీ కావల్సి ఉంది. ఖాళీ పోస్టుల భర్తి చేయాలని ఉన్నతాధికారులకు ఇప్పటికే నివేదించాం.

ప్రశ్న: భూప్రక్షళన సిబ్బంది కొరతతో జాప్యం అవుతుందా?

జవాబు: రోజు వారి వేతనంతో సుమారు 35 మంది తత్కాలిక సిబ్బందితో పనులు చేస్తున్నాం. 15 మంది సిబ్బంది సైతం పహాణీలు రాస్తున్నారు. దీంతో ఇబ్బంది ఏమి లేదు.

ప్రశ్న: రేషన్ షాపుల నిర్వహణపై తీసుకుంటున్న చర్యలు ఏంటి?

జవాబు: రేషన్ షాపులను ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తున్నాం. స్టాక్ రిజిస్టర్, తూకంను పరిశీలిస్తున్నాం. ప్రతీ నెల 18న డీలర్లు స్టాక్ వివరాలు తెలియజేసేలా చర్యలు తీసుకుంటున్నాం.